## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు
సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న
మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్
మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా
విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల
సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా
విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

నిరంతర వార్తా ప్రవాహం

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:03 | సంచిక:339 | శనివారం, జూలై 12,2025 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


## హైదరాబాద్ కేంద్రంగా 200 అమెరికా కంపెనీలు పనిచేస్తున్నాయి

హైదరాబాద్: అమెరికాకు స్వాతంత్ర్యం వచ్చాక ప్రపంచం పూర్తిగా మారిందని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లోని హోటల్ తాజ్‌కృష్ణలో నిర్వహించిన అమెరికా స్వాతంత్ర్య వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. అమెరికాతో తెలుగు ప్రజలకు స్నేహపూర్వక బంధం ఎంతో బలమైందన్నారు. అమెరికాలో తెలుగు భాష వేగంగా వృద్ధి చెందుతోందని చెప్పారు. హైదరాబాద్ కేంద్రంగా 200 అమెరికా కంపెనీలు పనిచేస్తున్నాయని తెలిపారు. అమెరికా-తెలంగాణ మధ్య వాణిజ్య బంధాల మెరుగుదలకు ప్రయత్నిస్తున్నట్లు చెప్పారు. 2047 నాటికి రాష్ట్రాన్ని 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చేందుకు అమెరికన్ల మద్దతు కావాలని కోరారు.



## స్థానిక ఎన్నికలకు ఇప్పటికే ఆలస్యమైంది.. ఎవరూ అడ్డుపడొద్దు: మంత్రి పొన్నం

హైదరాబాద్: స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు అమలు చేసేందుకు ప్రభుత్వం ఆర్డినెన్స్ తీసుకురావాలని నిర్ణయించినట్లు బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. గాంధీభవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. బీసీల నోటి వద్ద ముద్ద లాక్కోవద్దని విపక్షాలకు విజ్ఞప్తి చేశారు. భాజపా బలహీన వర్గాలకు వ్యతిరేకమన్నారు.

2లో..



## ఛత్తీస్‌గఢ్‌లో లొంగిపోయిన 22 మంది మావోయిస్టులు



చర్ల: ఛత్తీస్‌గఢ్‌లోని బస్తర్‌లో 22 మంది మావోయిస్టులు పోలీసుల ఎదుట లొంగిపోయారు. వారిలో 14 మంది పురుషులు, 8 మంది మహిళలు ఉన్నారు. బస్తర్ డివిజన్‌లో భద్రతా దళాల నిరంతర ఒత్తిడి, రాష్ట్ర ప్రభుత్వ పునరావాస విధానం వల్ల ప్రభావితమై పెద్ద సంఖ్యలో మావోయిస్టులు లొంగిపోతున్నారు. ఈ క్రమంలోనే నారాయణపూర్ జిల్లా అబూజ్‌మడ్ ప్రాంతంలో చురుగ్గా ఉన్న 22 మంది గురువారం ఎస్పీ రాబిన్సన్ గుడియా ముందు లొంగిపోయారు. వీరిలో కుతుల్ ఏరియా కమిటీ కమాండర్ సుఖ్‌లాల్ కూడా ఉన్నారు. ఈ విషయాన్ని పోలీసులు శుక్రవారం వెల్లడించారు. ఈ 22 మంది మావోయిస్టులపై మొత్తం రూ.37 లక్షల రివార్డు ఉన్నట్లు తెలిపారు.

# జనాభా నియంత్రణ కాదు... నిర్వహణ చేయాలి: సీఎం చంద్రబాబు

అమరావతి: జనాభా నియంత్రణ కాదు.. నిర్వహణ చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా వెలగపూడిలోని సచివాలయం వద్ద ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించింది. ఈ సందర్భంగా సీఎం మాట్లాడారు. జనాభా అనేది భారం కాకుండా ఆస్తిగా భావించే కాలం వచ్చిందని వ్యాఖ్యానించారు. భారతదేశంలో ఎక్కువ జనాభా ఉండటం మనకు పెద్ద వనరని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా యువశక్తి క్షీణించి అభివృద్ధి కూడా తగ్గిపోతోందన్నారు. ఆర్థిక సంస్కరణలు అందిపుచ్చుకున్న తెలుగువారు అగ్రస్థానంలో ఉన్నారని తెలిపారు. దేశమంటే మనుషులు అనే నినాదానికి సార్థకత చేకూరాలని సీఎం అన్నారు.






- జనాభా భారం కాదు, ఆస్తి: జనాభా అనేది భారం కాకుండా, ఒక ఆస్తిగా చూడాల్సిన సమయం వచ్చిందని పేర్కొన్నారు.
- ఆర్థిక సంస్కరణలను అందిపుచ్చుకోవడంలో తెలుగువారు అగ్రస్థానంలో ఉన్నారని ప్రశంసించారు.
- గురజాడ ఆశించిన "దేశమంటే మనుషులే" అనే నినాదానికి సార్థకత చేకూరాలని ఆకాంక్షించారు.
- 1985 జూలై 11న ప్రపంచ జనాభా 500 కోట్లకు చేరిన సందర్భంగా ఐరాస మొదటిసారి ప్రపంచ జనాభా దినోత్సవాన్ని నిర్వహించిందని గుర్తు చేశారు.

2లో

## వెంటిలేటర్‌పై ఉన్న ఆర్థిక వ్యవస్థను ఐసీయూలోకి తీసుకొచ్చాం: మంత్రి నిమ్మల



పాలకొల్లు: వెంటిలేటర్‌పై ఉన్న రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను ఐసీయూలోకి తీసుకొచ్చామని ఏపీ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లులో నిర్వహించిన 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. వైకాపా ప్రభుత్వ హయాంలో వ్యవసాయశాఖను నిర్వీర్యం చేశారని విమర్శించారు. కష్టపడి పండించిన పంట విలువ జగన్‌కు ఏం తెలుసు?అని ప్రశ్నించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేకున్నా సూపర్ సిక్స్ హామీలు నెరవేరుస్తున్నామన్నారు.

2లో

## నలుగురు వేధిస్తున్నారని 50 మంది విద్యార్థినుల ఫిర్యాదు



2లో

రంగరాయ వైద్య కళాశాలలో విద్యార్థినులకు లైంగిక వేధింపుల ఘటనలో బాధ్యులను సస్పెండ్ చేశామని కాకినాడ జిల్లా కలెక్టర్ షాన్‌మోహన్ తెలిపారు.

## రౌడీయిజంతో బెదిరించాలని చూస్తే ఊరుకునేది లేదు: పయ్యావుల కేశవ్



అమరావతి: రుణాలను అడ్డుకునేందుకు వైకాపా నేతలు కుటిల యత్నాలు చేస్తున్నారని మంత్రి పయ్యావుల కేశవ్ విమర్శించారు. అనంతపురంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. పెట్టుబడిదారులను తప్పుడు మెయిల్స్‌తో అడ్డుకునే యత్నం చేస్తారా అని ప్రశ్నించారు. యువతకు మేలు జరుగుతుంటే వైకాపా నేతలు అడ్డుకునే యత్నం చేస్తున్నారని మండిపడ్డారు. తప్పుడు మెయిల్స్ పెట్టి లేఖలు రాసిన వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. రాష్ట్రంలో రౌడీయిజంతో బెదిరించాలని చూస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు.

# హిందీని గుడ్డిగా వ్యతిరేకించడం సరికాదు: ఏపీ డిప్యూటీ సీఎం పవన్

- విద్య, ఉద్యోగం, వ్యాపారం కోసం హిందీని వ్యతిరేకించడం సరికాదు.
- ఇలా వ్యతిరేకించడం రాబోయే తరాల అభివృద్ధిని అడ్డుకుంటుంది.
- హిందీలో డబ్ అయిన 31% సౌత్ ఇండియన్ సినిమాలు ఆదాయం తెచ్చిపెడుతున్నాయి.
- వ్యాపారానికి హిందీ కావాలి కానీ నేర్చుకోవడానికి ఎందుకు ఇబ్బంది అని ప్రశ్నించారు.
- మరో భాషను నేర్చుకోవడం మన ఉనికిని కోల్పోవడం కాదు, కలిసి ప్రయాణించడమే.




మిగతాది 2లో

# సంపాదకీయం

## ఈ శతాబ్ద ఆధిపత్యం ఎవరిది

కాల విభజనలేని పరిస్థితిని ఊహించలేం. శకం, యుగం, శతాబ్దం, దశాబ్దం అంటూ ఎన్నో విభజనలు పెట్టుకుని ప్రగతినీ క్షీణతనీ మదింపు వేసుకుని ఆశనిరాశల్లో కొట్లాడటం అన్ని కాలాల్లోనూ ఉంది. 20వ శతాబ్దం దీనికి అతీతం కాదు. దాన్ని విప్లవాత్మకమైందిగా, యుద్ధ బీభత్సమైందిగా, పర్యావరణ వినాశనకరమైందిగా పేర్కొంటూ ఎన్నో వ్యాఖ్యానాలూ వచ్చాయి. వాటితోపాటు శతాబ్ది, దశాబ్ది ఆధిక్యతలనూ కొన్ని దేశాలకు ఆపాదించటమూ జరిగింది. కిందటి శతాబ్దం అమెరికాదేనంటూ పేర్కొనటం అలాంటిదే. ఆ సూత్రీకరణలో నిజం లేకపోలేదు! శాస్త్ర, సాంకేతిక, ఆర్థిక, సైనిక, రాజకీయ శక్తిగా అమెరికాకు సాటిరాగల దేశం 20వ శతాబ్దంలో ఏదీ లేదు. ఆ ఘనతను అమెరికాకు ఆపాదించటంలో పెద్దగా భిన్నాభిప్రాయాలు వ్యక్తంకాలేదు. ఒక శతాబ్దం పాటు ఒక దేశం తిరుగులేని శక్తిగా ఉండటం సాధారణ విషయం కాదు. ప్రజాస్వామ్యం, స్వయంపాలన, సమానత్వం కోసం ఎన్నో రూపాల్లో, ఎన్నో దేశాల్లో ప్రజలు నినదించి ఉద్యమించిన శతాబ్దంలో దాన్ని సాధించటమే ఒక విశేషం! కీలక రంగాల్లో ఆ ఆధిక్యత అగ్రరాజ్య హోదానీ అమెరికాకు కట్టబెట్టింది. సోవియట్ యూనియన్ కొంతకాలం సైనికశక్తిపరంగా అమెరికాకు బలమైన సవాల్ విసిరినా ఆర్థిక, శాస్త్ర, సాంకేతిక రంగాల్లో దీటైన పోటీని ఇవ్వలేకపోయింది. అందుకే 20వ శతాబ్దం అమెరికాదేనన్న భావనపై పెద్దగా వివాదం నెలకొనలేదు. ఇప్పుడు ఆ పరిస్థితి వేగంగా మారిపోతోంది.

21వ శతాబ్దంలో అమెరికాకు అగ్రతాంబూలం ఇచ్చే పరిస్థితి రోజురోజుకీ తరిగిపోతోంది. ఒకనాటి బ్రిటన్ పరిస్థితే అమెరికాకు 2050 నాటికి ఎదురవుతుందన్న అంచనాలు పెరుగుతున్నాయి. మరోవైపు ఆసియాదే 21వ శతాబ్దం అన్న భావన బలం పుంజుకుంటోంది. డొనాల్డ్ ట్రంప్ సారథ్యంలో అమెరికా ప్రతిచర్యనూ సందిగ్ధ దృష్టితో చూడటం దేశదేశాలకు అలవాటైపోతోంది. అగ్రరాజ్య అధ్యక్షుడి వ్యవహారశైలిపై దేశాధినేతలు లోలోపల రగిలిపోవటం అంతర్జాతీయ వ్యవహారాల్లో ఎప్పుడూ చూడని పరిణామం. అమెరికా ఆధిపత్యానికి గండిపడుతున్న దృశ్యం మూడు విషయాలను పరిశీలిస్తే స్పష్టంగా అర్థమవుతుంది. ఆర్థికాభివృద్ధి ఆశించిన స్థాయిలో వేగం పుంజుకోవటం లేదు. 2008 ఆర్థిక సంక్షోభం తర్వాత ఒకటి రెండేళ్లు మినహా పరిస్థితి ఏ మాత్రం మెరుగుపడలేదు. స్థూలదేశీయ ఉత్పత్తి (జీడీపీ) 1990 నుంచి సగటున 2.40శాతం దాటలేదు. అదే కాలంలో చైనా సగటు జీడీపీ 8.74శాతం ఉంది. ఖర్చులకు అనుగుణంగా పన్ను ఆదాయాన్ని పెంచుకోలేని దుస్థితిలో అమెరికా పడిపోయింది.

ప్రపంచ దేశాలకు లోటు బడ్జెట్‌ల గురించీ అప్పుల కట్టడి గురించీ నిత్యమూ పాఠాలు వినిపించిన అమెరికా ఈ రెండు విషయాల్లో క్రమేపీ సంక్షోభ స్థితిలోకి వెళు తోందనే ఆర్థిక నిపుణులు భావిస్తున్నారు. 2024 ఫెడరల్ బడ్జెట్‌లో 6.75 ట్రిలియన్ డాలర్లను ఖర్చుపెట్టాలని ప్రతిపాదిస్తే వచ్చే ఆదాయాన్ని 4.92 ట్రిలియన్ డాలర్లుగా చూపించారు. ఈ లోటును భర్తీ చేసుకోటానికి అప్పులు తప్ప మరోమార్గం లేదు. ఇప్పటికే అమెరికా అప్పులు 37 ట్రిలియన్ డాలర్లకు చేరాయి. ట్రంప్ మానసపుత్రికగా చెప్పుకొనే 'బిగ్ బ్యూటిఫుల్ బడ్జెట్ బిల్' చట్టంతో అవి 40 ట్రిలియన్ డాలర్లకు పెరుగుతాయి. జీడీపీతో పోల్చితే అప్పులు 133 శాతానికి చేరుకుంటాయి. అప్పులపై చెల్లింపులే వచ్చే 10 ఏళ్లల్లో 13.8 ట్రిలియన్ డాలర్లకు పైగా ఉంటాయి. 2024 బడ్జెట్‌లో వీటి కోసం 14.06 శాతం నిధులను ప్రతిపాదించారు. అప్పుల భారం తీవ్రంగా ఉన్నా పన్ను రాయితీలను మరింతగా పెంచుతున్నారు. ఆదాయ అసమానతలను ఇవి తగ్గిస్తున్నాయా? అంటే అదీలేదు. 1980ల నుంచీ సంపద, ఆదాయాల్లో అసమానతలు విపరీతంగా పెరిగిన దేశాల్లో అమెరికా ఒకటి. పన్ను రాయితీలన్నీ అధికాదాయం కలిగిన 10 శాతం జనాభాకే లబ్ధిని చేకూర్చుతున్నాయి. 2017లో ట్రంప్ ప్రవేశపెట్టిన పన్నురాయితీలు ఈ డిసెంబరుతో ముగిసిపోతాయి. వాటిని కొనసాగించటానికే ప్రధానంగా కొత్త చట్టాన్ని ఆమోదించారు.

ఆరోగ్య, ఆహార సబ్సిడీల్లో కోతలు విధించి రక్షణ బడ్జెట్‌కు అదనంగా 150 బిలియన్ డాలర్లను ఇస్తున్నారు. శుద్ధ ఇంధనంపై రాయితీలను తగ్గించారు. రిపబ్లికన్ పార్టీ దృష్టిలో పర్యావరణ విధ్వంసానికి విలువ ఉండదు. అసలు విధ్వంసం జరుగుతున్న విషయాన్నే అంగీకరించని సందర్భాలు ఎక్కువ. ప్రగతి వ్యతిరేకులు మాత్రమే విధ్వంసం గురించి మాట్లాడతారని రిపబ్లికన్ నేతలు ఎద్దేవా చేస్తారు. వలసల నియంత్రణకు బడ్జెట్‌ను విపరీతంగా పెంచారు. వచ్చే అయిదేళ్లలో 100 బిలియన్ డాలర్లను ఇందుకోసం ఖర్చుపెడతారు. ప్రస్తుతం ఏటా 8 బిలియన్లు ఉన్న ఖర్చు 20 బిలియన్లకు పెరుగుతుంది. అంటే విదేశీ విద్యార్థులు, ఉద్యోగార్థులతో పాటు అక్రమంగా అమెరికాలో ప్రవేశించేవారిపై తనిఖీలు, వెనక్కి పంపటాలు ఎక్కువవుతాయి. లోటు బడ్జెట్‌ను తగ్గించటానికి ధనికుల నుంచి అధిక పన్నులను వసూలుచేసే వెసులుబాటు ఉన్నా దాన్ని కాదనుకుని అనుచితంగా వాణిజ్య యుద్ధాలను ప్రకటించి అన్ని దేశాల్లో ఆగ్రహాన్ని రేకెత్తించటం ఇంతలా ఎప్పుడూ జరగలేదు. 1990ల నుంచి సాంకేతిక రంగంలో వస్తున్న మార్పులతో మంచి ఉద్యోగాలు ఉన్నత చదువులు ఉన్నవారికే పరిమితం అవుతున్నాయి.

కృత్రిమమేధతో అదింకా ఉధృతం అవుతోంది. సంపదను సృష్టించే రంగాల్లో ఉద్యోగ కల్పన తగ్గుముఖం పడుతోంది. ఈ పరిస్థితిని చక్కదిద్దటానికి కొత్త విధానాలు చేపట్టే దిశగా అమెరికాలో అడుగులు పడటం లేదు. అందినంత మేర అప్పులు చేయటం, భారీలోటు బడ్జెట్లతో బండినెట్టుకు రావటమే విధానమై పోయింది. ఆర్థికాభివృద్ధి వేగం పుంజుకోక పోవటానికి విపరీత ఆదాయ అసమానతలు ప్రధాన కారణంగా పేర్కొంటూ ఎన్నో అధ్యయనాలు వెలువడ్డాయి. కొనుగోలు శక్తి కొద్ది మంది చేతుల్లో భారీగా ఉండటం ఆర్థిక వ్యవస్థకు అవసరమైన వస్తువుల గిరాకీని బాగా తగ్గిస్తుంది. దీన్ని సరిదిద్దకుండా చౌక ధరలకు ఉత్పత్తులను ఎగుమతి చేస్తున్న దేశాలను శత్రువులుగా చూపించటమే ట్రంప్ హయాంలో సర్వసాధారణమైంది. ఇతర దేశాల నుంచి దిగుమతులు అవుతున్న ఉత్పత్తులతో అమెరికాలోని పారిశ్రామిక కార్మికులకు డిమాండు తగ్గిపోయింది. పెరిగిన ధరలతో పోల్చితే వేతనాల్లో పెరుగుదల నిలిచిపోయింది. పాఠశాల విద్య వరకూ చదివి కిందిస్థాయి ఉద్యోగాలకు పరిమితమైనవారు.. వేతనాల పెంపుకోసం సంఘటితమయ్యే పరిస్థితిని కోల్పోయారు. అన్నివైపులా అసంతృప్తి నెలకొన్న ఈ నేపథ్యంలోనే అమెరికాను మళ్లీ గొప్పదేశంగా మార్చుతానంటూ ట్రంప్ మొదటిసారి అధికారంలోకి వచ్చారు.బైడెన్ హయాంలోనూ పరిస్థితులు పెద్దగా మారకపోవటంతో రెండోసారి ట్రంప్ సునాయాసంగానే ఎన్నికల్లో గెలిచారు. అమెరికా వృద్ధి, క్షీణతలను విశ్లేషించిన నిపుణులు నాలుగు కీలక విషయాలను ప్రస్తావిస్తున్నారు. మొదటిది.. అసమానతలు విపరీతంగా పెరగటం వల్ల ఆదాయంలో సింహభాగం కొద్దిమంది చేతుల్లో కేంద్రీకృతమైంది. రెండోది.. కిందటి శతాబ్దంలో జరిగినంత వేగంగా విద్యావ్యాప్తి జరగటం లేదు. ఉత్పాదకతలో పెరుగుదలను ఇది తగ్గిస్తోంది. మూడోది.. సగటు పనిగంటలు తగ్గుతున్నాయి. నాలుగోది.. వృద్ధుల సంఖ్య పెరగటంతో జనాభాలో పనిచేసే సామర్థ్యం ఉన్న వారి శాతం క్రమంగా తగ్గిపోతోంది. ఈ నాలుగు అంశాలూ ఇలాగే కొనసాగితే మెజారిటీ ప్రజల వాస్తవిక ఆదాయంలో ఎదుగుదల వచ్చే 25 ఏళ్లలో కూడా కన్పించని పరిస్థితినే తీసుకురావచ్చు. దీంతో అమెరికా ఆధిపత్యానికి కచ్చితంగా గండిపడే అవకాశాలే ఎక్కువ. కిందటి శతాబ్దం అమెరికాదిగా భావించటానికి మరో ముఖ్యమైన కారణం అక్కడి విశ్వవిద్యాలయాలు నిర్వహించిన పాత్ర.శాస్త్ర, సాంకేతిక అభివృద్ధి ఉరుకులు పరుగులెత్తటంలో అమెరికా విశ్వవిద్యాలయాల చేయూత అసాధారణమైంది. వస్తూత్పత్తి రంగం (మాన్యుఫాక్చరింగ్ సెక్టార్) అమెరికాలో 1870%-% 1970 మధ్య కీలకపాత్ర పోషించింది. 1945 నాటికి ప్రపంచ పారిశ్రామిక ఉత్పత్తిలో అమెరికా వాటా 50 శాతం ఉండేది. 1990ల నాటికి అది గణనీయంగా పడిపోయినా సాఫ్ట్‌వేర్, డిజిటల్ రంగాల్లో సాధించిన మౌలిక ఆవిష్కరణలు చరిత్రలో ఎన్నడూ లేనంతగా ప్రపంచం అనుసంధానం అవ్వటానికి దోహదం చేశాయి. ఆ ఆవిష్కరణల్లో కంపెనీలు, సంస్థలతో పాటు విశ్వవిద్యాలయాల పాత్ర విస్మరించలేనిది. సామాజిక శాస్త్ర పరిశోధనల్లో కూడా విశ్వవిద్యాలయాలు గణనీయపాత్రను పోషించాయి. భారత్‌కు సంబంధించిన అనేక విషయాలపై లోతైన పరిశోధనలు, విశ్లేషణలు అందివ్వటంలో అమెరికా వర్సిటీలు చాలా ముందున్నాయి.

# 75 ఏళ్లకు రిటైర్మెంట్.. మోదీ గురించేనా?:



ఇటీవల మహారాష్ట్రలోని నాగ్‌పుర్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో మోహన్ భాగవత్ మాట్లాడుతూ.. రిటైర్మెంట్‌పై మరాఠా సామ్రాజ్య మొదటి పీష్వా, సంఘ్ సిద్ధాంతకర్త మోరోపంత్ పింగ్లే అభిప్రాయాన్ని ప్రస్తావించారు. "75 ఏళ్ల శాలువా మన మీద కప్పారంటే.. మనం ఒక నిర్దిష్ట వయసుకు చేరుకున్నామని అర్థం. అప్పుడు మనం పక్కకు జరిగి.. వేరే వాళ్లు పనిచేసేందుకు అవకాశం ఇవ్వాలి" అని పింగ్లే వ్యాఖ్యలను భాగవత్ గుర్తుచేశారు. ఇది కాస్తా నెట్టింట చర్చనీయాంశంగా మారింది.

ఈ ఏడాది సెప్టెంబరుతో ప్రధాని మోదీకి 75 ఏళ్లు నిండుతాయి. ఆయనను ఉద్దేశించే భాగవత్ ఈ వ్యాఖ్యలు చేశారంటూ కాంగ్రెస్ నేతలు విమర్శలు గుప్పిస్తున్నారు. "పలు అవార్డులు తీసుకొని, విదేశీ పర్యటనలు ముగించుకుని వస్తున్న ప్రధాని మోదీకి ఎలాంటి స్వాగతం లభించిందో చూడండి..! ఈ ఏడాది సెప్టెంబరు 17 నాటికి మోదీకి 75 ఏళ్లు పూర్తవుతాయనే విషయాన్ని ఆర్ఎస్ఎస్ చీఫ్ గుర్తుచేస్తున్నారు. కానీ, భాగవత్‌కు కూడా ఈ ఏడాది సెప్టెంబర్ 11 నాటికి 75 ఏళ్లు నిండుతాయనే విషయాన్ని మోదీ గుర్తు చేయాలి" అని కాంగ్రెస్ అధికార ప్రతినిధి జైరాం రమేశ్ పోస్ట్ పెట్టారు. 'ఒక్క దెబ్బకు.. రెండు పిట్టలు' అంటూ ఎద్దేవా చేశారు. ఈ ఏడాది మార్చిలో ప్రధాని మోదీ నాగ్‌పుర్‌లోని ఆర్ఎస్ఎస్ ప్రధాన కార్యాలయాన్ని సందర్శించిన సంగతి తెలిసిందే. ఆ సమయంలోనే మోదీ రిటైర్మెంట్ గురించి చర్చ మొదలైంది. అప్పట్లో దీనిపై శివసేన (యూబీటీ) ఎంపీ సంజయ్‌రౌత్ స్పందిస్తూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. "గత 10, 11 ఏళ్లలో మోదీ ఎన్నడూ ఈ కార్యాలయానికి రాలేదు. దేశ నాయకత్వంలో మార్పు రావాలని ఆర్ఎస్ఎస్ కోరుకుంటోంది. ఆ సంస్థ నియమాల ప్రకారం మోదీ కూడా రాజకీయాలకు రిటైర్మెంట్ ప్రకటించాలని సంఘ్ భావిస్తోంది" అని నాడు రౌత్ వ్యాఖ్యానించారు. అయితే, దీన్ని భాజపా కొట్టిపారేసింది. ఇప్పుడు భాగవత్ వ్యాఖ్యలతో మరోసారి ఈ అంశం తెరపైకి వచ్చింది.

# భారత్‌కు నష్టం కలిగిందనే ఒక్క ఆధారం చూపండి..



సోషల్ మీడియాలో విదేశీ వార్తాసంస్థలు ఆపరేషన్ సిందూర్‌పై ప్రచారం చేస్తున్న తప్పుడు కథనాలను డోభాల్ కొట్టిపడేశారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో పాక్ అది చేసింది.. ఇది చేసిందంటూ విదేశీ మీడియా అసత్య కథనాలు ప్రసారం చేసిందని మండిపడ్డారు. ఆ దేశంలో ఉగ్రస్థావరాలు ఎక్కడెక్కడ ఉన్నాయనే అత్యంత కచ్చితమైన సమాచారంతోనే భారత సైన్యం దాడులు నిర్వహించిందన్నారు. పాకిస్థాన్‌లోని 13 వైమానిక స్థావరాలు ధ్వంసమైన ఫొటోలు మాత్రమే బయటకు వచ్చాయి కానీ.. భారత్‌కు నష్టం జరిగినట్లు ఒక్క ఫొటో కూడా లేదని వ్యాఖ్యానించారు. భారత్‌కు చెందిన ఆయుధ స్థావరాలపై దేశ సైన్యం చిన్నగీత కూడా పడనివ్వలేదని అన్నారు.

రష్యా చమురును డిస్కౌంట్‌లో భారత్ కొనకపోయి ఉంటే..: కేంద్రమంత్రి కీలక వ్యాఖ్యలు
భవిష్యత్తులో ఎదురయ్యే సమస్యలను, యుద్ధ పరిస్థితులను ఎదుర్కోవడానికి కేంద్ర ప్రభుత్వం ఆత్మనిర్భర్ భారత్‌లో భాగంగా రక్షణ రంగానికి అవసరమైన సాధన సంపత్తిని దేశీయంగానే రూపొందిస్తోందని డోభాల్ పేర్కొన్నారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో సుఖోయ్-30 ఎంకేఐ యుద్ధ విమానాల ద్వారా ప్రయోగించిన బ్రహ్మోస్ క్షిపణులు పాకిస్థాన్ భూభాగాల లోపలి వరకూ వెళ్లి ఆ దేశానికి చెందిన పలు వైమానిక స్థావరాలను దెబ్బతీశాయన్నారు. పాకిస్థాన్ సైన్యం దిల్లీ లక్ష్యంగా ప్రయోగించిన ఫతాహ్-11 బాలిస్టిక్ క్షిపణులను భారత బలగాలు... గగనతల రక్షణ వ్యవస్థ ఎస్-400తో మధ్యలోనే సమర్థమంతంగా పేల్చివేశాయని తెలిపారు.

## దిల్లీకి వచ్చిన సీఎంను అవమానిస్తారా..? రాహుల్‌పై భాజపా విమర్శలు

కర్ణాటకలో అధికార మార్పుపై వార్తలు వస్తున్న విషయం తెలిసిందే. ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి సిద్ధరామయ్య గురువారం పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ ని కలవడానికి దిల్లీ వెళ్లగా ఆయనకు అపాయింట్‌మెంట్ లభించలేదు. దీంతో రాహుల్ గాంధీపై భాజపా విమర్శలు గుప్పించింది. సొంత పార్టీ సీనియర్ నేత, ఓ రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయిన సిద్ధరామయ్య దేశ రాజధానికి వస్తే.. రాహుల్ ఆయనకు అపాయింట్‌మెంట్ ఇవ్వకుండా అవమానించి పంపించేశారని భాజపా నేత అమిత్ మాలవీయ అన్నారు.

కర్ణాటకకు చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులను గాంధీ కుటుంబం అవమానించడం ఇదే మొదటిసారి కాదని మాలవీయ పేర్కొన్నారు. గతంలో కాంగ్రెస్ సీనియర్ నేత వీరేంద్ర పాటిల్ ను ఆ పార్టీ ఇదే విధంగా అవమానించిందన్నారు. ఆయనను అప్పట్లో రాజీవ్ గాంధీ .. అప్రజాస్వామికంగా సీఎం పదవి నుంచి తొలగించారని గుర్తు చేశారు. అందువల్లే నాడు కర్ణాటకలో కాంగ్రెస్ బలహీనపడిందన్నారు. ఇప్పుడు సిద్ధరామయ్యపై కుట్ర పన్ని డీకే శివకుమార్ సీఎం పీఠాన్ని లాక్కోవాలని చూస్తున్నా.. రాహుల్ మాత్రం ఈ విషయంపై ఆయనతో చర్చలు జరపడానికి అవకాశం ఇవ్వకుండా అవమానించారని అన్నారు.

కర్ణాటకలో సీఎం పీఠం మార్పుపై గత కొన్ని రోజులుగా వార్తలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో సిద్ధరామయ్యకు రాహుల్ గాంధీ అపాయింట్‌మెంట్ ఇవ్వకపోవడం విమర్శలకు దారి తీసింది. అయితే ఇటీవల కర్ణాటక ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్ కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీతో భేటీ కావడం గమనార్హం.

## స్థానిక ఎన్నికలకు ఇప్పటికే ఆలస్యమైంది.. ఎవరూ అడ్డుపడొద్దు: మంత్రి పొన్నం

మొదటిపేజీ తరువాయి
"రాష్ట్రంలో మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఒకదాని తర్వాత ఒకటి చేసుకుంటూ వెళ్తున్నాం. కులగణన నుంచి రిజర్వేషన్ల పెంపు వంటివి చట్టం చేసి కేంద్రానికి పంపే వరకు సీఎం రేవంత్‌రెడ్డితోపాటు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్, మంత్రివర్గ సహచరులు అందరం కృషి చేశాం. కామారెడ్డి డిక్లరేషన్ నుంచి 42శాతం రిజర్వేషన్ల వరకు ఎక్కడా కాంగ్రెస్ పార్టీ తగ్గలేదు. కాంగ్రెస్ పార్టీతోనే సామాజిక న్యాయం జరుగుతుంది. ఇప్పటికే పంచాయతీ ఎన్నికలు ఆలస్యమయ్యాయి. ఎవరూ అడ్డుపడొద్దు"అని మంత్రి పొన్నం విజ్ఞప్తి చేశారు.

# జనాభా నియంత్రణ కాదు... నిర్వహణ చేయాలి: సీఎం చంద్రబాబు

మొదటిపేజీ తరువాయి
గురజాడ చెప్పిన స్ఫూర్తితో ముందుకెళ్లాలని సూచించారు.
"ఇద్దరు పిల్లల కంటే ఎక్కువ మంది ఉంటే స్థానిక సంస్థల్లో పోటీ చేయడానికి అర్హత లేదని గతంలో నేనే చట్టం తీసుకొచ్చా. జనాభా నియంత్రణ కాదు.. జనాభా నిర్వహణ చేయాలి. దీనిపై సూచనలు ఇవ్వాలని కోరుతున్నామంటే అదీ మార్పు. పరిస్థితులకు అనుగుణంగా పాలసీలు మార్చుకోకపోతే చాలా సమస్యలు వస్తాయి. మంచి పాలసీ ఏవిధంగా తేవాలని ఇక్కడ మనం కూర్చొని ఆలోచిస్తున్నాం. ప్రపంచ జనాభా 500 కోట్లకు చేరిన సందర్భంగా 1985 జులై 11న మొదటిసారి ఐరాస ప్రపంచ జనాభా దినోత్సవాన్ని నిర్వహించింది. గతంలో జనాభా ఎక్కువ ఉన్న దేశాలను చులకనగా చూసేవాళ్లు. ఇప్పుడు జనాభా ఎక్కువ ఉన్న దేశాలపై ఆధారపడే పరిస్థితి వచ్చింది. జనమే ప్రధాన ఆస్తిగా భావించే రోజులు వచ్చాయి. ప్రత్యుత్పత్తి రేటు 2.1గా ఉంటే జనాభా పెరుగుదల స్థిరంగా ఉంటుంది. మన రాష్ట్రంలో ప్రత్యుత్పత్తి రేటు 1.8గా ఉంది.. ఇది మెరుగుపడాలి" అని సీఎం అన్నారు.

# హిందీని గుడ్డిగా

## వ్యతిరేకించడం సరికాదు: ఏపీ డిప్యూటీ సీఎం పవన్

మొదటిపేజీ తరువాయి
హైదరాబాద్: విద్య, ఉపాధి, వ్యాపార అవకాశాల కోసం భాషతో సంబంధం లేకుండా ముందుకెళ్తున్న ప్రస్తుత రోజుల్లో హిందీని గుడ్డిగా వ్యతిరేకించడం సరికాదని ఏపీ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. అలా చేయడం రాబోయే తరాల అభివృద్ధిని అడ్డుకోవడమే అవుతుందన్నారు. గచ్చిబౌలిలోని జీఎంసీ బాలయోగి స్టేడియంలో ఏర్పాటు చేసిన రాజ్య భాషా విభాగం గోల్డెన్ జూబ్లీ వేడుకలకు పవన్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు."హిందీలో డబ్ అయిన 31 శాతం సౌత్ ఇండియన్ సినిమాలు ఆదాయం తెచ్చిపెడుతున్నాయి. వ్యాపారానికి హిందీ కావాలి కానీ, నేర్చుకోవడానికి ఎందుకు ఇబ్బంది. హిందీ నేర్చుకోవడమంటే మన ఉనికిని కోల్పోవడం కాదు. ఇంకో భాషను అంగీకరించడమంటే ఓడిపోవడం కాదు.. కలిసి ప్రయాణించడం" అని పవన్ కల్యాణ్ అన్నారు. వేడుకల్లో భాగంగా దక్షిణ సంవాదం పేరిట నిర్వహించిన కార్యక్రమంలో రాజ్యసభ డిప్యూటీ ఛైర్మన్ హరివంశ్, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నలుగురు వేధిస్తున్నారని 50 మంది విద్యార్థినుల ఫిర్యాదు

మొదటిపేజీ తరువాయి
కాకినాడ: రంగరాయ వైద్య కళాశాల లో విద్యార్థినులకు లైంగిక వేధింపుల ఘటనలో బాధ్యులను సస్పెండ్ చేశామని కాకినాడ జిల్లా కలెక్టర్ షాన్‌మోహన్ తెలిపారు. బాధ్యులపై క్రిమినల్ కేసులు పెట్టామన్నారు. ఇలాంటి ఘటనలు జరగకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లా ఎస్పీ బిందుమాధవ్‌తో కలిసి కలెక్టర్ మీడియా సమావేశం నిర్వహించారు.

"ఈనెల 9న కళాశాల ప్రిన్సిపల్ విష్ణువర్ధన్‌కు ఓ విద్యార్థిని నుంచి మెయిల్ వచ్చింది. నలుగురు వేధిస్తున్నారని 50 మంది విద్యార్థినులు ఫిర్యాదు చేశారు. బయోకెమిస్ట్రీ ల్యాబ్‌లో ఉన్న కల్యాణ్ చక్రవర్తిపై ఎక్కువ ఫిర్యాదులు అందాయి. వాట్సప్‌లో అసభ్య మెసేజ్‌లు, వ్యాఖ్యలు చేస్తున్నట్లు గుర్తించాం. కొంతమంది విద్యార్థులతో మాట్లాడినప్పుడు కల్యాణ్ చక్రవర్తితో పాటు జమ్మిరాజు, గోపాలకృష్ణ, ప్రసాద్ పేర్లు కూడా వచ్చాయి. వారిపైనా చర్యలు తీసుకున్నాం. వారిని సస్పెండ్ చేసిన అనంతరం విచారణ చేపట్టాం. కళాశాలలో గతంలో ఇలాంటివి జరిగాయా? అనే కోణంలో విచారించాం. వేధింపులపై మెయిల్ పంపిన విద్యార్థినిని అభినందిస్తున్నాం"అని జిల్లా కలెక్టర్ తెలిపారు.

**మూడు ఫిర్యాదులు అందాయి: ఎస్పీ బిందుమాధవ్**

ఈ ఘటనపై శుక్రవారం ఉదయం నుంచి మూడు ఫిర్యాదులు అందాయని ఎస్పీ బిందుమాధవ్ తెలిపారు. వన్‌టౌన్ పీఎస్‌లో 2, టూటౌన్‌లో ఒక ఫిర్యాదు వచ్చిందన్నారు. నలుగురు నిందితులను అదుపులోకి తీసుకున్నామని చెప్పారు. ఎఫ్ఐఆర్ నమోదు చేసి విచారణ చేపట్టినట్లు తెలిపారు.

# మంత్రి ఇంట్లో బ్యాగ్‌లో నోట్ల కట్టలు.. వైరల్‌గా మారిన దృశ్యాలు!

మహారాష్ట్రలో ఓ మంత్రి ఇంట్లో నోట్ల కట్టలు కలకలం సృష్టిస్తున్నాయి. ఆ మినిస్టర్



ఒకవైపు బెడ్ మీద కూర్చొని రిలాక్స్ అవుతుండగా.. మరొపక్క ఓ బ్యాగ్ కనిపించింది. అందులో కరెన్సీ నోట్లు ఉన్నాయని ప్రచారం జరుగుతోంది. ఈ దృశ్యాలు ఇప్పుడు నెట్టింట్లో వైరల్‌గా మారాయి. ఇంతకీ ఏం జరిగిందంటే..?

మహారాష్ట్రలో అధికార కూటమిలో భాగమైన శివసేన పార్టీ నేత సంజయ్ శిర్సాట్ చిక్కుల్లో పడ్డారు. 2019 నుంచి 2024 మధ్యలో ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో తనకు ఆదాయపన్ను శాఖ నోటీసులు అందాయని తాజాగా వెల్లడించారు. అంతలోనే ఒక వీడియో వెలుగులోకి వచ్చింది. దీనిని శివసేన మరోవర్గం (ఉద్ధవ్ ఠాక్రే వర్గం) నేత సంజయ్ రౌత్ తన ఎక్స్ ఖాతాలో పోస్టు చేశారు. తన ఇంట్లో ప్రైవేట్ రూమ్‌లో కూర్చొని శిర్సాట్ పొగ పీల్చుతూ ఫోన్‌లో మాట్లాడుతూ కనిపించారు. ఆయన పక్కనే ఓ బ్యాగ్ ఉందని.. అందులో నోట్ల కట్టలు కనిపిస్తున్నాయని ఆరోపించారు. "ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్‌ను చూస్తుంటే జాలేస్తుంది. తన పేరు గాల్లో కలిసిపోతుంటే ఇంకెన్నిసార్లు చూస్తూ ఉండిపోతారు..? నిస్సహాయతకు మరోపేరు ఫడణవీస్" అని తన పోస్టులో రౌత్ వ్యంగ్యంగా రాసుకొచ్చారు.

మహారాష్ట్ర ఉపముఖ్యమంత్రి ఏక్‌నాథ్ శిందే నాయకత్వంలోని శివసేనకు చెందిన శిర్సాట్.. ఔరంగాబాద్ (వెస్ట్) నుంచి అసెంబ్లీకి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ప్రస్తుతం సామాజికన్యాయ శాఖ మంత్రిగా కొనసాగుతున్నారు. తనకు ఆదాయపన్ను విభాగం నుంచి నోటీసులు అందాయని ధ్రువీకరిస్తూ నిన్న మీడియాతో మాట్లాడారు. "నాపై కొందరు ఫిర్యాదు చేయడంతో నోటీసులు అందాయి. వాటికి నేను తగిన వివరణ ఇస్తాను. నేనే తప్పు చేయలేదు" అని వెల్లడించారు. అంతలోనే ఈ వీడియో వెలుగులోకి రావడం గమనార్హం. ఇదిలా ఉంటే.. తన పార్టీకి చెందిన నేతకు ఐటీ నోటీసులు అందిన సమయంలోనే ఏక్‌నాథ్ శిందే ముందుగా ఖరారుకాని దిల్లీ పర్యటనకు వెళ్లారు. అక్కడ కేంద్ర హోంమంత్రి అమిత్ షా, భాజపా జాతీయాధ్యక్షుడు జేపీ నడ్డాను కలిశారని వార్తలు వచ్చాయి.

**అది దుస్తుల బ్యాగ్..**

ఈ వీడియో క్లిప్‌పై శిర్సాట్ మాట్లాడుతూ.."ఆ దృశ్యాల్లో కనిపించింది మా ఇల్లే. అందులో నేను బ్రెడ్‌రూంలో కూర్చున్నట్లుగా ఉంది. నా పెంపుడు శునకం, బ్యాగ్ కనిపించాయి. నేను కూర్చున్న తీరుచూస్తే.. ప్రయాణం ముగించుకొని వచ్చి, సేదతీరుతున్నానని ఎవరికైనా అర్థమవుతుంది. మీరన్నట్టు అది డబ్బుల బ్యాగ్ అయితే.. నాకు ఇంట్లో బీరువాలకు కొదవా..? దుస్తుల బ్యాగ్‌లో వారికి నోట్లు కనిపిస్తున్నాయి" అని విమర్శలను తోసిపుచ్చారు.

# ఘనంగా కేంద్రమంత్రి సంజయ్ పుట్టినరోజు వేడుకలు

- నిర్వహించిన బిజెపి శ్రేణులు

**జన సముద్రం న్యూస్ కోహెడ జూలై 11: ( కోహెడ ప్రసాదరావు)**

సిద్దిపేట జిల్లా కోహెడ మండలంలో శుక్రవారం కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ జన్మదిన వేడుకలను స్థానిక బిజెపి నాయకులు ఘనంగా నిర్వహించారు. జన హృదయ నేత హిందూసామ్రాట్ గాకేంద్ర మంత్రి బండి సంజయ్ ని కీర్తిస్తూ, నినాదాలు చేశారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ పుట్టినరోజు పురస్కరించుకొని బిజెపి మండల అధ్యక్షుడు జాలిగం రమేష్, కోహెడ తాజమాజి ఎంపీటీసీఖమ్మం స్వరూప, బిజెపి జిల్లా కౌన్సిల్ సభ్యులు వేంకటేశం నేతృత్వంలో పలు సామాజిక కార్యక్రమాలు చేపట్టారు. కోహెడ మండల కేంద్రంలోని 4అంగన్వాడీ సెంటర్లలో ఒక ప్రాథమిక పాఠశాలలో, శ్రీరాములపల్లి గ్రామంలోని ఒక ప్రాథమిక పాఠశాల, 2అంగన్వాడీ సెంటర్లలోని పిల్లలకు విద్యార్థిని



విద్యార్థులకు కంపాక్స్ బాక్స్, స్లెట్ పెన్సిల్ ,పెన్సిల్ కిట్టు,టెన్స్ బుక్స్,అరటిపండ్లు, చాక్లెట్ పంపిణీ చ్ఛేసారు. అనంతరం బిజెపి మండల అధ్యక్షుడు జాలిగం రమేష్, బిజెపి జిల్లా కౌన్సిల్ మెంబర్ ఖమ్మం వేంకటేశం బిజెపి శ్రేణులతో కలిసి మాట్లాడుతూ.. కేంద్రమంత్రి బండి సంజయ్ జన్మదినం సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కానుకగా కేంద్రమంత్రి ప్రభుత్వ పాఠశాలల్లో చదివే 10వ,తరగతి విద్యార్థిని విద్యార్థులకు అందించే సైకిళ్లను కోహెడ మండలంలోని 12 హైస్కూళ్లలో యం. ఈ.వో.ద్వారా పంపించిన జాబితా ఆధారంగా ఆయా హైస్కూల్ లలోని టెన్త్ విద్యార్థులందరికీ సైకిళ్లను నెలలోపుగా ఆయా పాఠశాలలోనే మండల విద్యాధికారి, ప్రధానోపా ధ్యాయు తో కలిసి అందించనున్నామని తెలిపారు. అలాగే ప్రభుత్వ పాఠశాలల్లో చదివే 1-6 తరగతి పిల్లలకు మోడీ కిట్టు సైతం త్వరలో కేంద్రం మంత్రిగారు అందించనున్నారని తెలియజేశారు అభివృద్దే లక్ష్యంగా అన్ని వర్గాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందించేందుకు పరితపించే గొప్ప నాయకుడు బండి సంజయ్ అని,ఆయన జన్మదినం రోజున సామాజిక కార్యక్రమాలు చేపట్టుతున్న తెలిపారు. ఈ కార్యక్రమంలో జాలిగం రమేష్, ఖమ్మం వేంకటేశం, పిల్లి నర్సయ్య గౌడ్, మ్యాకాల రజినీకాంత్ రెడ్డి, బొమ్మగాని శివకుమార్ గౌడ్, కొండబత్తిని సతీష్, కంది సత్యనారాయణ రెడ్డి, నాగు అజయ్, బండ సుమన్ యాదవ్, ముంజ సాగర్ గౌడ్, తలారి సుధాకర్, ఎడమల రాజు, గొర్ల వెంకటస్వామి, చిగురు సంజీవరెడ్డి, వంగర సంపత్ రెడ్డి, కోనేటి రమేష్, తుపాకుల రవి, తదితరులున్నారు.

# చెక్కులు ఇవ్వకుండా పేద ప్రజలను ఇబ్బంది పెట్టడం కేసీఆర్ శిష్యరికమా?

- నాపై కన్ను పెడితే ఏకే 47 గన్ అవుతానని కౌశిక్ రెడ్డి సోషల్ మీడియాలో పోస్టులు పెట్టుకుంటున్నారని,ఏకే 47 గన్ అయి ప్రజలను చంపుతారా
- నేర చరిత్ర కలిగిన వ్యక్తి కౌశిక్ రెడ్డి.
- చెక్కుల విషయంలో ఇతర నియోజకవర్గాల్లో రాని సమస్య కౌశిక్ రెడ్డికి ఎందుకు వస్తుంది.
- స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధంగా ఉండండి.క్యాడర్ కు ప్రణవ్ సూచన.

**జనసముద్రం న్యూస్ జూలై 12 హుజురాబాద్**

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 15 నెలలలో చేసిన అభివృద్ధి బిఆర్ఎస్ 10 సంవత్సరాల కాలంలో అధికారంలో ఉన్నప్పటికీ చేయలేదని హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు.శుక్రవారం హుజూరాబాద్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ హుజూరాబాద్ నియోజకవర్గంలో సుమారు 150 సీఎం చెక్కులు అందజేయనున్నామని అందులో



భాగంగా హుజురాబాద్ మండలంలో 16 లక్షలకు పైచిలుకు విలువగల 39 చెక్కులను పంపిణీ చేశామని,ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు 42% రిజర్వేషన్ క్యాబినెట్లో ఆమోదించామని హుజురాబాద్ నియోజకవర్గం తరపున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు మంత్రులకు కృతజ్ఞతలు తెలిపారు.హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి హుజురాబాద్ నియోజకవర్గ ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని,కమలాపూర్ మండలంలో గడువు ముగిసిన కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేస్తూ లబ్ధిదారులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని,గతంలో కూడా ఇదేవిధంగా గడువు ముగిసిన చెక్కులను మరల రీవాలిడేషన్ చేసి ఇచ్చారని,ఏడు నెలల క్రితం చెక్కులను ప్రభుత్వం అందిస్తే ఇప్పటివరకు ఎందుకు ఇవ్వలేదని ఇదేనా కేసీఆర్ శిష్యరికం అని ప్రశ్నించారు.అంతలా ఇబ్బంది ఉంటే చెక్కులు పంచకుండా ఉంటే కాంగ్రెస్ పార్టీ నాయకులు పంపిణీ చేస్తారని అన్నారు.కళ్యాణ లక్ష్మి చెక్కుల విషయంలో అధికారులు వెంటనే లబ్ధిదారులకు అందజేయాలని సూచించారు. ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డికి సోషల్ మీడియాలో రిల్స్ చేయడం మీద ఉన్న ప్రేమ ప్రజలపై లేదని అన్నారు.హుజూరాబాద్ నియోజకవర్గంలో ఇప్పటికే 3500 మంది ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులను ఎంపిక చేశామని,దఫలవారీగా అందరికీ ఇందిరమ్మ ఇల్లు కట్టుకునేలా కేటాయిస్తామని,సాంకేతిక కారణాల వలన ఆగిన ఇళ్లను కూడా అందజేస్తామని,త్వరలో అసంపూర్తిగా నిర్మించి ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇళ్లకు నిధులు కేటాయించి లబ్ధిదారులకు అందజేస్తామని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం స్కాంములకు,అవినీతి బెదిరింపులతోనే కాలం వెల్లదీశారని అన్నారు.గత పది సంవత్సరాలుగా తెలంగాణ వ్యాప్తంగా ఒక్క కొత్త రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత నియోజకవర్గంలో సుమారు 3500 కొత్త రేషన్ కార్డులు మంజూరు చేశామని,కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన చేస్తుందని,అందుకే ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ వస్తుందని అన్నారు.కౌశిక్ రెడ్డి పై కావాలని ఎవరు కేసులు పెట్టలేదని తాను చేసిన దౌర్జన్యాలతో పాటు తననడవడిక సరిగా లేదని కేసులు నమోదయాయని అన్నారు.నాపై కన్ను పెడితే ఏకే 47 గన్ అవుతానని సోషల్ మీడియాలో పోస్టులు పెట్టుకుంటున్నారని,ఏకే 47 గన్ అయి ప్రజలను చంపుతారా అని ఆయన ప్రశ్నించారు?.కాంగ్రెస్ పార్టీలో ఉన్నప్పటి నుంచి ఇప్పుడు బీఆర్ఎస్ వరకు కౌశిక్ రెడ్డి ఆగడాలపై ఎన్నో కేసులు నమోదు అయ్యాయని,కౌశిక్ రెడ్డి చరిత్ర మొత్తం కేసులమయం అని అన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై, మంత్రులపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే చూస్తూ ఊరుకోబోమని అన్నారు.ఎమ్మెల్యే పద్ధతి మార్చుకోకుంటే ఊళ్ళలో తిరగనివ్వమని హెచ్చరించారు.త్వరలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు క్యాడర్ సిద్ధంగా ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# మీరు ఐస్క్రీమ్ ఎక్కువగా తింటారా: తస్మాత్ జాగ్రత్త

**జన సముద్రం న్యూస్ జూలై 12 నల్గొండ జిల్లా**

ఐస్ క్రీమ్ తిన్నారా బాధ్యులు మీరే తస్మాత్ జాగ్రత్త అంతా కెమికల్ మాయాజాలం ఐస్ క్రీమ్ తింటున్నామా కెమికల్ తింటున్నామా నాసిరకం వస్తువులు అపరిశుభ్ర వాతావరణంలో తయారీ కుప్పలు తేప్పలుగా మ్యాను ఫ్యాక్చర్ డేటు లేకుండానే ఫ్రిజ్లో నిల్వ ఉంచిన ఐస్ క్రీములు నల్లగొండలోని రాఖీల్స్ కాలనీ రోడ్ నెంబర్ 4 లో ఉన్న ఐస్ క్రీమ్ ఫ్యాక్టరీ అంతా కల్తీమయం కెమికల్ మాయాజాలం కుప్పలు తెప్పలుగా మ్యానుఫ్యాక్చర్ డేటు లేకుండానే ఫ్రీజింగ్ లో నిల్వ ఉంచిన ఐస్ క్రీములు గత కొన్ని నెలలుగా మ్యానుఫ్యాక్చర్ తేదీలు లేకుండానే విక్రయాలు నిర్వహిస్తున్న నిర్వాహకులు ప్రశ్నిస్తే మీకేం సంబంధం.ఫుడ్ సేఫ్టీ అధికారులతో మేం మాట్లాడుకుంటాం అంటున్న ఫ్యాక్టరీ



యాజమాన్యం తూతూ మంత్రంగానే చెకింగ్ లు నిర్వహించి వదిలేస్తున్న అధికారులు చిన్నపిల్లల ప్రాణాలతో.చెలగాటలాడుతున్న ఐస్ క్రీమ్ ఫ్యాక్టరీ పై చర్యలు తీసుకోవాలంటున్న ప్రజా సంఘాల నాయకులు ఈ నగరానికి ఏమైంది ఒకవైపు దూళి ఒకవైపు పిల్లల ప్రాణాలతో. చెలగాటాలాడుతున్న ఫ్యాక్టరీ యాజమాన్యం ఫ్యాక్టరీ యాజమాన్యానికి వివరణ కోరగా :విస్తుపోయే నిజాలు వివరించిన యాజమాన్యం హెూటల్లో అమ్మే బిర్యానికి మ్యానుఫ్యాక్చర్ డేట్ ఉన్నదా.స్వీట్ హౌస్ లో అమ్మే స్వీటు పై



మ్యానుఫ్యాక్చర్ డేటు లేదు కదా బేకరీ లో అమ్మే బ్రెడ్డు, కేకు.లపై మ్యానుఫ్యాక్చర్ డేటు ఉన్నదా మా ఐస్ క్రీమ్ లపై డేటు ఎందుకు వెయ్యాలి అంటూ సమాధానాలు ఇస్తున్న ఐస్ క్రీమ్ ఫ్యాక్టరీ యాజమాన్యం

# ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య రుచికరమైన భోజనం

**జగిత్యాల జులై జన సముద్రం న్యూస్ జిల్లా స్టాఫర్**

జగిత్యాల జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రతి శుక్రవారం రెసిడిషియల్ హాస్టళు /పాఠశాలల్లో నిర్వహించుచున్న మధ్యాహ్న భోజనం పరిశీలించుటకు గాను మండల స్థాయి అధికారులకు ఆదేశించిన దానిలో భాగంగా ఈరోజు మోరపల్లి గ్రామములో గల జెడ్పి హెచ్ఎస్ పాఠశాలలో నిర్విహించుచున్న మధ్యాహ్నం భోజనం పరిశీలించి విద్యార్థిని/విద్యార్థులతో కలిసి భోజనం చేయడం జరిగినది. మధ్యాహ్నం



భోజనం గురించి పిల్లలను అడుగగా మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారు అని సుచి,శుభ్రత తో పాటు రుచికరమైన భోజనం పెడుతున్నారు అని అన్నారు.పాఠశాలకు హాజరైన విద్యార్థులు



అందరు భోజనం చేస్తున్నారు అని ఇంచార్జ్ హెడ్ మాస్టర్ అలిశెట్టి రాజు తెల్పినారు. ఇట్టి కార్యక్రమంలో జగిత్యాల రూరల్ మండలం గిర్దావర్ భూమయ్య,ఇంచార్జ్ హెడ్ మాస్టర్ అలిశెట్టి రాజు, ఉపాధ్యాయులు టీం అందరు పాల్గొన్నారు.

# ప్రెస్ క్లబ్ జిల్లా కార్యవర్గ సభ్యులుగా హరీష్ సాజిద్



**కోరుట్ల నియోజకవర్గం,(జూలై.12)(జనసముద్రం న్యూస్ ):**

మెట్పల్లి పట్టణంలోని జగిత్యాల జిల్లా టి యు డబ్ల్యూ జె ( ఐ జే యు ) ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గంలో మెట్పల్లి పట్టణానికి చెందిన భాషెట్టి హరీష్ సాజిద్ పాషా ఇరువురు ఏకగ్రీవంగా ఎన్నికైనందుకు మెట్పల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు బూరం సంజీవ్ ప్రధాన కార్యదర్శి ఎండి అజీమ్ గౌరవ అధ్యక్షుడు మాసుల ప్రవీణ్. గౌరవ సలహాదారుడు దాసం కిషన్ ఉపాధ్యక్షుడు జంగం విజయ్ లు శుభాకాంక్షలు తెలియజేశారు జిల్లా కార్యవర్గంలో మా ప్రెస్ క్లబ్ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నిక కావడం మాకు చాలా సంతోషం జర్నలిస్టుల సమస్యలను జిల్లా కార్యవర్గ దృష్టికి తీసుకుపోవడానికి మాకు అవకాశం ఇచ్చినందుకు జగిత్యాల జిల్లా కార్యవర్గానికి ధన్యవాదాలు తెలియజేశారు ఈ సందర్భంగా హరీష్ సాజిద్ మాట్లాడుతూ మాకు జగిత్యాల జిల్లా కార్యవర్గంలో ఏకగ్రీవంగా ఎన్నిక కావడానికి సహకరించిన మా మెట్పల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులకు గౌరవ అధ్యక్షునికి గౌరవ సలహాదారులకు టి డబ్ల్యూ జె (ఐ జే యు) ప్రింట్ మీడియా మెట్పల్లి కార్యవర్గ సభ్యులందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తూ జర్నలిస్టుల హక్కుల సాధన కొరకు కృషి చేస్తామని తెలియజేశారు.

# స్థానిక సంస్థలు ఎన్నికల్లో బిసిలకు 42 శాతం రిజర్వేషన్ చారిత్రాత్మక నిర్ణయం ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్

**జగిత్యాల జులై జన సముద్రం న్యూస్ జిల్లా స్టాఫర్**



జగిత్యాల పట్టణ మోతే రోడ్డు పార్టీ కార్యాలయం లో విలేకరుల సమావేశంలో పాల్గొన్న జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ అనంతరం స్థానిక సంస్థలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్,విద్య ఉద్యోగ రంగాల్లో రిజర్వేషన్ తెలంగాణ రాష్ట్ర క్యాబినెట్ ఆమోదం తెలపగా పార్టీ కార్యాలయం లో స్వీట్లు పంపిణీ చేసి ఘనంగా సంబరాలు నిర్వహించారు. వెంట జగిత్యాల నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లకు శంకుస్థాపన చేసిన గోలి పింగల్ రెడ్డి

- హెచ్ఎండిఏ నిధులతో చేయనున్న అవసరమైన సీసీ రోడ్లు,అండర్ డ్రైనేజీ పనుల పరిశీలన





**యాదాద్రి భువనగిరి జిల్లా (జులై.12) జనసముద్రం న్యూస్**

బీబీనగర్ పట్టణంలో హెచ్ఎండిఏ నిధులతో చేయనున్న పట్టణంలోనీ అవసరమైన సీసీ రోడ్లను,అండర్ డ్రైనేజీ పనులను పరిశీలించి,అనంతరం ఇందిరమ్మ ఇండ్లకు శంకుస్థాపన చేసిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ గోలి నరేందర్ రెడ్డి,పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పంజాల పెంటయ్య గౌడ్,మాజీ మండల కో ఆప్షన్ సభ్యులు ఎండీ అక్బర్,మాజీ ఉప సర్పంచ్ దస్తగిరి,హెూలీయ దాసరి సంఘం రాష్ట్ర అధ్యక్షులు టంటం జహంగీర్,మాజీ వార్డ్ సభ్యులు బెండ ప్రవీణ్,సామల వేణు,టంటం రఘు,గోరుగంటి నరేష్,మహేష్,రోడ్డ శ్రీనివాస్,నెల్లుట్ల శ్రీశైలం,మంగ లింగేష్,దాతరి రవి,నరసింహారెడ్డి,రాళ్లబండి వెంకటేష్,లోకదాసు ఉప్పలయ్య,పంజాల శ్రీనివాస్ గౌడ్,మంగ అశోక్,పిట్టల శ్రీనివాస్,కాసుల రఘునందన్ గౌడ్,ఎండి మోయిన్,పంజాల సదానంద గౌడ్,పంజాల వేణు గౌడ్,పట్టణ కాంగ్రెస్ నాయకులు గ్రామ పెద్దలు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

**జనసముద్రం న్యూస్, కోహెడ జూలై 11:(కోహెడ ప్రసాదరావు)**



సిద్దిపేట జిల్లా కోహెడ మండలం శనిగరం గ్రామం లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను శుక్రవారం జిల్లా కలెక్టర్ హైమావతి ఆకర్షణకంగా తనిఖీ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పేద ప్రజలకు నీడ కల్పించాలని సంకల్పంతో ఇందిరమ్మ ఇండ్లను పెద్ద ఎత్తున మంజూరి చేసిన సంగతి విధితమే. రాష్ట్ర ప్రభుత్వ సంకల్పమేరకు త్వరితగతిన ఇండ్ల నిర్మాణం పూర్తి చేసుకోవాలని సూచించడంతో అధికారులు లబ్ధిదారులను త్వరగా ప్రారంభించేలా ఒత్తిడి తెస్తున్నారు. ఈ మేరకు పనుల ప్రగతి ఎలా ఉందన్న విషయం తెలుసుకునేందుకుగాను జిల్లా కలెక్టర్ హైమావతి శుక్రవారం శనిగరం గ్రామంలో సందర్శించి నిర్మాణ పనులను పరిశీలించారు. లబ్ధిదారులు త్వరితగతిన పనులు మొదలుపెట్టడమే కాకుండా బేస్మెంట్ వరకు చాలా మంది నిర్మాణం చేసుకోవడం పట్ల ఆమె హర్షం వ్యక్తం చేశారు. నిబంధనలకు అనుగుణంగా నాణ్యతాయుతంగా త్వరితగతిన ఇండ్ల నిర్మించుకోవాలని ఆమె ఈ సందర్భంగా లబ్ధిదారులకు సూచించారు. త్వరితగతిన మంజూరైన ఇండ్లన్నీ నిర్మాణమయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆమె ఆదేశించారు. జిల్లా కలెక్టర్ హైమావతి వెంట తహసిల్దార్ సమీర్ హమ్మద్ ఖాన్, ఎంపీడీవో కిష్టయ్య, ఆర్ ఐ సురేందర్, గ్రామ కార్యదర్శి చంద్రం, ఇందిరమ్మ గృహ కమిటీ సభ్యులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల శంకుస్థాపనలో పాల్గొన్న తంగళ్ళపల్లి రవికుమార్

**యాదాద్రి భువనగిరి జిల్లా (జులై.12) జనసముద్రం న్యూస్**



భువనగిరి పట్టణంలోని 35వ వార్డు ఆర్.బి నగర్ లో లబ్ధిదారులైన మాటూరి రేణుక మరియు పిట్టల శ్రావణి ఇందిరమ్మ ఇండ్ల శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న టిపిసిసి డెలిగేట్ సభ్యులు తంగళ్ళపల్లి రవికుమార్.ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేద బడగు బలహీన వర్గాలకు ఇందిరమ్మ ఇండ్ల పథకం పేదలకు లబ్ధి చేకూరుస్తుందని అదేవిధంగా ప్రజాపాలనలో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీని నెరవేరుస్తుందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి,భువనగిరి ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎండి జాంగిర్,మాటూరి కృష్ణ,పిట్టల నరసింహ,కాంగ్రెస్ పార్టీ నాయకులు కూడా శివకుమార్ మరియు 35 వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# బీసీ వర్గాల అభ్యున్నతి కాంగ్రెస్ తోనే సాధ్యం చరిత్రలో నిలిచిపోయే నిర్ణయం: ఎమ్మెల్యే బాలు నాయక్

జన సముద్రం న్యూస్ జులై 12 నల్గొండ జిల్లా. దేవరకొండ





తెలంగాణ ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు బీసీ రిజర్వేషన్ల అమలుకు రాష్ట్ర కేబినెట్ ఆమోదం. పంచాయతీరాజ్ చట్టం-2018కి సవరణలు చేయాలని,త్వరలోనే ఆర్డినెన్స్ జారీ చేయాలని నిర్ణయం రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్న కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42% రిజర్వేషన్ అమలు చేయడం కోసం రాష్ట్ర ప్రభుత్వం క్యాబినెట్ లో ఆమోదం పొందిన సందర్భంగా నేడు దేవరకొండ పట్టణంలోని బస్టాండ్ ఎదురుగా అంబేద్కర్ చౌరస్తా వద్ద కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి వర్యులు మల్లు భట్టి విక్రమార్క ,ఎంపీ రఘువీర్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసి, అంబేద్కర్ విగ్రహాన్ని పూలమాల వేసి నివాళి అర్పించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా పాలన ప్రభుత్వం బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లు పెంచుతూ ఇప్పటికే చట్టం చేసింది అని తెలిపారు ఫిబ్రవరి 4-2024 నుండి కుల గణన సర్వే చేస్తామని నిర్ణయం నుండి నివేదిక వరకు 2025 ఫిబ్రవరి 4న కుల గణన ఆమోదం చేసుకొని రిజర్వేషన్లు పెంచుతూ చట్టం చేసుకున్నాం అని అన్నారు స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని కేబినెట్ నిర్ణయం తీసుకుందని అన్నారు పలు పార్టీలు రాజకీయాలకు పరిమితం అవుతూ పార్టీలు మాటలకే పరిమితం కాకుండా బీసీల 42 శాతం రిజర్వేషన్లకు మద్దతు ఇవ్వాలి అని అన్నారు రాహుల్ గాంధీ భారత్ జోడోయాత్ర సందర్భంగా సామాజిక న్యాయం చేయాలని జిత్నే అబాధి ఉత్నే ఇసేదారీ అని కుల గణన సర్వే చేసుకున్నాం అని పేర్కొన్నారు తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం దేశానికి రోల్ మోడల్ గా ఎంపెరికల్ డేటా సేకరించింది అని అన్నారు కేబినెట్ చరిత్రాత్మక నిర్ణయం తీసుకున్న సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి.ఎ.రేవంత్ రెడ్డీ కేబినెట్ కు బీసీల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.స్థానిక సంస్థల 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వడానికి కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా ఉంది అని అన్నారు ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, ఎన్ఎస్ యుఐ నాయకులు, మాజీ జడ్పీటీసీలు, మాజీ ఎంపీపీలు, మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు మాజీ కో ఆప్షన్ సభ్యులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బండి సంజయ్ నాయకత్వంలో కమలం జెండా ఎగరేస్తాం

- జూలపల్లిలో ఘనంగా కేంద్ర హెూమ్ శాఖా మంత్రి బండి సంజయ్ జన్మదిన వేడుకలు
- స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో మొక్కలు నాటి, రోగులకు పండ్ల పంపిణీ చేసిన బీజేపీ నాయకులు

జనసముద్రం న్యూస్ : జూన్ 12 ( పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్ )





కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి, బీజేపీ మాజీ రాష్ట్ర అధ్యక్షులు, బండి సంజయ్ కుమార్ 54వ జన్మదిన వేడుకలు జూలపల్లి మండల కేంద్రంలో బీజేపీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో మొక్కలు నాటి, స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు, వైద్య సిబ్బందికి పండ్లు పంపిణీ చేశారు. అనంతరం కార్యకర్తలు స్వీట్లు పంచిపెట్టుకుని సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా బీజేపీ సీనియర్ నాయకులు అమరగాని ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ సాధారణ కార్యకర్తగా ప్రస్థానం ప్రారంభించిన బండి సంజయ్ జాతీయస్థాయి నాయకుడుగా ఎదిగిన తీరు ప్రతి కార్యకర్తకు స్ఫూర్తిదాయకమని, ఎన్నో ఒడిదుడుకులు, ఆటంకాలు%ఎ% తట్టుకుని నిలబడి కేంద్ర మంత్రిగా ఎదిగారని కొనియాడారు. నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి పని చేస్తే బిజెపిలో ఉన్నత స్థానం దక్కడం తథ్యమని సంజయ్ జీవితమే దానికి నిదర్శనమన్నారు. రాష్ట్రంలో అధికార పార్టీ చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై రాజీలేని పోరాటాలు చేసి బిజెపికి రాష్ట్రంలో బీజేపీ గ్రాఫ్ పెంచారని అదే ఊపులో రాబోయే రోజుల్లో సంజయ్ నాయకత్వంలో తెలంగాణలో అధికారం చేపట్టడం ఖాయమని జోష్యం చెప్పారు. జూలపల్లి మండల ప్రజల పక్షాన బండి సంజయ్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్నమ్మన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్లు కొమ్మ ఐలయ్య, గుమ్మడి శంకరయ్య, బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు పెద్దల ఐలయ్య, బీజేవైఎం అధ్యక్షులు నాగుల అన్వేష్, సీనియర్ నాయకులు గుంటి శంకర్, తీగల అశోక్ గౌడ్, బండారి రమేష్, అలుబోజు శ్రీనివాస్, కంచి శ్రీనివాస్, మేరుకు కనకయ్య, కొప్పుల కుమార్, మల్లెతుల సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ అరవిందును విమర్శించే స్థాయి కోరుట్ల ఎమ్మెల్యేకు లేదు

- బీజేపీ రాష్ట్ర నాయకులు డాక్టర్ రఘు

కోరుట్ల నియోజకవర్గం, (జూలై.12) (జనసముద్రం న్యూస్ ):



మెట్‌పల్లి పట్టణంలోని ఇక్కడి రైతుల చిరకాల వాంఛ అయిన పసుపు బోర్డును ఏర్పాటు చేయడంలో కీలక పాత్ర పోషించిన నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ ను విమర్శించే స్థాయి కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ కి లేదని బీజేపీ రాష్ట్ర నాయకులు డాక్టర్ రఘు అన్నారు. ఇటీవల నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ పై కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ చేసిన వ్యాఖ్యల పట్ల శుక్రవారం పట్టణంలోని పార్టీ కార్యాలయం నుంచి ప్రత్యేక ప్రకటన విడుదల చేశారు. కొన్ని సంవత్సరాలు చెరుకు రైతులకు లాభదాయకంగా ఉన్న ఎన్డీఎస్ఎల్ ను అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా 2015లో లే ఆఫ్ ప్రకటించిందన్నారు. సక్రమంగా నడుస్తున్న కర్మాకారాన్ని మూసివేయగా సుమారు 15 వేల ఎకరాల్లో పంటను చెరుకు రైతులు నష్టపోయి ఉపాధి లేక వారితో పాటు, వారి పిల్లల సైతం ఉపాధి కోసం గల్ఫ్ దేశాలకు వెళ్లాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగానే ప్రస్తుతం చెరుకు రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. కొంతమంది చెరుకును పండించలేక, మరి కొంతమంది రైతులు చెరుకును పండించి దూరప్రాంతాల్లో ఉన్న చక్కెర కర్మాగారాలకు తరలించుకుంటూ వ్యయ ప్రయాసాలను ఎదుర్కొంటున్నారన్నారు. గతంలో జరిగిన ఎన్నికల్లో చక్కెర కర్మకారాన్ని స్వాధీనం చేసుకొని నడిపిస్తామని హామీనిచ్చి అది నెరవేర్చకుండానే అప్పటి సీఎం కేసీఆర్ రైతులను నయవంచనకు గురి చేశారని గుర్తు చేశారు. అంతేకాకుండా తెలంగాణ రాష్ట్రానికి రెండు నవోదయ పాఠశాలలను మంజూరు చేయించిన ఘనత నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ దక్కుతుందన్నారు. ఇందులో ఒకటి కోరుట్ల నియోజకవర్గంలో మంజూరు చేయించామని అన్నారు. ఎంతోమంది విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని నవోదయ పాఠశాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు అందించడానికి నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ ఆధ్వర్యంలో నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు. ఇదంతా తెలియని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అవగాహన లేకుండా మాట్లాడడం సరికాదన్నారు. గత పదేళ్లుగా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు అందించడానికి తాము నిరంతరం కృషి చేస్తున్నామని, ఇది చూసి ఓర్వలేకనే బీఆర్ఎస్ నేతలు తప్పుడు ప్రచారానికి తెర లేపుతున్నారని అన్నారు. పసుపు బోర్డు ఏర్పాటుతో ఇక్కడే రైతులకు ఎంతో మేలు చేకూరనుందని, కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో రైతులకు మేలు కలగడం ఇష్టం లేకనే బీఆర్ఎస్ నేతలు అర్థరహిత ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. ఇలాంటి విమర్శలు మానుకొని అభివృద్ధి, ప్రజా సంక్షేమానికి సహకరించాలని కోరారు.

# కిష్టాపూర్ తండా విద్యార్థులకు దుస్తులు, నోటు పుస్తకాల పంపిణీ

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ జులై 12



మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని కృష్ణాపూర్ తండా (ఏటిగడ్డ తండా) విద్యార్థులకు ఈరోజు స్థానిక రాజ్యలక్ష్మి డ్రెస్సెస్ రవి,మైస శ్రీనివాస్, తోడిటి వెంకన్న సహకారంతో దుస్తులు నోట్ బుక్స్, పెన్నులు, పెన్సిళ్లు, ఇతర సామాగ్రి అందించారు. ఈ సందర్భంగా టి పి టి ఎఫ్ పూర్వ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మైస శ్రీనివాసులు మాట్లాడుతూ ఏటిగడ్డ తండా పాఠశాలలో ఉపాధ్యాయురాలు మాధవి, చెన్నై ప్రాంతం నుంచి వలస వచ్చిన విద్యార్థులను బడిలో చేర్పించి చదువు చెబుతున్నారని, వారికి ఈ సందర్భంగా అభినందనలు తెలుపుతున్నామని అన్నారు. నిరుపేదలైన వారికి కొంత చేయూతని ఇవ్వాలనే ఉద్దేశంతో చదువుకోడానికి అవసరమైన కొన్ని వస్తువులు అందజేశామన్నారు. తండావాసులు ఇక్కడ బడిని బ్రతికించుకోవడానికి కృషి చేయాలని, వారి పిల్లల్ని పాఠశాలలో చేర్పించాలని కోరారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మాధవి మాట్లాడుతూ మా పాఠశాల విద్యార్థులకు దుస్తులు, నోటు పుస్తకాలు పెన్నులు పెన్సిళ్ల అందించినందుకు ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో స్థానిక మాజీ వార్డ్ కౌన్సిలర్ లక్ష్మీ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాధవి సిఆర్పి అరుణ, "గుడ్ ఫ్రెండ్" వాకర్స్ దేవ్ సింగ్, రాంబాబు, కిషన్, జానీ, ఎస్ఎఫ్ఐ నాయకులు సింహాద్రి, అంగన్వాడి టీచర్, ఆయా, తండావాసులు పాల్గొన్నారు.

# జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ప్రపంచ జనాభా దినోత్సవం

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ , జులై.12



మహబూబాబాద్ జిల్లా లో ప్రపంచ జనాభా దినోత్సవాన్ని పురస్కరించుకొని 2025 జూలై 11వ తేదీన ప్రజా అవగాహన ర్యాలీ నిర్వహించారు. జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి డాక్టర్ రవి రాథోడ్, జిల్లా జనరల్ ఆసుపత్రి ఆర్ఎంఓ డాక్టర్ జగదీశ్వర్ లు సంయుక్తంగా ప్రారంభిఒచిన ర్యాలీ, జిల్లా ప్రభుత్వ సాధారణ ఆసుపత్రి నుంచి నెహ్రూ సెంటర్ వరకు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి డాక్టర్ రవి రాథోడ్ మాట్లాడుతూ, జనాభా నియంత్రణ అవసరాన్ని గురించి ప్రజల్లో చైతన్యం పెంచడం ద్వారా ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించవచ్చునని తెలిపారు. ప్రతి సంవత్సరం జూలై 11న "ప్రపంచ జనాభా దినోత్సవం" గా జరుపుకుంటున్నామని జనాభా పెరుగుదల - ప్రపంచ సవాళ్లుకు మూలమని పెరిగిపోతున్న జనాభా సమస్య(జనాభా విస్ఫోటనం ) దాని వల్ల కలిగే నష్టాల గురించి(నిరుద్యోగం, పౌష్టిక ఆహార లోపం, ఆకలి చావులు ) విద్యార్థులకు, యువతకు, ప్రజలకు, సమావేశాల ద్వారా, సమాజాన్ని చైతన్యము చేయడం ద్వారా, ప్రజలను భాగస్వామ్యం చేయడం ద్వారా, జనాభాను స్థిరీకరించడం జరుగుతుందని, అందుకే ఐక్యరాజ్యసమితి ప్రతి సంవత్సరం జూలై 11న ఒక నినాధం ద్వారా ప్రపంచ ప్రజలకు సందేశం ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు. కుటుంబ నిర్వహణ, సురక్షిత మాతృత్వం, ఆరోగ్యపూరిత జీవనశైలిపై వివిధ సందేశాలతో ర్యాలీ కొనసాగింది. జనాభా నియంత్రణపై అవగాహన కల్పించేందుకు పంచాయతీ స్థాయిలో కూడా సమగ్ర కార్యక్రమాలు ఈ నెల 18 వ తేదీ వరకు చేపట్టనున్నట్లు ఈ సందర్భంగా ఆయన తెలిపారు. జిల్లా జనరల్ ఆసుపత్రి ఆర్ఎంఓ డాక్టర్ జగదీశ్వర్ మాట్లాడుతూ జనాభాను అరికట్టడం ద్వారా వనరులను సక్రమమైన పద్ధతులలో వినియోగిస్తూ, యువతారానికి ఉద్యోగ, ఉపాధి కల్పిస్తూ, దేశాన్ని అభివృద్ధి పదములో నడుపుటకు ఎంతగానో దోహదం చేస్తుందని పేర్కొంటూ, అర్హులైన దంపతులు బిడ్డకు ,బిడ్డకు మధ్య ఎడం కోసం తాత్కాలిక కుటుంబ నియంత్రణ పద్ధతులను పాటించి, మరొక ఆరోగ్యవంతమైన బిడ్డకు జన్మనివ్వవచ్చని ఆయన తెలిపారు. అనంతరం స్థానిక ఐఎంఏ హాల్ లో జరిగిన సమావేశానికి జిల్లావైద్య ఆరోగ్య శాఖాధికారి అద్యక్షతన జరిగిన సమావేశములో కుటుంబ నియంత్రణ కార్యక్రమంలో ఉత్తమ సేవలు అంధించిన వైద్య ఆరోగ్య శాఖ సిబ్బందికి అభినందనలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారులు డాక్టర్ సారంగం, డాక్టర్ సుధీర్ రెడ్డి, డాక్టర్ లక్ష్మినారాయణ, వైద్యాధికారులు, జిల్లా డిప్యూటీ మాస్ మీడియా అధికారి కొప్పు ప్రసాద్, ఆశా నోడల్ ఆఫీసర్ సక్కుబాయి, ఆరోగ్య విద్యాభోధకులు కె.వి. రాజు, శారధ, సబ్ యూనిట్ అధికారి రామకృష్ణ, లోక్య, మనోహర, అరుణ్, అనిల్ ఆరోగ్య కార్యకర్తలు. ఆశా వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

# హైకోర్టు న్యాయమూర్తిగా నియమితులైన రామకృష్ణారెడ్డికి శుభాకాంక్షలు తెలియజేసిన చింతల సుదర్శన్ రెడ్డి

యాదాద్రి భువనగిరి జిల్లా (జులై.12) జనసముద్రం న్యూస్



బీబీనగర్ మండల పరిధిలోని కొండమడుగు గ్రామానికి చెందిన వాకిటి రామకృష్ణారెడ్డి హైకోర్టు న్యాయమూర్తిగా నియమితులైన సందర్భంగా వారికి ఆర్థిక శుభాకాంక్షలు తెలియజేసిన కొండమడుగు మాజీ వార్డు సభ్యులు,బిఆర్ఎస్ పార్టీ బీబీనగర్ మండల ప్రధాన కార్యదర్శి చింతల సుదర్శన్ రెడ్డి.కొండమడుగు ముద్దు బిడ్డ వాకిటి రామకృష్ణారెడ్డి హైకోర్టు న్యాయమూర్తిగా ఎన్నికయినందున కొండమడుగు గ్రామ ప్రజలు ఎంతగానో గర్వపడుతున్నారు.నేటి యువతరానికి వాకిటి రామకృష్ణారెడ్డి ఆదర్శంగా నిలిచారని,యువత వారి అడుగులజాలో నడవాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కొండమడుగు గ్రామ మాజీ ఉపసర్పంచ్ కనకబోయిన గోపాల్,నాయకులు తూపల్లి సుబ్బిరాంరెడ్డి,కనకబోయిన నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా అవగాహన ర్యాలీ

జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా






భువనగిరి, యాదాద్రి భువనగిరి జిల్లాప్రతి సంవత్సరం జూలై 11వ తేదీన ప్రపంచ జనాభా దినోత్సవం జరుపుకుంటారు. 1989లో యునైటెడ్ నేషన్స్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ ( యు ఎన్ డి పి) సూచన మేరకు ఈ దినోత్సవం మొదలయింది. ప్రపంచ జనాభా పెరుగుదల, దాని ప్రభావాలు, మరియు కుటుంబ నియంత్రణ అవసరాలపై ప్రజలకు అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో ఇది జరుపుకుంటారు. 2025 ప్రపంచ జనాభా దినోత్సవం థీమ్: (న్యాయమైన మరియు ఆశాజనకమైన ప్రపంచంలో వారు కోరుకునే కుటుంబాలను సృష్టించడానికి యువతను శక్తివంతం చేయడం.) ఈ థీమ్ ప్రకారం జనాభా గణాంకాలలో సమగ్రత, సమానత్వం, మరియు అందరికీ ప్రాథమిక హక్కులు ఉండేలా చూడడమే ముఖ్యలక్ష్యం. ఈ సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా ఏరియా హాస్పిటల్ ఆధ్వర్యంలో, భువనగిరి బస్టాండ్ వరకు అవగాహన ర్యాలీ నిర్వహించబడింది. ఈ ర్యాలీలో ఆశా కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బంది, నర్సింగ్ విద్యార్థులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. వారు "ఒక్క బిడ్డ ముద్దు %-% మరొక బిడ్డకు హద్దు", "జనాభా నియంత్రణ దేశాభివృద్ధికి ఆధారం" వంటి నినాదాలతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ గౌ. శ్రీ వీరారెడ్డి గారు మాట్లాడుతూ భారతదేశం ప్రస్తుతం దాదాపు 150 కోట్ల జనాభాతో ప్రపంచంలో మొదటి స్థానంలో ఉంది. ఈ పెరుగుతున్న జనాభా వనరుల కొరత, విద్య, ఉపాధి, గృహ సమస్యలు మరియు ప్రకృతి పునాది మార్పులను కలిగించే ప్రమాదం ఉంది. కాబట్టి ప్రతి ఒక్కరూ "ఒక్క బిడ్డ ముద్దు %-% మరొక బిడ్డకు హద్దు" అనే నినాదంతో జనాభా నియంత్రణపై కృషి చేయాలని ప్రజలలో అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డా. ఎం. మనోహర్ మాట్లాడుతూ వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది ఈ అంశంలో ముఖ్య పాత్ర పోషించాలని, జనాభా పెరుగుదల వల్ల కలిగే ప్రభావాలపై ప్రజల్లో అవగాహన కల్పించాలి. ఒక్క సంతానంతో కుటుంబ నియంత్రణను ప్రోత్సహించాల్సిన అవసరం ఉంది. అలాగే, స్పేసింగ్ మెథడ్స్ (అంతరకాల పద్ధతులు) గురించి అవగాహన కల్పించి ప్రజలకు మోటివేషన్ ఇవ్వాలని తెలిపారు. ఈ ర్యాలీలో డా. పాండు, సూపరింటెండెంట్, జిజిహెచ్ బోనగిరి డా. యశోద, ప్రోగ్రాం ఇన్‌చార్జ్, డా. సాయి శోభ, డా. శిల్పిని, డా. రామకృష్ణ, డా. సుమన్ కళ్యాణ్, డెమో అంజయ్య, హెల్త్ ఎడ్యుకేటర్లు, MPHEOxs, ఎంపీహెచ్వో సూపర్వైజర్లు, ఆశా కార్యకర్తలు, మరియు నర్సింగ్ విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.

# సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలి,

- ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం మరింత వేగంగా చేపట్టాలి
- అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ జూలై 11**

మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, జిల్లాలో విస్తృతంగా పర్యటించారు, మరిపెడ మండలంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, పట్టణంలోని 9వార్డు లో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించారు, ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోనీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్స్, హెల్త్ సబ్ సెంటర్స్ లలో ప్రస్తుత వాతావరణ పరిస్థితుల మార్పుల నేపథ్యంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలను అప్రమత్తం చేయాలని అవసరం ఉన్నచోట వైద్య పరీక్షల క్యాంపు నిర్వహించాలని, ఇంటింటి ఆరోగ్య సర్వే నిర్వహించాలని సూచించారు, గ్రామపంచాయతీలు మున్సిపల్ పరిధిలో అన్ని గ్రామాలలో పరిశుభ్రత వారోత్సవాలు నిర్వహిస్తూ షెడ్యూలు ప్రకారం సానిటేషన్ నిర్వహించాలని సూచించారు, అన్ని వసతి గృహాలలో చదువుతున్న పిల్లలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆరోగ్య సమస్యలు రాకుండా వైద్య పరీక్షలు నిర్వహించాలని, ముందస్తుగా తగినన్ని మందులు సిద్ధంగా ఉంచుకోవాలని కోరారు, మరిపెడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని ఇన్ పేషెంట్, ఔట్ పేషెంట్ ల వివరాలను పరిశీలించారు, మందుల స్టాక్ వివరాలను తనిఖీ చేశారు, సాధారణ ప్రసవలను ప్రోత్సహించాలని, మాత శిశు సంరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు, జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగంగా కొనసాగుతుందని ప్రభుత్వ సూచించిన దశలవారీగా నిర్మాణం పూర్తి అయిన ఇండ్ల వివరాలు ఆన్లైన్లో నమోదు చేసి బిల్లులు త్వరగా పడే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు, మరిపెడ పట్టణంలోని తొమ్మిదవ వార్డులో నిర్మాణంలో ఉన్న ఇంటిని పరిశీలించి లబ్ధిదారులతో మాట్లాడారు, మరింత వేగంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపట్టాలని ఆయన సూచించారు, ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంట స్థానిక తహసిల్దార్ కృష్ణవేణి, హౌసింగ్ రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

# ప్రభుత్వ అనుమతి లేని టిహెచ్ జూనియర్ కాలేజీపై దానికి సహకరించిన శ్రీ చైతన్య జూనియర్ కాలేజీ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్

- గతంలో జిల్లా కలెక్టర్ కి ఫిర్యాదు చేసిన సిపిఎం సిఐటియు ప్రజా సంఘాలు



**జనసముద్రం న్యూస్ ప్రతినిధి తాండూరు (జూలై 12)**

తాండూరు పట్టణంలో ప్రైవేట్ కాలేజీలో విచ్చలవిడిగా ఫీజులు వసూలు చేస్తూ ప్రభుత్వం పర్మిషన్ లేకుండా రెండవ సంవత్సరం కూడా కొనసాగిస్తున్న జూనియర్ కాలేజ్ ల పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని గతంలో కూడా వికారాబాద్ జిల్లా కలెక్టర్ని సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు కే శ్రీనివాస్ డిమాండ్ చేశారు. తాండూరు పట్టణంలో అనుమతి లేకుండా పర్మిషన్ లేకుండా అనేకమంది విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్న టి హెచ్ కాలేజ్ పై ప్రభుత్వ%శీ%,జిల్లా కలెక్టర్,అధికారులు చట్టపరమైన చర్యలు తీసుకొని వెంటనే అలాంటి కాలేజీలపై కఠిన చర్యలు తీసుకొని విద్యార్థులని మోసం చేస్తున్న జూనియర్ కాలేజీ యజమాన్యంపై క్రిమినల్ కేసులు పెట్టాలని డిమాండ్ చేశారు. గతంలో కూడా తాండూరు చైతన్య జూనియర్ కాలేజీలో విద్యార్థుల నుండి పరీక్ష ఫీజులు తీసుకొని ఎగ్జామ్ రాయించకుండా మోసం చేసిన అనేక మంది విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్న తాండూరు చైతన్య జూనియర్ కాలేజీ ల పైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ ఇలాంటి అవినీతి అక్రమాలు మోసం చేసిన చైతన్య జూనియర్ కాలేజ్ పై ఎలాంటి చర్యలు తీసుకోకుండా తాండూరు పట్టణానికి చెందిన జిల్లా నోడల్ ఆఫీసర్ పైన చర్య తీసుకోవాలని డిమాండ్ చెసారు. చాలా దుర్మార్గం అని అన్నారు. ప్రభుత్వ జూనియర్ కాలేజ్ లని బలోపేతం చేయకుండా సిబ్బందిని నియమించకుండా గెస్ట్ ఫ్యాకల్టీని నియమించకుండా నిర్వీర్యం చేస్తూ,ప్రైవేట్ కాలేజీలకు సహకరిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ ఇలాంటి అనుమతి లేని జూనియర్ కాలేజీలకు సహకరిస్తు మోసానికి పాల్పడుతున్న తాండూర్ చైతన్య జూనియర్ కాలేజీ పై చర్యలు తీసుకొని పర్మిషన్ వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ హక్కుల పోరాట సంఘం చంద్రయ్య,సిపిఎం జిల్లా నాయకులు బుస్స చంద్రయ్య,బస్వరాజు తదితరులు పాల్గొన్నారు

# బిసిలకు 42% రిజర్వేషన్లపై క్యాబినెట్ నిర్ణయం హర్షించదగ్గ విషయం

- పెద్దేముల్ కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు నర్సిములు



**జనసముద్రం న్యూస్ ప్రతినిధి పెద్దేముల్ (జూలై 12)**

బీసీ లకు 42% రిజర్వేషన్లు ముఖ్యమంత్రివర్యులు ఏ రేవంత్ రెడ్డి కల్పించడంతో పెద్దేముల్ లో మిఠాయిలు పంచి,బాణాస%శీ%చాలు కాల్చి సంబరాలు జరుపుకున్నారు. పెద్దేముల్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యం లో బీసీ లకు 42 % రిజర్వేషన్లను రేవంత్ రెడ్డి కేబినెట్ ఆమోదించడం హర్షణీయం గర్వించదగ్గ విషయం అన్నారు. టిపిసిసి మైనారిటీ డిపార్ట్మెంట్ రాష్ట్ర కన్వీనర్ యం.డి.రియాజ్ మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ఎన్నికల సమయం లో బీసీ లకు జనాభా పరంగా కుల గణన చేసి బీసీ లకు 42% పునరుద్ధరణ కల్పిస్తామని హామీ ఇచ్చారు. అందులో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారములోకి వచ్చాక బీసీ కులగణన చేసి బీసీ లకు 42%రిజర్వేషన్లు కల్పించడం కేబినెట్ లో నిర్ణయం చేయడం హర్షణీయం అని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచ్, మున్సిపల్ చైర్మన్, ఎంపీటీసీలు, జడ్పీటీసీలు పోటీ చేయడానికి అవకాశం కల్పించారని, ఎన్నికల లో బీసీ లకు న్యాయం జరగుతుందని అన్నారు. మాజీ మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు శోభారాణి మట్లాడుతు కాంగ్రెస్ ప్రభుత్వము ఆరు గారెంటిలను ఆమలు చేస్తుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు నల్లా ఎల్లా రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ రేవంత్ రెడ్డి గారి ప్రభుత్వం బీసీ లకు 42% రిజర్వేషన్లు కల్పించడం హర్షణీయం అన్నారు. కాంగ్రెస్ పార్టీ బీసీ అభ్యర్థులను అధికంగా గెలిపించుకోవాలని అన్నారు. మాజీ ఎంపీటీసీ విద్యాసాగర్ మాట్లాడుతు కాంగ్రెస్ ప్రభుత్వము పేదల సంక్షేమానికి కట్టుబడి ఉందని అన్నారు. ఇందిరమ్మ ఇల్లు,రేషన్ కార్డులు,ఉచిత కరెంటు, ఉచిత బస్సుతో పాటు అనేక కార్యక్రమాలు కాంగ్రెస్ పార్టీ చేస్తుందని అన్నారు. అనేక కార్యక్రమాలు రేవంత్ రెడ్డి సర్కార్ చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమములో కోహీర్ రవిశంకర్, మాజీ ఉప సర్పంచ్ గోపాల కృష్ణ, రామునాయక్, గ్రామ కమిటి అధ్యక్షుడు డివై. నర్సింలు, గ్రామకమిటి ప్రధాన కార్యదర్శి యండి. ఫయాజ్ కాంగ్రెస్ నాయకులు రవి నాయక్,కోళ్ళ గోపాల్, బ్యాగరి మల్లేశం, బ్యాగరిమలప్ప, కుమ్మరి సాయిలు, సాయిబాబ, ఆంజనేయులు మోజం తదితరులు పాల్గొన్నారు.

# హుజురాబాద్ బిజెపి ఆధ్వర్యంలో బండి సంజయ్ పుట్టినరోజు వేడుకలు



**జనసముద్రం న్యూస్ జూలై 12**

హుజురాబాదు బిజెపి హుజురాబాద్ పట్టణ అధ్యక్షులు తుర్పాటి రాజు ఆధ్వర్యంలో శుక్రవారం రోజున అంబేద్కర్ చౌరస్తా హుజురాబాద్ లో కేంద్ర హోం శాఖ మంత్రివర్యులు కరీంనగర్ పార్లమెంటు సభ్యుల బండి సంజయ్ కుమార్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. కరీంనగర్ ముద్దుబిడ్డ కార్యకర్త స్థాయి నుంచి కేంద్ర మంత్రి వరకు ఎదిగారు. భారతీయ జనతా పార్టీని కింది స్థాయి వరకు గ్రామ గ్రామాన విస్తరించడంలో బండి సంజయ్ కుమార్ కృషి ఎనలేనిదని కొనియాడారు. కార్యకర్తకు భరోసా కల్పించడంలో బండి సంజయ్ కుమార్ ముందుంటారన్నారు. అటు కేంద్రమంత్రిగా ఇటు కరీంనగర్ పార్లమెంటు సభ్యుడిగా సక్రమంగా బాధ్యతను నిర్వహిస్తూ గొప్ప పేరు సంపాదించుకున్నారన్నారు. బండి సంజయ్ కుమార్ జన్మదినం పురస్కరించుకొని కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని ప్రభుత్వ స్కూల్లో చదువుతున్నటువంటి పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు 20 వేల సైకిళ్లను పంపిణీ చేయడం గొప్ప మనస్తత్వానికి నిదర్శనం అన్నారు. బండి సంజయ్ కుమార్ ని స్ఫూర్తిగా తీసుకొని ప్రతి కార్యకర్త పని చేస్తే కచ్చితంగా రానున్న కాలంలో అధికారంలోకి వస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు తూర్పాటి రాజు, జిల్లా కౌన్సిల్ మెంబర్ రావుల వేణు, జిల్లా కార్యవర్గ సభ్యులు గంగిశెట్టి ప్రభాకర్ ,తూముల శ్రీనివాస్, పట్టణ మాజీ అధ్యక్షులు గంగిశెట్టి రాజు ,సీనియర్ నాయకులు నల్ల సుమన్ ,అంకతి వాసు, నరాల రాజశేఖర్, తిప్ప బత్తిని రాజు ,పుల్లూరి శ్రీకాంత్, యాళ్ల సంజీవరెడ్డి, పోతుల సంజీవ్, ములుగురి నాగరాజు, శక్తి కేంద్ర ఇంచార్జ్ కొలీపాక వెంకటేష్, డోరి ఐలయ్య, బూత్ అధ్యక్షులు తాళ్లపల్లి దేవేంద్ర ,సరిత, క్యాస వెంకటేష్ ,డి అశోక్ ,గుడిపాటి కొండల్ రెడ్డి ,మునిగంటి నాగరాజు, రాపాక రాజు, గంధం సంతోష్ ,పర్థం రాము ,విజయ్, తూర్పాటి సునీల్ ,పర్థం అనిల్, భూతం సాయిరాం నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగులకు ఉపాది, పునరావాస పథకానికి ధరఖాస్తుల ఆహ్వానం

**మహబూబాబాద్, జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ జూలై.12**

మహబూబాబాద్, జిల్లా లో రాష్ట్ర ప్రభుత్వం వికలాంగులు, వయో వృద్ధుల శాఖ, హైదరాబాద్ వారి ఆదేశాల మేరకు ప్రవేశపెట్టిన దివ్యాంగులకు ఉపాది, పునరావాస పథకం కొరకు ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా సంక్షేమ శాఖ అధికారిని కె. శిరీష నేడు ఒక ప్రకటనలో తెలిపారు. వికలాంగులు మరియు వయో వృద్ధుల కోసం వ్యవసాయ, దాని అనుబంధ పరిశ్రమలు, సేవ రంగ వ్యాపారాలలో దివ్యాంగులు జీవనోపాది పొందాలనే ఉద్దేశంతో ఈ పథకాన్ని అమలు చేస్తున్నట్లు జిల్లా సంక్షేమ శాఖ అధికారి పేర్కొన్నారు. కావున జిల్లా సంక్షేమ శాఖ అధికారిని, మహబూబాబాద్ కార్యాలయంలో దివ్యాంగులకు ఉపాధి, పునరావాస పథకానికి సంబందించిన 22 యూనిట్ల కోసం రూ. 12,30,000/- మంజూరు అయినట్లు తెలిపారు. గత 5 సం. రాల నుండి ప్రభుత్వం ద్వారా ఎలాంటి రుణం పొందని వారు సదరం మెడికల్ సర్టిఫికెట్, ఆధార్ కార్డు, కుల దృవీకరణ, రేషన్ కార్డు, ఆదాయం, విద్యార్హత సర్టిఫికెట్లతో ఆన్ లైన్ ద్వారా తేది:14.07.2025 నుండి 31.07.2025 వరకు www.tsobmms.cgg.gov.in వెబ్ సైట్ లో మాత్రమే ధరఖాస్తులు స్వీకరించబడునని ఈ సందర్భంగా ఆమె పేర్కొన్నారు.

# బీసీ రిజర్వేషన్లు అమలు కోసం ఆర్డినెన్స్ తీసుకురావడం హర్షణీయం

- బీసీ రిజర్వేషన్లపై క్యాబినెట్ నిర్ణయం హర్షణీయం బీసీ సంఘం జాతీయ కార్యవర్గ సభ్యులు కందుకూరి రాజ్ కుమార్



**జనసముద్రం న్యూస్ ప్రతినిధి తాండూరు (జూలై 12)**

బీసీ సంఘం తాండూర్ కార్యవర్గ సమావేశంలో జాతీయ బీసీ కార్యవర్గ సభ్యులు కందుకూరి రాజ్ కుమార్ మట్లాడుతు బీసీ రిజర్వేషన్ కోసం ఆర్డినెన్స్ తీసుకురవడం హర్శించదగ్గ విషయం అన్నారు. ఇది ఆర్ కృష్ణయ్య పోరాటం బీసీ ల సమిష్టి విజయంగా అభివర్ణించారు. చట్టపరమైన ఇబ్బందులు లేకుండా చూడాల్సిన భాద్యత ప్రభుత్వానిదే అని అన్నారు. విద్యా,ఉద్యోగ కాంట్రాక్ట్ ఉద్యోగులకు 42%రిజర్వేషన్ లు కల్పించాలని అన్నారు. కామారెడ్డి డిక్లరేషన్ పూర్తిగ అమలు చేయాలన్నారు. ఈ సమావేశంలో బిసి రాష్ట్ర కార్యదర్శి సయ్యద్ సుకుర్ బిసి మహిళా జిల్లా అధ్యక్షురాలు మధులత శ్రీనివాస్ చారి,బిసి మహిళా నియోజకవర్గ అధ్యక్షురాలు అనిత,ఉపాధ్యక్షురాలు విజయలక్ష్మి,కార్యదర్శి జగదీశ్వరి,జిల్లా నాయకులు గడ్డం వెంకటేష్,నాయి బ్రాహ్మణ సమాజ అధ్యక్షులు పరమేష్ ముదిరాజ్,సంఘం యువజన కార్యదర్శి రాము, ముదిరాజ్ ఆర్య కటిక సమాజ్ నాయకులు సురేష్ స్వేరోస్, అధ్యక్షులు శివ,సోషల్ మీడియా ఇన్చార్జ్ బసవరాజ్, బిసి యువ నాయకులు దుబాయ్ వెంకట్,నరసింహ, పాండు గౌడ్,రమేష్,సయ్యద్ శ్రీశైలం,బాలు,సోమేష్ కిషోర్, వివేక్,జాంగిర్ తదితరులు పాల్గొన్నారు.

# మునుగోడు లో ఘనంగా యూత్ కాంగ్రెస్ నాయకుడు డాక్టర్ సయ్యద్ బాసిత్ సద్దాం జన్మదిన వేడుకలు: పాఠశాల విద్యార్థులకు షూస్ పంపిణీ



**జన సముద్రం న్యూస్ జూలై 12 నల్గొండ జిల్లా. మునుగోడు**

మునుగోడు యూత్ కాంగ్రెస్ నాయకుడు డాక్టర్.సయ్యద్ బాసిత్ సద్దాం తన జన్మదిన వేడుకలను సామాజిక సేవతో ఘనంగా జరుపుకున్నారు ఈ సందర్భంగా స్థానిక పాఠశాల విద్యార్థులకు. ఫ్రూట్స్. మరియు (షూస )పంపిణీ చేసి విద్యార్థుల ముఖాల్లో చీరస్థాయిగా నవ్వులు నింపారు సమాజసేవ పట్ల తన నిబద్ధతను చాటిన బాసిత్ యువతకు స్ఫూర్తిగా నిలిచారు ఈ కార్యక్రమంలో. నాంపల్లి మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సయ్యద్ గఫ్ఫార్ స్థానిక నాయకులు విద్యార్థులు మరియు సిబ్బంది పాల్గొన్నారు

# సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన బీబీనగర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు



**యాదాద్రి భువనగిరి జిల్లా (జులై.12) జనసముద్రం న్యూస్**

బీబీనగర్ పట్టణ కేంద్రంలో పోచంపల్లి చౌరస్తాలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన బీబీనగర్ మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు. గురువారం రోజున తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కేటాయించాలని,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం,ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నేతృత్వంలోని క్యాబినెట్ నిర్ణయించడంతో పాటు,చట్ట సవరణ చేసిన సందర్భంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి,టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కి,రాష్ట్ర మంత్రివర్గానికి,భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డికి,భువనగిరి ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియచేసి వారి చిత్రపటానికి పాలాభిషేకం చేసి మిఠాయి పంపిణి చేసి సంబరాలు జరుపుకోవటం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి,జిల్లా నాయకులు పొట్టోల శ్యామ్ గౌడ్,మండల పార్టీ అధ్యక్షులు సురకంటి సత్తిరెడ్డి,మాజీ ఎంపీటీసీలు గోలి నరేందర్,పంజాల వెంకటేష్ గౌడ్,పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పంజాల పెంటయ్య గౌడ్,పిఎసిఎస్ వైస్ చైర్మన్ గడ్డం బాలకృష్ణ గౌడ్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ దేవి సింగ్,మాజీ మండల కో ఆప్షన్ సభ్యులు ఎండి అక్బర్,కాంగ్రెస్ సీనియర్ నాయకులు టంటం జహంగీర్,రమేష్ గౌడ్,యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు కొలను నిఖిల్ రెడ్డి,అసెంబ్లీ జనరల్ సెక్రెటరీ సోమ శివ కుమార్,పట్టణ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఉప్పలంచి శ్రీకాంత్,మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# గురుకుల్ పూర్వవైభవంలో భాగంగా ఉత్తరాల ఉద్యమం

**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (జులై.12) జనసముద్రం న్యూస్**

ఘట్కేసర్ గురుకుల్ పూర్వ వైభవంలో భాగంగా ఉత్తరాల ఉద్యమం ప్రారంభించిన ఘట్కేసర్ అభివృద్ధి ప్రదాత మాజీ సర్పంచ్ అబ్బసాని యాదగిరి యాదవ్ ఆధ్వర్యంలో ఉత్తరాల ఉద్యమంలో భాగంగా శుక్రవారం రోజున ఘట్కేసర్ మున్సిపాలిటీ కొండాపూర్ లో ప్రతి రోజు ఉత్తరలాను పోస్ట్ కార్డు ద్వారా గురుకుల్ చరిత్రను వివరిస్తూ,గురుకులు ఆస్తులను కాపాడాలి,అలాగే గురుకుల్ పాఠశాల,కళాశాలను అభివృద్ధి చేయాలని తెలంగాణా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి,శుక్రవారం రోజున 102 వ రోజు ఉత్తరాలను పోస్ట్ ద్వారా పంపించడం జరిగింది.





# అంబేద్కర్ విగ్రహానికి ఘనంగా నివాళు లర్పించిన సంపత్ కుమార్ బిర్లా ఐలయ్య

- 42 బీసీలకు రిజర్వేషన్ రాష్ట్ర క్యాబినెట్ మంత్రులు సీఎంకు
- కాలాభిషేకం . ఉమ్మడి జిల్లా ఇంచార్జ్ ఎస్ ఏ సంపత్ కుమార్ బీర్ల ఐలయ్య..

**జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా**
స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లను బీసీలకు కేటాయిస్తూ రాష్ట్ర క్యాబినెట్ తీసుకున్న నిర్ణయం పై హర్షం వ్యక్తం చేస్తూ ఈరోజు యువజన కాంగ్రెస్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు ఏ సంజీవరెడ్డి యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మంగ ప్రవీణ్ ఆధ్వర్యంలో భువనగిరి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ఆ సంబరాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి



ముఖ్య అతిథులుగా ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు శ్రీ బీర్ల ఐలయ్య , ఏఐసీసీ కార్యదర్శి ఉమ్మడి నల్లగొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఎస్ఏ సంపత్ కుమార్ విచ్చేసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించి బాణాసంచా కాల్చి రాష్ట్ర ప్రభుత్వ పెద్దల చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించి స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు జరుపుకోవడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ క్యాబినెట్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కేటాయించడానికి తీర్మానం చేస్తూ ప్రత్యేక ఆర్డినెన్స్ ద్వారా అమలుకు ప్రక్రియ ప్రారంభించడం చారిత్రాత్మక నిర్ణయం అని పిసిసి అధ్యక్షులు శ్రీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ గారి పిలుపుమేరకు ఈరోజు రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సంబరాలు నిర్వహిస్తున్నారని బీసీలను మిగతా రాజకీయ పార్టీలు అన్నీ వాడుకొని వదిలేసాయని కాంగ్రెస్ పార్టీ మాత్రమే సామాజిక న్యాయానికి కట్టుబడి నిర్ణయం తీసుకున్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షుడు అండం సంజీవరెడ్డి, పిసిసి ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరావు ,మార్కెట్ చైర్మన్, పాల సంఘం చైర్మన్ మధుసూదన్ రెడ్డి జనగం ఉపేందర్ రెడ్డి, మహిళ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు నీలం పద్మ మహిళ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పావని రెడ్డి పట్టణ అధ్యక్షుడు కూర వెంకటేష్ పిట్టల బాలారాజు, వడిగే ల ప్రదీప్ , సామల రవీందర్ మరికొక్కల శ్రీనివాస్, మహేష్ సరిపంగా చందు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అమ్మ పేరుతో ఒక మొక్క నాటుదాం

- వన ప్రేమి డాక్టర్ పులు సం సాంబయ్య

**జన సముద్రం న్యూస్ కొత్తగూడ( జులై 12 2025)**
అమ్మ పేరుతో ఒక మొక్క నాటుదామంటూ భారత ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ పిలుపునిచ్చిన "ఏక్ పేడ్ మాకే నామ్ "అనే ప్రత్యేక ప్రచారం లో భాగంగా ఈ రోజు ఓటాయి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో "ఏక్ పేడ్ మాకే నామ్"కార్యక్రమాన్ని ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మరియు గంగారం మండల విద్యాశాఖధికారిని రమాదేవి అలాగే



కొత్తగూడ మండల విద్యాశాఖధికారి గుమ్మడి లక్ష్మీనారాయణ పిల్లలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆ పాఠశాల ఆంగ్ల ఉపాధ్యాయులు వన ప్రేమి డాక్టర్ పులుసం సాంబయ్య మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం విద్యార్థులు మరియు ప్రజలందరు కలిసి చెట్లు పెంచేలా ప్రోత్సాహించేందుకు "అమ్మ పేరుతో ఒక మొక్కను నాటలని "చెట్లు పెంచుతే క్షేమం –చెట్లు నరికితే క్షామం కావున వాతావరణ మార్పులను ఎదుర్కోవడానికి,మన పరిసరాలను పచ్చగా మార్చడానికి, భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన ఆక్సిజన్ అందించడానికి ఈ చిన్న చర్య దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పాఠశాల స్టాఫ్ మెంబర్స్ అజ్మీరా కోటేశ్వర్, భూక్యా దశరథ్ కుమార్, ఇస్లావత్ రాజు, భూక్యా రమేష్, ధనసరి సుధాకర్, రావుల రమ, పినబోయిన శ్యామల, సీఆర్పీ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# కల్తీకల్లు తాగి మరణించిన వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే ఆర్కే పూడి గాంధీ

**జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి జులై 12**
కూకట్పల్లి ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని సాయి చరణ్ కాలనీలో కల్తీ కల్లు తాగి మరణించిన వారి ఇంటి వద్ద కు వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన పి ఎ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ .ఈ సందర్భంగా పి ఎ సి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ కల్తీ కల్లు తాగి మరణించడం చాలా బాధాకరమైన విషయం అని, బాధాతప్త హృదయం తో తీవ్ర సంతాపం వ్యక్తం చేస్తున్నాను అని పి ఏ సి చైర్మన్ గాంధీ తెలియచేసారు. బాధిత కుటుంబాలను అన్ని విధాలుగా ప్రభుత్వం ఆదుకుంటుంది అని,రాజకీయ నాయకులు ఎవరైనా బాధిత కుటుంబాలకు అండగా నిలవాలి తప్ప రాజకీయాలు చేయొద్దు అని,వారికి బాసటగా నిలవాలని చేయుతనదించాలని ,కల్తీ కళ్ళు ఘటనలో రాందేవ్ రావ్ ఆసుపత్రిలో చేరిన వారందరినీ మెరుగైన వైద్యం కోసం నిమ్స్ మరియు గాంధీ ఆసుపత్రులకు తరలించాము అని పి ఏ సి చైర్మన్ గాంధీ తెలియచేసారు.అధికారులతో మాట్లాడి ఎప్పటికప్పుడు బాధితుల ఆరోగ్య పరిస్థితి



వివరాలను సేకరిస్తున్నాము అని, కల్తీ కల్లు తాగి మృతి చెందిన కుటుంబాలకు కారణమైన అటువంటి కల్లు దుకాణలను సీజ్ చేయించాము అని, ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటుంది అని, మళ్లీ కాలనీల మధ్య కల్లు దుకాణాలు ఓపెన్ చేస్తే వాళ్లతో రాళ్లతో కొట్టి చంపిన తప్పులేదు అని, పేద ప్రజల జీవితాలతో ఆడుకునేవారిని ఎంతటి వారైనా ఉపేక్షించే ప్రసక్తే లేదు అని టి ఏ సి చైర్మన్ గాంధీ తెలియచేసారు. ప్రజల జీవితాలతో చెలగాటం ఆడుతూ కల్తీ వ్యాపారాలు చేసే ఎవరికైనా కఠిన చర్యలు తీసుకోవాలి అని,ఎక్సైజ్ అధికారులు, ఆరోగ్యశాఖ మంత్రి, ప్రభుత్వాధికారులతో ఎప్పటికప్పుడు మాట్లాడుతూ బాధితులకు మెరుగైన వైద్యం అందే విధంగా కృషి చేస్తున్నాం అని, బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం కోసం ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి తో చర్చించి బాధితులకు అండగా నిలిచే విధంగా కృషి చేస్తానని పి ఏ సి చైర్మన్ గాంధీ తెలియచేసారు. కల్తీ కల్లు ఘటన జరగడం చాలా బాధాకరం అని , ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడే వారు ఎంతటి వారైన కఠిన చర్యలు తీసుకుంటామని, ఘటన పై పూర్తి స్థాయిలో దర్యాప్తు చేయాలని అధికారులను ఆదేశిస్తున్నాను అని పి ఎ సి చైర్మన్ గాంధీ అన్నారు. బాధితులకు మెరుగైన వైద్యం ప్రభుత్వం తరపున అందిస్తామని, అన్ని విధాలుగా అండగా ఉంటానాని, ఎవరు అధైర్య పడకూడదని ,ఇలాంటి ఘటనలు మళ్ళీ పునరావృతం కాకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని, అధికారులు అలసత్వం వీడి ఎప్పటికప్పుడు తనిఖీలు చేపట్టాలని,పేద ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడే వారి పై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులకు పి ఏ సి చైర్మన్ గాంధీ తెలియచేసారు. ఈ కార్యక్రమంలో నాయకులు దొడ్ల రామ కృష్ణ గౌడ్, పోతుల రాజేందర్, కాశినాథ్ యాదవ్, జోగిపేట్ భాస్కర్, బోయ కిషన్, వెంకట్ నాయక్, లింగం, దర్శన్, సత్యనారాయణ, పద్మారావు,లక్ష్మీ, శివ మరియు తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు: కాంగ్రెస్ హస్తం బీసీల నేస్తం.ఎమ్మెల్యే బాలు నాయక్

**జనసముద్రం న్యూస్ జూలై 12 నల్గొండ జిల్లా.దేవరకొండ**
స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు పంచాయతీరాజ్ చట్టాన్ని సవరించి ఆర్డినెన్స్ తేనున్న ప్రభుత్వం.కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌కు కట్టుబడి హామీ అమలు మండలం, జిల్లా, రాష్ట్రం యూనిట్లుగా బీసీలకు రిజర్వేషన్లు. అనంతరం చింతపల్లి: మండలంలోని తీదేడు గ్రామ జిల్లా పరిషత్ హై స్కూల్ లో నూతనంగా ఏర్పాటు చేసిన ఆర్ ఓ వాటర్ ప్లాంట్ ను ప్రారంభించి, గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన సీసి కెమెరాలనుప్రారంభించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ఆర్ ఓ వాటర్ ప్లాంట్ ను పాఠశాల విద్యార్థులు,గ్రామ ప్రజలు అందరూ సద్వినియోగం చేసుకోవాలి తెలిపారు. పాఠశాల ఆవరణలో వనమహోత్సవ కార్యక్రమంలో







భాగంగా ప్రజా ప్రతినిధులు,అధికారులతో కలిసి మొక్కలు నాటారు. తీదేడు గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసిన గ్రీన్ కో కంపెనీ వాళ్లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం: ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులకు భూమి పూజ చేయడం జరిగింది. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లు వారి కుటుంబానికి ఆదుకుంటాం అని తెలిపారు. అనంతర :చింతపల్లి మండలంలోని గొల్లపల్లి గ్రామానికి చెందిన కున్న అజయ్ గారు విద్యుత్ షాక్ తో మరణించిన విషయం తెలుసుకొని నేడు దేవరకొండ ఏరియా ఆసుపత్రికి చేరుకొని అజయ్ గారి భౌతిక కాయానికి నివాళి అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, మాజీ జడ్పీటీసీలు, మాజీ ఎంపీపీలు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ కో ఆప్షన్ సభ్యులు, ఎన్ఎస్ యుఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి మోత్కుపల్లికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన టిజెయు అధ్యక్షులు షానూర్ బాబా



**యాదాద్రి భువనగిరి జిల్లా (జులై.12) జనసముద్రం న్యూస్ యాదగిరిగుట్ట:-**
మాజీ మంత్రి ప్రజానేత,మోత్కుపల్లి నర్సింహులు జన్మదిన వేడుకలు సన్నిధి హెూటల్ లో ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకల్లో తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా పాల్గొని మోత్కుపల్లి నరసింహులుకు శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.వారు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ లు భాను,బురాన్,నర్సింహా,నబి తదితరులు పాల్గొన్నారు.

# బోనాల పండుగకు భారీగా నిధులు మంజూరు..

- ఉప్పల్ లో బోనాల పండుగకు చెక్కులు పంపిణీ చేసిన కార్పొరేటర్ రజితపరమేశ్వర్ రెడ్డి



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా జూలై 11, జనసముద్రం దినపత్రిక, ఉప్పల్ ఇంచార్జ్:-**
బోనాలు చేసే ప్రతి ఆలయం వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని అధికారులకు కార్పొరేటర్ రజితపరమేశ్వర్ రెడ్డి సూచించారు.ఈ సందర్భంగా ఉప్పల్ డివిజన్ లోని ఉప్పల్ పోచమ్మ దేవాలయం, బంగారు మైసమ్మ దేవాలయం న్యూ శాంతి నగర్, ఉప్పల్ ఈదమ్మ దేవాలయం, పోచమ్మ దేవాలయం పద్మావతి కాలనీ, ఉప్పలమ్మ దేవాలయం గాంధీ నగర్, నల్లపోచమ్మ దేవాలయం గాంధీ నగర్, పోచమ్మ దేవాలయం మల్ల బస్తీ భారత్ నగర్, ఎల్లమ్మ దేవాలయం ఉప్పల్ హిల్స్, ఇష్ట ఐశ్వర్య ఉప్పలమ్మ తల్లి దేవాలయం ఉప్పల్ మెయిన్ రోడ్, బోపాన్ చెరువు కట్ట మైసమ్మ దేవాలయం ఉప్పల్ బగాయత్, బంగారు మైసమ్మ తల్లి శ్రీనగర్ కాలనీ, భూలక్ష్మి దేవాలయం న్యూ భారత్ నగర్, బంగారు మైసమ్మ దేవాలయం కావేరి నగర్, శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయం ఉప్పల్ వెజిటేబుల్ మార్కెట్, తదితర ఆలయాల నిర్వాహకులకు వార్డు కార్యక్రమంలో చెక్కుల పంపిణీ చేసి మాట్లాడారు. ఇంకా చెక్కులు రాని ఆలయ నిర్వాహకుల వివరాలను తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ దృష్టికి తీసుకెళ్లి చెక్కులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో బకారం లక్ష్మణ్ గారు,బీకుమల్లా అంజయ్య గుప్తా,ఈగ ఆంజనేయులు,మందుములజగన్ రెడ్డి,తుమ్మల దేవి రెడ్డి,సల్లా ప్రభాకర్ రెడ్డి,గండు భాస్కర్ రెడ్డి,గుమిడెల్లి నర్సింగ్ రావు,శ్రీనివాస్ రెడ్డి,ప్రశాంత్ రెడ్డి,తుమ్మల దేవేందర్ రెడ్డి,చంద్రశేఖర్ రెడ్డి,మోహన్ నాయక్,తదితరులు పాల్గొన్నారు

# ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలో వన మహోత్సవ కార్యక్రమం

- ముఖ్యఅతిథిగా హాజరైన మున్సిపల్ కమిషనర్ పి.రాజేష్





**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (జులై.12) జనసముద్రం న్యూస్**
ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలో శుక్రవారం రోజున వందరోజుల కార్యక్రమంలో భాగంగా వన మహోత్సవం కార్యక్రమం మరియు ఈడబ్ల్యూఎస్ సర్కిల్ లో దోమల నివారణకు ఏ విదమైన జాగ్రత్త తీసుకోవాలి,అని తెలియజేసే కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఘట్కేసర్ మున్సిపల్ కమిషనర్ పి.రాజేష్ హాజరయ్యారు.మున్సిపల్ కమిషనర్ పి రాజేష్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ చెట్లు నాటి,చెట్లు పెద్దగా పెరిగే వరకు సంరక్షించుకోవాలని తెలిపారు.చెట్ల పెంపకం ద్వారా గాలి,నీరు శుభ్రపడతాయి.ఉష్ణోగ్రత తగ్గిస్తుంది. నేల కోతను తగ్గిస్తుంది. వన్యప్రాణులకు ఆవాసం కల్పిస్తుందని తెలిపారు. అదేవిధంగా వర్షాకాలం వచ్చినందున దోమలు తీవ్రత ఎక్కువ అయ్యే ప్రమాదం ఉంది.కనుక వాటి నుండి జాగ్రత్త పడాలంటే ఇంటి పరిసర ప్రాంతాల్లో పరిశుభ్రంగా ఉంచుకోవాలి.అదేవిధంగా పాత టైర్లలో,బకెట్లలో నీటి నిల్వ ఉండకుండా చూసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంస్కృతి ఇంజనీరింగ్ కాలేజ్ విద్యార్థులు,మేనేజర్ వేణుగోపాల్,ఏఈ రాకేష్,వార్డు ఆఫీసర్లు,బిల్ కలెక్టర్లు మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# 11వ వార్డులో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమి పూజ



**కోరుట్ల నియోజకవర్గం,(జూలై.12)(జనసముద్రం న్యూస్ ):**
మెట్‌పల్లి పట్టణంలోని వెంకట్రావుపేట పరిధిలో తెలంగాణ ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇల్లు మాజీ సర్పంచ్ టిపిసిసి నాయకులు కొమ్మిరెడ్డి లింగారెడ్డి భూమి పూజ చేసి ఇంటి నిర్మాణాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా లబ్ధిదారులతో మాట్లాడుతూ నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేయాలని దశలవారీగా ప్రభుత్వం ఐదు లక్షల రూపాయల నగదును అందజేస్తుందని లబ్ధిదారులకు వివరించారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారి ప్రేమలత కాంగ్రెస్ నాయకులు పాషా కురేసిఏషాల రాజశేఖర్ రెడ్డి కడెం హైమ తదితరులు పాల్గొన్నారు

# బిజెపి నాయకుడు కర్కడాకయ్య ను పరామర్శించిన వడ్డేపల్లి రాజేశ్వరరావు



**జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి జులై 12**
కూకట్పల్లి మూసాపేట్ డివిజన్ సీనియర్ బిజెపి నాయకుడు కర్క డాకయ్య గురువారం రాత్రి అస్వస్థతకు గురై చికిత్స నిమిత్తం ఒమిని హాస్పిటల్ నందు చేరడం జరిగింది. స్థానిక నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు ఒమిని హాస్పిటల్ ను సందర్శించి డాక్కయ్య ని పరామర్శించి ఆరోగ్య పరిస్థితి గురించి తెలుసుకున్నారు, అనంతరం వైద్యులను అడిగి ప్రస్తుత ఆరోగ్యపరిస్థితి గురించి విషయాలు తెలుసుకొని వారికి మెరుగైన వైద్యం అందించి త్వరగా కోలుకునే విధంగా చూడాలనీ వైద్యులకు సూచించారు.

## విద్యార్థులు లేరని సాకుతో సేంద్రీయ వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాల తరలించడం సరికాదు

జనసముద్రం న్యూస్,జూలై 12

సీలేరు అల్లూరి సీతారామరాజు జిల్లా. ఈ గిరిజన ప్రాంతం చింతపల్లి ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానానికి అనుబంధంగా కొనసాగుతున్న సేంద్రీయ వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాలను విద్యార్థులు ఎక్కువ సంఖ్యలో జాయిన్ అవటం లేదనే సాకుతో సేంద్రీయ వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాలను ఆచార్య ఎన్. జి. రంగా వ్యవసాయ విశ్వ విద్యాలయం వారు రద్దు చేయడం సరికాదని అల్లూరి సీతారామరాజు జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి కారేశ్రీనువాసు అన్నారు స్థానిక పత్రికా విలేకరులతో మాట్లాడుతూ
అన్ని రంగాలలో వెనుకబడిన ఈ ప్రాంతంలో ఉన్న ఈ ఒక్క సేంద్రీయ వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాలను రద్దు చేయడం సరికాదని,
ఈ నిర్ణయాన్ని ఆచార్య ఎన్. జి. రంగా వ్యవసాయ విశ్వ విద్యాలయం వారు పునరాలోచించుకొని



చింతపల్లిలోనే సేంద్రీయ వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాలను కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు ఎన్నో ఏళ్ళుగా గత ప్రభుత్వాలు ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలని లక్ష్యంతో ఇటువంటి సంస్థలు స్థాపిస్తే ఇప్పుడున్నటువంటి ప్రభుత్వ అధికారులు రకరకాల సాకులతో ఉన్న వాటిని తరలిస్తామనడం సరికాదని అన్నారు ఇప్పుడిప్పుడే అభివృద్ధి చెందుతున్న ఇలాంటి ప్రాంతంలో ఉన్న ప్రభుత్వసంస్థలనుఒకటిఒకటి తరలించకొనిపోవడం సరికాదని అన్నారు.

ఇటీవల అల్లూరి సీతారామరాజు జిల్లాను జిల్లా కలెక్టర్ సేంద్రీయ వ్యవసాయ సాగు జిల్లాగా ప్రకటించిన నేపథ్యంలో చింతపల్లిలో సేంద్రీయ వ్యసాయపాలిటెక్నిక్కళాశాలకొనసాగిస్తేవ్యవసాయ దారులకు ఎంతో ఉపయోగకారంగా ఉంటుందని కావున జిల్లా పరిపాలన అధికారులు ఆచార్య ఎన్. జి.రంగా వ్యవసాయ విశ్వ విద్యాలయం అధికారులు మరియు రాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడి చింతపల్లిలో సేంద్రీయవ్యసాయ పాలిటెక్నిక్ కళాశాల కొనసాగేలా చర్యలు తీసుకోవాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

## భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 23వ జిల్లా మహాసభలను జయప్రదం చేయండి...

### సిపిఐ జిల్లా మహాసభల కరపత్రాలను ఆవిష్కరించిన మండల కార్యదర్శి పోలేపల్లి ఉదయ్ కుమార్..

దామరచర్ల మండలం.
జులై 12.(జనసముద్రం న్యూస్):

భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ నల్లగొండ జిల్లా 23వ జిల్లా మహాసభల కరపత్రాలను మండల కేంద్రంలోని కార్మికుల అడ్డా వద్ద సహాయ కార్యదర్శి ధనావత్ శాంతి మరియు సీనియర్ నాయకులు జమ్ముల కోటయ్య ఆధ్వర్యంలో మండల కార్యదర్శి పోలేపల్లి ఉదయ్ కుమార్ పాల్గొని ఆవిష్కరించారు,ఇట్టి సందర్భంగా సిపిఐ పార్టీ మండల కార్యదర్శి పోలేపల్లి ఉదయ్ కుమార్ మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ నల్లగొండ జిల్లా 23వ మహాసభను దేవరకొండ పట్టణంలో జులై 15వ తారీకున జరగనుందని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 1925 డిసెంబర్ 26వ తేదీన భారతదేశంలో ఆవిర్భవించి ఈ సంవత్సరం 2025లో 100వ సంవత్సరంలోకి ప్రవేశించి శతజయంతి ఉత్సవాలు భారతదేశ వ్యాప్తంగా ఘనంగా జరుపుకుంటున్నామని అన్నారు,అలాగే దేశస్వతంత్రపోరాటంలోనుబ్రిటిష్సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా సాగించిన పోరాటాలు అనేక నిర్బంధాలు పార్టీ నిషేధాన్ని ఎదుర్కొందని గుర్తు



చేశారు,నాటి నుండి నేటి వరకు ప్రజా సమస్యల పరిష్కారం కోసం దేశ ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం నిరంతరం రాజి లేని సమరశీల పోరాటాలు సిపిఐ నిర్వహిస్తుందని పేర్కొన్నారు,సహాయ కార్యదర్శి ధనావత్ శాంతి మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆనాడు దేశ స్వతంత్రం సాధించడంలో అగ్రభాగాన నిలిచిందని సిపిఐ స్వతంత్ర అనంతరం భూసంస్కరణ నిర్వహించే దేశానికి స్వతంత్రం సాధించడంలో అగ్ర భాగంగా ఉన్నదని స్వాతంత్రం అనంతరం సీపీఐ భూసంస్కరణ అమలు కోసం దేశవ్యాప్తంగాపెద్దఎత్తునఉద్యమాలు నిర్వహించిందని అన్నారు,

సీనియర్ పార్టీ నాయకులు జమ్ముల కోటయ్య మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో 4500 మంది అమరులైనారని ఆనాడు భూమి కోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం అనేక పోరాటాలు చేసిన చరిత్ర భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐకు ఉందన్నారు,ఆనాడు దున్నేవాడికి భూమి కావాలని నినాదంతో పది లక్షల ఎకరాలు పంచిన ఘన చరిత్ర సిపిఐ పార్టీకి మాత్రమే ఉందని గుర్తు చేశారు,కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక రైతు వ్యతిరేక చట్టాల మీద భారత కమ్యూనిస్టు పార్టీ ప్రత్యేక పోరాటాలు నిర్వహించేందుకు సంసిద్ధం కాబోతుందని తెలిపారు,నిత్యవసర దరలు పెంచి పేదవారికి పోషకాహారం అందకుండా చేయడమే కేంద్ర ప్రభుత్వ వైఖరి అని కచ్చితంగా బిజెపి మొండి వైఖరిని ఎండగడతామని హెచ్చరించారు.ఇట్టి కార్యక్రమంలో సిపిఐ సహాయ కార్యదర్శి ధనావత్ శాంతి,సీనియర్నాయకులుజమ్ములకోటయ్య,పేరుపొంగులక్ష్మయ్య,సుద్దబోయినరాములు,రమేష్, రవినాయక్,దస్రు,పాస్య,లింగ,సైదులు,సూరయ్య, మంగయ్య,రామయ్య తదితరులు పాల్గొన్నారు.

## డయల్ యువర్ డిఎం కార్యక్రమం విజయవంతం

### మొత్తం 33 మంది ఈ ప్రోగ్రాం లో పాల్గొన్నారు : డిఎం బత్తుల వీరాస్వామి

జనసముద్రంన్యూస్, మాచర్ల, జూలై 12 :

పల్నాడు జిల్లా మాచర్ల ఆర్టీసీ డిపో పరిధిలో శుక్రవారం డయల్ యువర్ డిఎం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మాచర్ల ఆర్టీసీ డిపో మేనేజర్ బత్తుల వీరాస్వామి పాల్గొని ప్రయాణీకులు అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇచ్చారు. వాటిలో.. మాచర్ల నుండి కర్నూలు కి గతంలో ఉన్న బస్ సర్వీసు కొన్ని అనివార్య కారణాల వల్ల రద్దు చేయటం జరిగింది. తిరిగి ఆ బస్ సర్వీసు ను పునరుద్ధరించాలనిమాచర్ల,రెంటచింతల,యర్రగొండ పాలెం, బోదిలవీడు, గురజాల, రెంటచింతల, దాచేపల్లి, నాగులవరం, నందికొట్కూరు నుండి ఫోన్ చేసి ప్రయాణీకులు అడగటం జరిగిందని, ఎక్కువగా యర్రగొండపాలెంనుండిఅధికసంఖ్యలోప్రయాణీకులు ఈ డయల్ యువర్ డిఎం కార్యక్రమం లో



పాల్గొని కర్నూలు బస్ పునరుద్ధరించవలసిందిగా అడగటంజరిగిందని,దానికిడిఎం సమాధానమిస్తూ.. విషయం పై అధికారులకు నివేదించి తగు చర్యలు తీసుకుంటామని చెప్పారు. అలాగే మాచర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి స్వగ్రామమైన వెల్దుర్తి మీదుగా శిరిగిరిపాడు నుండి నర్సరావుపేట వరకు తిరుగుతున్న ఆర్డినరీ బస్ సర్వీసు గత కొన్ని రోజుల నుండి వారంలో 4రోజులు వస్తే 3రోజులు రావటం లేదని ప్రతి రోజూ వచ్చేలా చూడగలరని పల్నాడు జిల్లా వెల్దుర్తి మండలం లోని యర్రబాలెం గ్రామానికి చెందిన (బాలబోయిన) బి.నారయ్య అనే ప్రయాణీకుడు డయల్ యువర్ డిఎం ప్రోగ్రాం లో అడగగా పై అధికారులను సంప్రదించి ఇక నుండి ప్రతిరోజు బస్ క్రమం తప్పకుండా వచ్చేలా చూస్తానని డిఎం బత్తుల వీరాస్వామి చెప్పటం జరిగింది. ఈ డయల్ యువర్ డిఎం ప్రోగ్రాం లో మొత్తం 33 మంది పాల్గొనగా 31మంది మాచర్ల టు కర్నూలు బస్ సర్వీసుపునరుద్ధరించవల్సిందిగాకోరటం గమనార్హం.

## వినియోగదారులకు నాణ్యమైన పాలు ,పెరుగు అందజేసి వ్యాపారంలో మంచి లాభాలు గడించాలి

లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ జులై 12

లక్కడిపల్లి టౌన్ ప్రాంతంలో మదర్ డే పాల కేంద్రం ప్రారంభోత్సవ కార్యక్రమంలో వైయస్సార్సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి మాజీ ఎమ్మెల్యే రెడ్డప్ప గారి రమేష్ కుమార్ రెడ్డి .., అన్నమయ్య జిల్లా ఎంపీపీల సంఘం అధ్యక్షులు మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి .లక్కిరెడ్డిపల్లి మండలం.. వినియోగదారులకు నాణ్యమైన , పాలు పెరుగు అందజేసి వ్యాపార రంగంలో మంచి లాభాలు గడించాలని వైఎస్ఆర్సిపి రాష్ట్ర అధికార ప్రతినిధి, హిందూపురం పార్లమెంట్ పరిశీలకులు, మాజీ ఎమ్మెల్యే రెడ్డప్ప గారి రమేష్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని ఓల్డ్ స్టేట్ బ్యాంక్ సమీపంలో వైఎస్ఆర్సిపి నాయకులు మూగి శ్రీరాములు ఏర్పాటు చేసుకున్న నూతన మదర్ డే పాల కేంద్రాన్ని అన్నమయ్య జిల్లా ఎంపీపీల సంఘం అధ్యక్షులు మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి ,మాజీ ఎంపీపీ ఉమాపతి రెడ్డి లతో కలిసి ప్రారంభించారు.
ఈ సందర్భంగా మండలంలోని ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు , మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీ సభ్యులు , వైఎస్ఆర్సిపి నాయకులు , కార్యకర్తలు





తో కలిసి ఆర్ రమేష్ కుమార్ రెడ్డి యింటి వద్ద నుండి బాణాసంచా పేల్చుతూ స్థానిక మూడు రోడ్ల కూడలి మీదుగా స్టేట్ బ్యాంక్ సమీపంలోని మదర్ డే పాల కేంద్రానికి ర్యాలీగా చేరుకుని దుకాణాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు, వినియోగదారులకు నాణ్యమైన పాలు, పెరుగు అందజేసి వ్యాపార రంగంలో మంచి పేరు సంపాదించుకోవాలన్నారు.

**మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ చాన్ భాషా కు పరామర్శ..**

ప్రమాదవశాత్తు గాయపడి విశ్రాంతి తీసుకుంటున్న మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ , మైనార్టీ నాయకులు చాన్ బాషా ను శుక్రవారం ఎంపీపీ సుదర్శన్ రెడ్డితో కలిసి వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి , మాజీ ఎమ్మెల్యే రెడ్డప్పగారి రమేష్ కుమార్ రెడ్డి పరామర్శించియోగక్షేమాలు అడిగి తెలుసుకొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు శంకర్ నాయుడు,జగన్మోహన్రెడ్డి,సర్పంచ్లువెంకటనారాయణ రెడ్డి, చెంద్రాయుడు, జనార్ధన్ రెడ్డి, మాజీ సర్పంచ్ సుబ్బరాజు, దుర్గయ్య, మాజీ ఎంపీటీసీ శివారెడ్డి, వైయస్సార్సీపి యూత్ అధ్యక్షులు జగన్నాథ నాయుడు, నాయకులు వాసుదేవుడు, రవి రెడ్డి, లక్ష్మీ రెడ్డి, రాఘవ రెడ్డి, ధర్మారెడ్డి, శంకర్ రెడ్డి, గోపాల్ రెడ్డి, ప్రసాద్ రెడ్డి, నారద, జాకీర్, డిల్లీ విశ్వనాథ రెడ్డి, నవాజ్, మన్సూర్, నాగేంద్ర బాబు, లక్ష్మీ రెడ్డి, నాగిరెడ్డి,వెంకటేశ్వర్లు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



## కారంపూడి సబ్ స్టేషన్ పరిధిలోని విద్యుత్ వినియోగదారులకు ముఖ్య విజ్ఞప్తి

జనసముద్రంన్యూస్, జూలై 12

నేడు అనగా 12.07.2025 వ తేదీన రెండవ శనివారము కనుక పల్నాడు జిల్లా కారంపూడి మండలం లోని కారంపూడి సబ్ స్టేషన్ పరిధిలో గల లైన్స్ మరమ్మత్తులు మరియు ట్రీ బ్రాంచెస్ కటింగ్ వర్క్స్ కలదు. కనుక ఈరోజు ఉదయం 9గం.ల నుండి మధ్యాహ్నం 12గం.ల వరకు కారంపూడి సబ్ స్టేషన్ పరిధి లోని అన్ని గ్రామాలలో విద్యుత్ సరఫరాను నిలిపివేయడం జరుగుతుంది. కావున విద్యుత్ వినియోగదారులు విద్యుత్ సంస్థకు సహకరించవలసిందిగా గొల్లపల్లి వీరాంజనేయులు, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్,ఆపరేషన్ సెక్షన్, కారంపూడి వారు కోరుతున్నారు.

## కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం: ఎమ్మెల్యే జూలకంటి

జనసముద్రం న్యూస్,పల్నాడు జిల్లా,జులై12.

కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని మాచర్లశాసనసభ్యులజూలకంటిబ్రహ్మానందరెడ్డి అన్నారు. కారంపూడి మండలంలోని గాదేవారిపల్లె గ్రామంలో శుక్రవారం "సూపరిపాలన తొలి అడుగు ఇంటింటికి టిడిపి "కార్యక్రమాన్నిశాసనసభ్యులుజూలకంటి బ్రహ్మానందరెడ్డి చేపట్టారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటింటికి తిరుగుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదికాలంలో చేసిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు తల్లికి వందనం, పెన్షన్ల పెంపు, ఉచిత గ్యాస్ తదితరసంక్షేమపథకాలఅమలు,అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు.ప్రజలకుఅన్నివిధాలుగా కూటమి ప్రభుత్వం



అండగానిలబడుతుందని ఆయన తెలిపారు.
ఈకార్యక్రమంలోకూటమినేతలు,కార్యకర్తలుఅభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## వాసవి కన్యకా పరమేశ్వరి గోరింటాకుతో ప్రత్యేక అలంకరణ



ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, జూలై 12:

ఒంటిమిట్ట శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవి ఆలయంలో ఆషాడమాశ పర్వదినాన కృష్ణపక్ష పాడ్యమి తిది రోజున శుక్రవారం వాసవి మాత గోరింటాకు అలంకారంలో ప్రత్యేక దర్శనం ఇచ్చింది
ఉదయం తీర్థ ప్రసాద వినియోగం చేశారు. తదుపరి సాయంకాలం ఏడు గంటల 30 నిమిషాలకు కుంకుమార్చన, హారతి, తీర్థ ప్రసాదం వినియోగం చేశారు. గ్రామ ప్రజలు మరియు వాసవి మాత బిడ్డలు ప్రతి ఒక్కరూ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతి ఒక్కరూ అమ్మవారి ఆశీర్వాదం తీసుకున్నారని ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు సోమిశెట్టి మనోహర్ బాబు తెలిపారు.

## నేనావత్ గోవింద్ నాయక్ కుటుంబ సభ్యులను పరామర్శించిన.దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

జనసముద్రం న్యూస్ జూలై 12.నల్గొండజిల్లా.కొండమల్లేపల్లి

కొండమల్లేపల్లి మండలంలోని వద్య తండా గ్రామ పంచాయతీ పరిధిలోని మంజ్య తండాకు చెందిన నేనావత్ గోవింద్ నాయక్ నిన్న మరణించిన విషయం తెలుసుకొని నేడు వారి స్వగృహంలో నేనావత్ గోవింద్ నాయక్ కుటుంబ సభ్యులను పరామర్శించి,ప్రభుత్వంనుంచిఅన్ని విధాలుగా ఆదుకుంటామని భరోసా కల్పించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ వారితో పాటు మాజీ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా, పిఎసిఎస్ చైర్మన్ డాక్టర్ వేణుధర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు వేమన్ రెడ్డి, మాజీ సర్పంచులు దొండేటి మల్లా రెడ్డి, అనంతగిరి,మాజీ ఉప సర్పంచ్ లక్కు నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## రాములోరి సన్నిధిలో ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్



ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, జులై 12:

రెండో అయోధ్యగా విరాజిల్లుతున్న ఒంటిమిట్ట కోదండరామున్ని ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ సైజీ వ్ శుక్రవారం దర్శించుకున్నారు ఆలయ అధికారులు ఆయనకు ఘన స్వాగతం పలికారు ఏకశిలపై వెలసిన సీతారామ లక్ష్మణ లను ఆయన ప్రత్యేక పూజలు చేశారు ఆలయ సంపదను పరిశీలించారు ప్రధాన అర్చకులు వీణా రాఘవాచార్యులు ఆలయ విశిష్టతను తెలియజేశారు అనంతరం తీర్థప్రసాదాలు ఇతర గావించారు వారి వెంట రెవిన్యూ సిబ్బంది ఉన్నారు

## నాగమల్లు ఇచ్చిన విందులో పాల్గొన్న మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

### డోర్ టు డోర్ కార్యక్రమంలో భాగంగా మంత్రి కి భారీ జన సందోహంతో ఘన స్వాగతం పలికిన ఎగువ గొట్టివీడు ప్రజలు

గాలివీడు జన సముద్రంన్యూస్ ,జులై 12-

గాలివీడు మండలం, ఎగువ గొట్టివీడు గ్రామంలో నాగమల్లు, రహంతుల్లా, మల్లికార్జున ల ఆహ్వానం మేరకు మంత్రి హోదాలో తొలిసారి గ్రామానికి వెళ్లిన రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి కి గజమాలలు, బాణసంచాలు, మంగళ వాయిద్యాలు తో ఘన స్వాగతం పలికిన మండల టిడిపి నాయకులు మరియు గ్రామ ప్రజలు... తర్వాత గ్రామంలోని ఇంటింటికి డోర్ టు డోర్ కార్యక్రమం నిర్వహించి ప్రభుత్వం అందించే పథకాలను, అభివృద్ధి చేసిన పనుల గురించి ప్రజలకు తెలియజేశారు.
ఈ కార్యక్రమంలో మండల,గ్రామ టిడిపి నాయకులు, కార్యకర్తలు ప్రజలు భారీగా పాల్గొన్నారు.





## రామాపురం వైస్ ఎంపిపి రవిశంకర్ రెడ్డి ని పరామర్శించిన శ్రీకాంత్ రెడ్డి



రామాపురం జనసముద్రం న్యూస్ జూలై 12

రామాపురం మండల వైస్ ఎంపిపి రవిశంకర్ రెడ్డిని స్థానిక నాయకులుతో కలసి వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి పరామర్శించారు. గుండెకు స్టెంట్ వేయించుకుని ఇంటివద్ద విశ్రాంతి పొందుచున్న రవిశంకర్ రెడ్డి (బాబు)ను శుక్రవారం బండపల్లె గ్రామం వెంకటరెడ్డి గారిపల్లె లో శ్రీకాంత్ రెడ్డి పరామర్శించి ఆరోగ్య పరిస్తితులనడిగి తెలుసుకున్నారు.ధైర్యంగా ఉండి, త్వరితగతినఆరోగ్యవంతుడవ్వాలనిఆయనఆకాంక్షించారు. మండల కన్వీనర్ గడికోట జనార్ధన రెడ్డి,లక్కిరెడ్డిపల్లె ఎంపిపి మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు.

## శనివారం రాయచోటి కొన్ని ప్రాంతాల్లో లైన్ మార్పు కారణంగా విద్యుత్ ఉండదు

### ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి యుగంధర్

రాయచోటి,జనసముద్రం న్యూస్ జూలై 12

12.07.2025 వ తేదీన ( శనివారం), రాయచోటి టౌన్ బస్టాండ్ రోడ్ నందు బస్టాండ్ నుండి బంగ్లా వరకు లైన్ షిఫ్టింగ్ కారణంగా ఉదయం 9 గంటల నుండి సాయంత్రం వరకు విద్యుత్ సరఫరా ఉండదని మరియు డివిజన్పరిధిలోని రెండవ శనివారం విద్యుత్ ఉపకేంద్రాల నిర్వహణ నిమిత్తం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరా ఉండదని పేరూరి యుగంధర్ ఎక్జిక్యూట్ ఇంజనీర్ ఒక ప్రకటనలో తెలియజేశాడు



## జిల్లా నలుమూల నుండి వచ్చిన ప్రజల నుంచి క్యాంపు కార్యాలయంలో అర్జీలు స్వీకరించిన మంత్రి మండిపల్లి.





**రాయచోటి, జనసముద్రం న్యూస్ జూలై,12**
రాష్ట్ర రవాణా, యువజన మరియు క్రీడా శాఖల మంత్రి మండిపల్లిరాంప్రసాద్ రెడ్డి తన క్యాంపు కార్యాలయంలో ప్రజాదర్బార్ నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా నలుమూలల నుండి వచ్చిన అధికారులు మరియు ప్రజల ఇచ్చిన అర్జీలు స్వీకరించి, వారిసమస్యలకు తక్షణమే పరిష్కరించాలని అధికారులకు సూచించారు..

## సీఎం సహాయనిది పేదలకు ఒక వరం

- 24 మంది బాధితులకు 30.24లక్షల రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ
- అనారోగ్య బాధితులకు చెక్కులను అందించిన మంత్రి మండిపల్లి





**రాయచోటి జనసముద్రం న్యూస్ జులై 12:**
రాష్ట్ర రవాణా యువజన క్రీడ శాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తన క్యాంప్ కార్యాలయంలో అనారోగ్య బాధితులు వాళ్ల యొక్క ఆసుపత్రి ఖర్చులకు గాను ఎంతో ఖర్చుచేసినీసహాయ స్థితిలో ఉండగా వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి చెక్కులు మంజూరవుగా రాయచోటి నియోజకవర్గం నుండి 24 మంది లబ్ధిదారులకు 30.24 లక్షల రూపాయల చెక్కులను బాధితులకు అందజేయడం జరిగింది. అలాగే ఇద్దరు యల్ ఓ సి బాధితులకు రూ. 14.00 లక్షలు చెక్కులు అందించడం జరిగింది...

## ప్రజలకు రెవిన్యూ శాఖలో ఉండే సమస్యలను త్వరగా పరిష్కరించాలి
## క్యాంపు కార్యాలయంలో ఆర్డీవో తో చర్చించిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



**రాయచోటి, జనసముద్రం న్యూస్ జూలై,12:**
రాష్ట్ర రవాణా, యువజన మరియు క్రీడా శాఖల మంత్రి మండిపల్లిరాంప్రసాద్ రెడ్డి తన క్యాంపు కార్యాలయంలో ఆర్డిఓ మధుసూదన్ రావు మరియు ఎంపీడీవో సురేష్ బాబు తో ప్రజలు ఇచ్చే రెవెన్యూ సమస్యలు మరియు యువత ఉద్యోగాల కల్పనకు కృషి చేయాలని కోరారు. రెవిన్యూ సమస్యలకు తక్షణమే పరిష్కార మార్గాలను సూచించారు..
ఈ కార్యక్రమంలో మండల అధికారులు ఆర్డీవో సిబ్బంది పాల్గొన్నారు

## ప్రజలకు అందించే సంక్షేమ పథకాల విషయంలో నిర్లక్ష్యం వహించరాదని అధికారులకు ఆదేశాలచ్చిన మంత్రి

### లిస్వగ్రామంలో ప్రజాదర్బార్ కార్యక్రమంలో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

**చిన్నమండెం, జనసముద్రం న్యూస్ జూలై 12:-**
మండలంలోని బోరెడ్డిగారిపల్లెలో రాష్ట్ర రవాణా, యువజన, క్రీడాశాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రజాదర్బార్ నిర్వహించారు.
ప్రజల నుండి వినతిపత్రాలు స్వీకరించి, సమస్యల పరిష్కారానికి హామీ ఇచ్చారు.
ప్రజలిచ్చే రెవెన్యూ సమస్యలకు తొందరగా పరిష్కారం చూపాలని అధికారులు ఆదేశించారు. పలు అభివృద్ధి పనులపై అధికారులకు తగిన సూచనలు ఇచ్చారు.
ప్రజలతోప్రత్యక్షంగామమేకమవుతూవారిఅభిప్రాయాలను తెలుసుకున్నారు.



ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్థాయి నాయకులు పాల్గొన్నారు...

## చిట్లూరులో సుపరిపాలన లో తొలి అడుగు కార్యక్రమం




**రామాపురం జనసముద్రం న్యూస్ జులై 12**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడుచేపట్టినటువంటి "సుపరి పాలనలో తొలి అడుగు" డోర్ టు డోర్ కార్యక్రమంలో భాగంగా మన రాష్ట్ర రవాణా శాఖ మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి ఆదేశానుసారం,

రాయచోటి నియోజకవర్గం టిడిపి యువ నాయకుడు మండిపల్లి లక్ష్మి ప్రసాద్ రెడ్డి సూచన మేరకు రాయచోటి నియోజకవర్గం లోని రామాపురం మండలం చిట్లూరు గ్రామం లోని పక్కిరుపల్లి బూత్ నెంబర్ =47 నెంబర్ల గల బూతులో భూత్ ఇంచార్జ్ " పోశాల మల్లికార్జున ఐ టి డి పి గణేష్ ,తెలుగుదేశం పార్టీ నాయకులు
కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని ప్రతి ఇంటికి వెళ్లి కూటమి ప్రభుత్వంలో భాగంగా చేపట్టినటువంటి, మరియు చేపట్టబోయే సంక్షేమ పథకాల గురించి వివరిస్తూ, వారి అభిప్రాయాలు మరియు సమస్యలు తెలుసుకొని ఇంటింటికి తిరిగి" సుపరిపాలనలో తొలి అడుగు " కార్యక్రమంలో పాల్గొనడం జరిగినది

## రామపురం మండలంలో వైయస్ఆర్ సీపీ విస్తృత స్థాయి సమావేశం






**అమలాపురం జనసముద్రం న్యూస్ జూలై 12**
రామపురంమండల వైఎస్ఆర్ సీపీ పార్టీ కార్యాలయంలో వైసిపి నాయకులు, కార్యకర్తలతో కలసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి హిందూపురం పార్లమెంట్ పరిశీలకులు రమేష్ కుమార్ రెడ్డి విస్తృత స్థాయి సమావేశం పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో రామాపురంమండలంలో ఉన్న ప్రతి పల్లె నుంచి వైఎస్ఆర్సిపి ద్వితీయ శ్రేణి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు శ్రీకాంత్ రెడ్డి మరియు రమేష్ రెడ్డి మాట్లాడుతూ వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు భయపడాల్సినపనిలేదనిమేముమీకు అండగా ఉంటామని తెలియజేశారు

## జిల్లా కలెక్టర్ ఉత్తర్వులను తక్షణమే అమలు చేయాలి..! "ఏపీయూడబ్ల్యూజే..!

**అన్నమయ్య జిల్లా ,జూలై 12 జనసముద్రం న్యూస్**
అనుమయి జిల్లా రాజంపేట నియోజవర్గంలోని జర్నలిస్టుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని అన్నమయ్య జిల్లా కలెక్టర్ చామకూరి శ్రీధర్ వర్కింగ్ జర్నలిస్టులకు ప్రైవేటు పాఠశాలల్లో వారి పిల్లలకు ఫీజులో 50 శాతం రాయితీ ఇస్తూ విడుదల చేసిన ఉత్తర్వులు తక్షణమే ప్రైవేటు పాఠశాలలు విధిగా అమలుచేయాలనిఏపీయూడబ్ల్యూజేజిల్లాఉపాధ్యక్షులు భాస్కర్, తాలూకా అధ్యక్షులు వెంకటరెడ్డి అన్నారు. శుక్రవారం మండల విద్యాశాఖ అధికారి రఘునాథ రాజు, సుబ్బరాయుడు లకు కలిసి జర్నలిస్టుల రాయితీ వినతి పత్రం సమర్పించారు.



ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ
జర్నలిస్టు పిల్లలకు ప్రైవేటు పాఠశాలల్లో 50 శాతం రాయితీతో కూడిన విద్యను అందించే దిశగా జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు.తక్షణమే ఈ ఉత్తర్వులను ప్రతి ప్రైవేటు పాఠశాలలను అమలు చేయాలని కోరారు.
ఈకార్యక్రమంలోసీనియర్‌జర్నలిస్ట్‌మలిశెట్టిసుబ్బరాయుడు, త్రివిక్రమ్, రాజంపేట ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి మందా శివయ్య, కోశాధికారి సునీల్, ఏపీయూడబ్ల్యూజే జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి కళ్యాణ్, జిల్లా కార్యవర్గ సభ్యులు మండ్ల శ్రీహరి, వెంకటసుబ్బయ్య, నియోజకవర్గ కార్యదర్శి నాగేంద్ర ప్రసాద్, కమిటీ సభ్యులు నరసింహ, మధు, దుర్గయ్య, రవీంద్ర, శివ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎంపిటిసి సుబ్బారెడ్డి పుట్టినరోజు వేడుకలు

**జనసముద్రంన్యూస్:బిక్కవోలు,జులై:12**
తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజికవర్గం బిక్కవోలు మండలం బలభద్రపురం గ్రామంలో మాజీఎంపిటిసిసభ్యులు,ప్రముఖ ఎన్డీయే నాయకులు నల్లమిల్లి వెంకటసుబ్బారెడ్డి పుట్టినరోజు వేడుకలులో పాల్గొన్న చెరువువీధి యూత్.ఈ సందర్భంగా ముందుగా ఆయనకు పూలమాలతో సత్కరించి కేక్ కట్ చేయించారు.
ఈ కార్యక్రమంలో ఎన్డీయే నాయకులు నల్లమిల్లి సుబ్బారెడ్డి(దత్తుడు సుబ్బారెడ్డి), గ్రామశాఖ అధ్యక్షుడుమల్లిడి సుబ్బారెడ్డి, సత్తి వెంకటరెడ్డి(కత్తురు వెంకటరెడ్డి),తాడిసత్యనారాయణరెడ్డి(పెద్ద),ద్వారంపూడి వీరరాఘవరెడ్డి(వీరబాబు),సబ్బేళ్ళ సత్యంద్ర రెడ్డి ఓగిరెడ్డి వెంకటరెడ్డి,సత్తి అయ్యప్ప,జెమ్మి, గోలుగురి దుర్గారెడ్డి, మరియు చేరువువీధి యూత్ సభ్యులు కర్రి దుర్గారెడ్డి(శ్రీనుగారిమేనల్లుడు),సత్తి వీరెడ్డి, సత్తి శ్రీకర్‌రెడ్డి,కర్రిగంగాధర్‌రెడ్డి,కర్రి వెంకటరెడ్డి,నల్లమిల్లి కార్తిక్ రెడ్డి,సబ్బేళ్ళ అనిల్ కుమార్ రెడ్డి,సుమంత్ శర్మ,దిలీప్,అశోక్ పాల్గొన్నారు



## జీవో నెంబర్ 77ను రద్దు చేయాలి

- రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్లో ఉన్న 6,400 కోట్ల రూపాయల ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలను తక్షణమే విడుదల చేయాలి
- ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు మేకపోతుల.నాగేశ్వరవు డిమాండ్
- జులై 11వ తేదీన జిల్లా కలెక్టరేట్ కార్యాలయాల ఎదుట ధర్నా కార్యక్రమం





**జనసముద్రంన్యూస్, నర్సరావుపేట, పల్నాడు జిల్లా, జూలై 12 :**
అఖిల భారత విద్యార్థి సమాఖ్య ( ఏఐఎస్ఎఫ్ ) పల్నాడు జిల్లా సమితి ఆధ్వర్యంలో విద్యార్థులతో నర్సరావుపేట పట్టణంలోని కాలెక్టరేట్ కార్యాలయం వద్దనిరసనకార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి వేపురి.మధు హాజరయ్యారు. వారు మాట్లాడుతూపెండింగ్లోఉన్న6,400కోట్ల రూపాయల ఫీజురియంబర్స్మెంట్‌బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు.
కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు విద్యార్థులకి,తల్లిదండ్రులకి,యువగళంపాదయాత్రలో ఎన్నికల ప్రచారంలో భాగంగా అధికారలోకి వచ్చిన 100 రోజుల్లోనే ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను విడుదల చేస్తామని హామీ ఇచ్చారని, అధికారంలోకి వచ్చిన తర్వాత తుతూ మంత్రంగా కేవలం 600 కోట్లు విడుదల చేసి చేతులు దులుపుకున్నారని అన్నారు. బడ్జెట్ సమావేశాల నాటికి ఈ రాష్ట్రంలో 3900 కోట్ల రూపాయల ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు ఉన్నాయని, ఆ సమావేశాల్లో రాష్ట్ర ప్రభుత్వం2600కోట్ల రూపాయలు కేటాయించిందని. కేటాయింపు కేటాయింపుగా ఉండిపోయింది తప్ప ఇంతవరకు ఒక్క విద్యార్థికి ఒక రూపాయి విడుదల చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.
ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు కానందువలన విద్యార్థులు విద్యాసంస్థల యాజమాన్యాల వద్ద నుండి మానసిక ఒత్తిడికి గురవుతున్నారని, ఇప్పటికే విద్యా సంవత్సరం పూర్తి చేసుకుని ఫీజులు చెల్లించలేక కళాశాలల్లోనే సర్టిఫికెట్లు ఉంచి ఉన్నత విద్య చదవలేక, మరో పనికి వెళ్లలేక, తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. కాబట్టి రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్లో ఉన్న 6400కోట్ల ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్ విడుదల చేసి పేద విద్యార్థులకు న్యాయం చేయాలనీ డిమాండ్ చేశారు. పేద విద్యార్థులకు పీజీ విద్యను రచించడానికి శాపంగా మారిన జీవో నెంబర్ 77 ను రద్దు చేయాలనీ డిమాండ్ చేశారు.
ఈ కార్యక్రమంలో జిల్లా సభ్యులు మేకపోతుల. మధు,మేకపోతుల. హర్ష,దాసరి. హేమంత్ కుమార్ ,బత్తుల.నాగనిఖిల్,జాన్సన్‌బాబు,రేఖ,రాజేష్,షైక్. సమీర్ బాషా,నాయుడు.సాయి శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## పి టీ డీ ప్రభుత్వ దివ్యాంగ ఉద్యోగుల తో సీనియారిటీ జాబితా వదలాలి

- రాష్ట్ర అధ్యక్షులు పాణ్యం సుబ్రమణ్యం
- రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుర్రి మహేశ్వరరావు

**ఉమ్మడి కడప జిల్లా జనసముద్రం న్యూస్ జులై 12:**
ఆంధ్రప్రదేశ్ ఉమ్మడి కడప జిల్లా ఏ.పీ.ఎస్.ఆర్టీసీ ఆంధ్ర ప్రదేశ్ పబ్లిక్ ట్రాన్స్పోర్ట్ డిపార్ట్మెంట్ 2025 ఫిబ్రవరి మాసంలోని ఏడవ తారీఖున నమోదు కాబడిన సీనియారిటీ జాబితా ఉపసంహరించుకొని తాజా జాబితా దివ్యాంగ కోటా ఉద్యోగుల తో కలిపి దివ్యాంగ కోటాలో రిక్రూట్ అయిన ఉద్యోగులను ప్రథమ స్థానంలో చూపెడుతూ నూతన జాబితాను పొందుపరచి బహిరంగంగా తెలియచేయాలని ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ ట్రాన్స్పోర్ట్ డిపార్ట్మెంట్ డి ఇ ఏ




రాష్ట్ర అధ్యక్షులు పాణ్యం సుబ్రహ్మణ్యం స్వామి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుర్రి మహేశ్వరరావు ఒక ప్రత్యేక ప్రకటన ద్వారా పత్రికా రంగానికి తెలిపారు
కడప జోనల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వారు కడప జిల్లా ప్రజా రవాణా అధికారి ఫిబ్రవరి మాసంలో ఏడవ తారీఖున 2025 సంవత్సరమున నమోదు కాపాడిన సీనియారిటీ ఉద్యోగుల జాబితా విశ్రాంత ఉద్యోగులు మరియు కాలయాపన చెందిన ఉద్యోగులు అందులో ఉన్నారని ఆ జాబితాను పరిశీలించి దివ్యాంగ కోటలోరిక్రూట్ అయిన ఉద్యోగులకు పదోన్నతులలో నాలుగు శాతం రిజర్వేషన్లు పరిశీలించి దివ్యాంగ ఉద్యోగుల ను సీనియారిటీ జాబితాలో ప్రథమ స్థానంలో నమోదు చేస్తూ నూతన సీనియారిటీ జాబితాను బహిరంగంగా విడుదల చేయాలని రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ప్రత్యేకంగా పత్రికా రంగానికి తెలిపారు.

## బాకరాపేట ఘాట్ రోడ్డు లో ఘోర ప్రమాదం- ఒక్కరు అక్కడికి అక్కడే మృతి

**జనసముద్రం న్యూస్, బాకారపేట, జులై 12:**
తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గం భాకరాపేట ఘాట్ రోడ్లో టమాటా వ్యాన్ ఢీకొని ఒకరు మృతి.కళ్యాణి డ్యాం సమీపంలో చోటు చేసుకున్న ప్రమాదం మృతి చెందిన వ్యక్తి మహబూబ్ బాషా (58 స) భాకరాపేటకు చెందిన వ్యక్తిగా పోలీసులు గుర్తింపు.మృతుడు కాశిపెంట్ల హెరిటేజ్ ఫ్యాక్టరీలో పాల సేకరణ విభాగం మేనేజర్‌గా పనిచేస్తున్నట్లు సమాచారం. విధులు ముగించుకొని స్వగ్రామమైన



భాకరాపేటకు తిరిగి వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది.
టమాటావ్యాన్లోప్రయాణిస్తున్నవారికిఇద్దరికీగాయాలయ్యాయి.క్షతగాత్రులను అంబులెన్స్ వాహనంలో తిరుపతిరూయా కి తరలించారు.చంద్రగిరి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



## ఓల్డ్ మల్కాజ్‌గిరిలో, సర్దార్ పటేల్ నగర్ లలో సీసీ రోడ్డు ప్యాచ్ పనులనూ ప్రారంభించిన: కార్పొరేటర్ శ్రవణ్

**మల్కాజ్ గిరి జనసముద్రం న్యూస్ జూలై 12**
మల్కాజ్‌గిరి, జూలై **12**: మల్కాజ్‌గిరి సమగ్ర అభివృద్ధి ప్రణాళికలో భాగంగా శుక్రవారం ఓల్డ్ మల్కాజ్‌గిరిలో మరియు సర్దార్ పటేల్ నగర్ లలో సీసీ రోడ్ల ప్యాచ్ పనులు ప్రారంభించారు.
ఈ సందర్భంగా మల్కాజ్‌గిరి కార్పొరేటర్ శ్రావణ్ మాట్లాడుతూ, ఈ ప్రాంతంలో సీసీ రోడ్లు, నాలా (డ్రైనేజీ) పనులు, అలాగే పెద్ద ఎత్తున ప్యాచ్ వర్క్‌లు చేపడుతున్నామని తెలిపారు.
పట్టణ అభివృద్ధిలో భాగంగా ఈ పనులు అత్యంత ప్రాధాన్యతతో జరుగుతున్నాయని ఆయన అన్నారు. నాణ్యతతో కూడిన పనులను పూర్తి చేసి ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడమే తమ



లక్ష్యమనిస్పష్టంచేశారు. అంతేకాకుండా, సఫిల్‌గూడ లేక్ పార్కులోని వినాయక నిమజ్జనం కోసం ఉపయోగించే మినీ ట్యాంక్ ఆధునీకరణకు దాదాపు రూ. 1.5కోట్లనిధులు మంజూరైనట్లు తెలియజేశారు.
ఈ నిధులతో మినీ ట్యాంక్‌ను ఆధునీకరించి, భక్తులకు మరింత సౌకర్యవంతమైన నిమజ్జన సౌకర్యాలు కల్పిస్తామని ఆయన వివరించారు.
ఈ పనుల ద్వారా స్థానికులకు మెరుగైన రోడ్డు రవాణా,పరిశుభ్రమైనవాతావరణం,అలాగే పండుగల సమయంలోసౌకర్యవంతమైనఏర్పాట్లుఅందుబాటులోకి వస్తాయని కార్పొరేటర్ ఆశాభావం వ్యక్తం చేశారు.కార్యక్రమం లో జిహెచ్ఎంసి ఏ ఈ నవీన్, వాటర్స్ వర్క్స్ ఏ ఈ తేజస్విని, రమేష్, మాజీ ఫ్లోర్ లీడర్ రామకృష్ణ, రవి, సునీల్ యాదవ్, జైకృష్ణ, ధర్మతేజ,బాబు రావు, శంకర్, సాయి,శివ, మహేందర్,శ్రీకాంత్,భారత్‌తదితరులు పాల్గొన్నారు.

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం



# జలమే జీవం అనడానికే కానీ వినడానికి కాదు... పులిమల రూబెన్



**జనసముద్రంన్యూస్, జూలై 12, వెల్దుర్తి :**
జలమే జీవం ఈ పేరుతో 8/7/25 వ తేదీ నాడు శ్రీశైలం జలాశయం నుండి 4 గేట్లు ఎత్తి నీటిని నాగార్జునసాగర్ కు విడుదల చేసినప్పుడు "నదీ జలాలేరాష్ట్రానికిసంపద,అభివృద్ధి అని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు అన్న మాటలను ఉటంకిస్తూ ఆంధ్రజ్యోతి దిన పత్రిక మొదటి పేజీ లో వ్రాసిన సందర్భం.ముఖ్యమంత్రిఅన్నఈ మాటలు అనడానికే కాదువినడానికి కూడా చాలా అందంగా ఆనందంగా వున్నాయి అని ఆమ్ ఆద్మీ పార్టీ పల్నాడు జిల్లా కార్యదర్శి పులిమెల రూబెన్ అన్నారు. ఎందుకంటే అది ఏనాడో కట్టినప్రాజెక్ట్. అందునా ఫలితం కండ్లముందేకనపడుతుందిగనుకఎన్నిమాటలతోనైనా వర్ణించవచ్చు. కానీ అదే ప్రాజెక్ట్ నిర్మించాలంటే పడేకష్టం ఎంతో గొప్పది.నిర్మాణం పూర్తయ్యే వరకు ఏమి మాటలు రాని పరిస్థితి. అంతెందుకు పల్నాటి ప్రజల కలగా అవతరించిన లివరికపూడి శెల లి ప్రాజెక్ట్‌నిర్మాణంచేపడతామని ఈ నాటి ముఖ్యమంత్రి గారే 1996 ముఖ్యమంత్రి గా ఉన్నప్పుడు, 1996 ఏప్రిల్, మే నెలల్లో. జరిగిన పార్లమెంట్ ఎన్నికలకు ముందు ఉమ్మడి గుంటూరు జిల్లా వెల్దుర్తి మండలంలో వరికపుడి శెల ప్రాజెక్ట్ నిర్మాణానికి సెంకుస్థాపన చేసారు.1999 లో వారి పదవి కాలం ముగిసింది గాని,వరికపూడి సెల ప్రాజెక్టను మాత్రం పూర్తిగా మర్చిపోయారు.పల్నాటి ప్రజలు ఉద్యమాలు ఎన్ని చేసినా అసలు లెక్కచెయ్యలేదు.తన మాటగా వొరికపూడిసెలగురించిఒక్కమాటకూడామాట్లాడలేదు.2014 సాధారణ ఎన్నికల లో పల్నాటి ప్రాంత రాజకీయ నాయకులకు వరికపూడి శెల ప్రాజెక్ట్ ప్రధాన ఎజెండాగా మారింది. నాయకులు మరల వాగ్దానాలు కురిపించారు.ప్రజలు ఆశాజీవులు గనక రాజకీయ నాయకుల మాటలు యాదావిధిగా నమ్మి ఓట్లువేసి టీడీపీ విజయానికి కారణబూతులయ్యారు. 5 సంవత్సరాల కాలం పూర్తయింది. కాని ప్రాజెక్ట్ నిర్మాణం చేపట్టలేదు.మరల ఎన్నికలోచ్చాయి. ఏదోచేస్తారు అని ఎదురు చూసి మోసపోయిన పల్నాటి ప్రజానీకం 2019 ఎన్నికలలో తమ నిర్ణయం మార్చుకోవడంతో పరిస్థితి తారుమారై అధికారం అటకెక్కి మరొక పార్టి సొంతమైంది.అదే వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ . ఎన్నికలకుముందు వారుకూడాఅనేకవాగ్దానాలు,సెంకుస్థాపనలతోప్రజల నుబురిడీ కొట్టించి ఎన్నికలాట ఆడారు.
5 సంవత్సరాలు గడిచిపోయాయి ప్రాజెక్ట్ ఊసే లేదు.వై సి పీ ప్రభుత్వం కూడ పల్నాటి ప్రజల నమ్మకాన్నివమ్ముచెయ్యడంతో సాధారణ ఎన్నికలలో వారిని కూడా ప్రక్కకు నెట్టడం జరిగింది.
ఈ విధంగా కాంగ్రెస్ పార్టీ మొదలుకొని టీడీపీ, వైసీపీ పార్టీ ల దాకా పల్నాటి ప్రజల నమ్మకాన్ని సొమ్ము చేసుకున్నారే తప్ప ఎవరు కూడా "" నదీజలలే ప్రజల సంపద,అభివృద్ధి""అన్నపాపాన పోలేదు. ఇప్పుడు2024 లో జరిగిన ఎన్నికలలో కూడ వరికపూడి శల ముఖ్యమైన పాత్రను పోషించింది. 3 పార్టీలు ఏకమై ఎన్ డి ఎ పేరుతో కొత్త రూపాన్ని ధరించు కొని మరల పాత పాట పాడుతూ తెరమీదికి వచ్చి వరికపూడి శెల నిర్మాణం చెయ్యలేకపోతేరాజకీయ్యాల నుండి తప్పుకుంటామని కూడా నాయకులు చెప్పిన పరిస్థితి.వరికపూడి శెల మాట లేకుండా పల్నాటి సీమ ప్రాంతంలో ఎన్నికల కోసంఎవరైనాఅడుగుపెట్టేపరిస్థితిలేకుండపోయింది. పాపం అమాయక పల్నాటి ప్రజలు వారి మాటలు మళ్ళీ నమ్మి ఎన్ డి ఎ కూటమికి పట్టం కట్టారు. సంవత్సరం గడిచింది.అంతే. ఇప్పుడు వరికపూడి శెల ప్రాజెక్ట్ పైన గోదావరి -బనకచర్ల ప్రాజెక్ట్ అనే ఆటంబాంబు పడింది. వరికపూడిశెలప్రాజెక్ట్ కాస్త జల సమాదఐపోయిందని ప్రజలు గిల గిలా కొట్టుకుంటున్నారు.
బొల్లాలి మండలం లో అధికారులు సర్వే చేస్తూ ఎవరు పొలాలు అమ్మకూడదు కొనకూడదు ఇండ్లు కట్టకూడదు అని ఏవేవో ఆంక్షలు విధించారన్నారు. ఏం జరుగుతుందో చెప్పిప్రజలను సమాధాన పరిచే నాయకులే కరువై పోయారు.ఇక గోదావరి - బనకచర్ల గురించి మాట్లాడుకుంటే ఆ ప్రాజెక్ట్ నిర్మాణవిధానంఎలావుంటుందోప్రజలకుతెలియజేయాలి. ప్రచారం లో వున్న విన్న దాని ప్రకారం గోదావరి - బనకచర్ల నిర్మాణం విషయానికొస్తే, ప్రాజెక్ట్ నిర్మాణం పూర్తి అయిన తరువాత దానిపై సర్వహక్కులునిర్మించినవారికేఇస్తారనిసాగునీటికోసం గాని త్రాగు నీటికోసం గాని ప్రజలు ప్రైవేట్ సంస్థలయజమాన్యం దయాదాక్షిణ్యాల మీద ఆధార పడి బ్రతకాల్సి ఉంటుంది అంటున్నారు.ఇది నిజమా కాదా? తక్షణమే ప్రజలకు తెలియజేయాలి.గోదావరి - బనకచర్ల తో రాయలసీమ సస్యాశ్యామలం అంటూ అప్పులు చేసి ప్రాజెక్ట్ నిర్మించి దానిని ప్రైవేటుసంస్థలకుముట్టచెబుతారాఅనేదితెలియజేయాలి. రెండు రోజుల క్రితం పల్నాడు జిల్లా పరిషత్ సభలో బొల్లాపల్లి జడ్ పి టి సి సభ్యులు సాగు నీరు త్రాగు నీరు గురించి మాట్లాడినప్పుడు వరికపూడి శల కోసం ఫారెస్ట్ డిపార్ట్మెంట్ మెంట్ వారికి కు కట్టవలసిన 14 కోట్లు రూపాయలు కట్టి వరికపూడి శెల నిర్మాణం చ్వేపడతాం అని పల్నాడు జిల్లా బాధ్యులైన నాయకులు మాట్లాడడం జరిగింది అని పత్రిక ప్రకటన వెలువడింది. ఒకప్రక్క గోదావరి-బనకచర్ల ప్రాజెక్ట్అం నిర్మిస్తాం అంటూనే మరల వొరికపూడి శెల ప్రాజెక్టుకి డబ్బులు కడతాం అంటూ ప్రజలను ఇంకా ఎలా భ్రమపెట్టగలరు, "ఒరికపూడి శెల నిజమా లేక బనకచర్ల నిజమా? " చెప్పాలి. ఒరికపూడి శెల ప్రాజెక్ట్ పల్నాటి ప్రజలకు సాగు, త్రాగు నీరిచ్చి బ్రతికిస్తుంది. అదే గోదావరి - బనకచర్ల అయితే పల్నాటి ప్రజలను నిలువునా గోదావరి జలాల్లో జలసమాది చేస్తుంది.కాబట్టి ఇప్పుడుపల్నాటిప్రజలనుఏంచేయాలనుకుంటున్నారో ప్రజలకు తెలియజెయ్యాలి అంతే కాకుండా గోదావరి - బనకచర్ల గాని ప్రైవేట్ యాజమాన్యం చేతుల్లోకి గాని వెళ్తే, నాగార్జునసాగర్ కూడికలువ కూడా గోదావరి - బనకచర్ల ప్రాజెక్ట్ ను సొంతం చేసుకొనే ప్రైవేట్ యాజమాన్యం చేతుల్లోకి వెళ్తుంది. అప్పుడు సాగర్ కుడి కాలువ ద్వారా గుంటూరు ప్రకాశం జిల్లాలకు తమ హక్కుగా రావలసిన కృష్ణ జలాలను కూడా ప్రైవేట్ యాజమాన్యం చేతుల్లో పెడతారా? ఆలా అయితే గుంటూరు ప్రకాశం జిల్లాల ప్రజలు కృష్ణ జలాలపై తమకున్న హక్కును కోల్పోవలసిందేనా? గోదావరి - బనకచర్ల ద్వారా వచ్చే వరద జలాలు, సాగర్ఇ కుడి కాలువ ద్వారా వచ్చే ఆయకట్టు జలాలు ఒకటేనా? ఇలా ఎన్నెనో సందేహాలు సమస్యలు. వీటన్నిటికీ సరియైన సమాధానం కూటమి ప్రభుత్వం ఇస్తుందా? దీనిపై కులంకుషంగా చర్చ జరగవలసిందే. చర్చ జరుప కుండా మొండిగా వెళ్తామంటే ప్రజలు గట్టిగా నిలదియ్యాలన్నారు.

# విద్యుత్ బిసి సంఘం ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే,సావిత్రిబాయి పూలే విగ్రహవిష్కరణ

## -ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

**యాదాద్రి భువనగిరి జిల్లా**
**(జులై.12)జనసముద్రం న్యూస్ :**
భువనగిరి పట్టణంలోని భువనగిరి డివిజన్ ఆఫీస్ ఆవరణలో మహాత్మ జ్యోతిరావు పూలే,సావిత్రిబాయి పూలే విగ్రహాల ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మరియు విద్యుత్ బిసి ఉద్యోగుల సంక్షేమ సంఘంరాష్ట్రఅధ్యక్షులుకోడెపాకకుమార స్వామి,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముత్యం వెంకన్న గౌడ్ హాజరై విగ్రహ ఆవిష్కరణ చేశారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఐలయ్య మాట్లాడుతూ మహాత్మా జ్యోతిరావు పూలే,సావిత్రిబాయి పూలే ఆశయ సాధన కోసం



కృషిచేయాలని,వారిని స్ఫూర్తిగా తీసుకొని ముందుకు వెళ్లాలని అన్నారు.బీసీ విద్యుత్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి నా వంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యనిర్వాహక అధ్యక్షులు బ్రహ్మేంద్ర,యాదాద్రి జిల్లా సూపరిండెంట్ ఇంజనీర్ ఆర్ సుధీర్ కుమార్,భువనగిరి డివిజనల్ ఇంజనీర్ సంఘం వెంకటేశ్వర్లు,యాదాద్రి జిల్లా విద్యుత్ బిసి సంక్షేమసంఘంఅధ్యక్షులు బొబ్బిలి మురళి,కార్యదర్శి పొట్టబత్తుల శ్రీనివాస్ ,భువనగిరి డివిజన్ అధ్యక్షులు ధరణికోట నరేష్ మరియు ప్రధాన కార్యదర్శి రాకల బాల నరసింహ,కార్యనిర్వక అధ్యక్షులు సిద్ధి లింగం,భానూరి నరసింహ,రేసు శ్రీనివాస్ బత్తిని కిరణ్,కందులజంగయ్య,కూరాకులఅంజయ్య,పుల్కర ం శేఖర్,బీదన శ్రీకాంత్,బోదాసు ఈదయ్య మరియు కూర విశ్వనాథ్,కోలా కమలాకర్,మార్గం సురేందర్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# ఘనంగా మాజీ ఎమ్మెల్యే గడికోట మోహన్ రెడ్డి పుట్టిన రోజు వేడుకలు

**రామాపురం జనసముద్రం న్యూస్ జులై 12**
లక్కిరెడ్డిపల్లె..మాజీ ఎమ్మెల్యే గడికోట మోహన్ రెడ్డి పుట్టిన రోజు వేడుకలను శుక్రవారం మండలంలోని సుద్దమల్ల గ్రామం యర్రంరెడ్డిగారిపల్లి లో వైఎస్ఆర్సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి తో కలిసి అన్నమయ్య జిల్లా ఎంపీపీల సంఘం అధ్యక్షులు మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి ఘనంగా నిర్వహించారు.భారీ కేక్ కట్ చేసి మోహన్ రెడ్డి నీ దుస్సాలువాల్లతో సత్కరించి గజమాలలు వేసి ఘనంగా సత్కరించారు.
రామాపురం మండలం కి చెందిన వైఎస్సార్ సీపీ నాయకులు కార్యకర్తలు మోహన్ రెడ్డి కి కేక్ కట్ చేసిశాలువాలతోసత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. రాయచోటి కి చెందిన మైనార్టీ నాయకులు భేపారి మహమ్మద్, కౌన్సిలర్ సాదిక్ లు మోహన్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్లు వెంకట నారాయణ రెడ్డి, జనార్దన్ రెడ్డి, ఎంపీటీసీ సభ్యులుశంకర్‌నాయుడు, ఉపసర్పంచ్ లు రాజారెడ్డి, మైనార్టీ నాయకులు సాహెబ్,యిర్షద్ ,వైయస్సార్సీపీ నాయకులుసిద్ధారెడ్డి, రంగారెడ్డి, సభాపతి నాయుడు, డిల్లీ విశ్వనాథ రెడ్డి, లక్ష్మీ రెడ్డి, రామయ్య, గాలివిటీ ప్రవీణ్ కుమార్ రెడ్డి, ఆది రెడ్డి , బసిరెడ్డి , భరత్ కుమార్‌రెడ్డి,తోటంశెట్టి వరుణ్ కుమార్, వైఎస్ఆర్సిపి కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



# సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలి,

**- ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం మరింత వేగంగా చేపట్టాలి**
**- అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో**

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి**
**జన సముద్రం న్యూస్ జూలై 11**
మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, జిల్లాలో విస్తృతంగా పర్యటించారు, మరిపెడ మండలంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, పట్టణంలోని 9వార్డు లో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించారు,
ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోనీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్స్, హెల్త్ సబ్ సెంటర్స్ లలో ప్రస్తుత వాతావరణపరిస్థితుల మార్పుల నేపథ్యంలో సీజనల్ వ్యాధులుప్రబలకుండాముందస్తుజాగ్రత్తలుతీసుకోవాలని ప్రజలను అప్రమత్తం చేయాలని అవసరం



ఉన్నచోట వైద్య పరీక్షల క్యాంపు నిర్వహించాలని, ఇంటింటిఆరోగ్యసర్వే నిర్వహించాలని సూచించారు, గ్రామపంచాయతీలు మున్సిపల్ పరిధిలో అన్ని గ్రామాలలో పరిశుభ్రత వారోత్సవాలు నిర్వహిస్తూ షెడ్యూలు ప్రకారం సానిటేషన్ నిర్వహించాలని సూచించారు, అన్ని వసతి గృహాలలో చదువుతున్న పిల్లలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆరోగ్య సమస్యలు రాకుండా వైద్య పరీక్షలు నిర్వహించాలని, ముందస్తుగాతగినన్నిమందులుసిద్ధంగాఉంచుకోవాలని కోరారు, మరిపెడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని ఇన్‌పేషెంట్,ఔట్‌పేషెంట్‌లవివరాలనుపరిశీలించారు, మందుల స్టాక్ వివరాలను తనిఖీ చేశారు, సాధారణ ప్రసవలను ప్రోత్సహించాలని, మాత శిశు సంరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు,
జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగంగా కొనసాగుతుందని ప్రభుత్వ సూచించిన దశలవారీగా నిర్మాణం పూర్తి అయిన ఇండ్ల వివరాలు ఆన్లైన్లో నమోదు చేసి బిల్లులు త్వరగా పడే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు, మరిపెడ పట్టణంలోని తొమ్మిదవ వార్డులో నిర్మాణంలో ఉన్న ఇంటిని పరిశీలించి లబ్ధిదారులతో మాట్లాడారు, మరింత వేగంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపట్టాలని ఆయన సూచించారు,
ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంట స్థానిక తహసిల్దార్ కృష్ణవేణి, హౌసింగ్ రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

# చింతలపూడి నియోజకవర్గ వైసీపీ మహిళా విభాగం అధ్యక్షులు చండి ప్రియా , సురేంద్ర రాజు , రెహ్మాన్ పుట్టినరోజు సందర్భంగా కేక్ కటింగ్ కార్యక్రమం

**జనసముద్రం న్యూస్ చింతలపూడి ప్రతినిధి జులై 12**
చింతలపూడి నియోజకవర్గ మహిళా విభాగం అధ్యక్షులు చండి ప్రియా , సురేంద్ర రాజు , రెహ్మాన్ పుట్టినరోజు సందర్భంగా కేక్ కటింగ్ కార్యక్రమం లో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేసిన వైస్సార్సీపీ చింతలపూడి నియోజకవర్గం ఇంచార్జ్ కంభం విజయరాజు టౌన్ అధ్యక్షులు కొప్పులు నాగు బొడ్డు వెంకటేశ్వరరావు చిలుకూరి జానారెడ్డి నిమ్మగడ్డ దుర్గారావు మిరియాల దిలీపు ఆత్కూరి సుబ్బారావు నాయకులు పాల్గొన్నారు



# అనారోగ్యంతో కారంపూడి పంచాయతీ నీటిసరఫరా ఉద్యోగి ఖాసీం మృతి



**- మృతదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించిన పంచాయతీ సర్పంచ్, సిబ్బంది, టీడీపీ నాయకులు**
**- మృతుని కుటుంబానికి 20వేలు ఆర్థిక సహాయం అందించిన**
**- కారంపూడి సర్పంచ్ బాణావత్. బాలునాయక్ సరస్వతిభాయి మరియు సిబ్బంది**

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, జూలై 12 :**
అనారోగ్యంతో మేజర్ పంచాయతీ కారంపూడికి చెందిన వాటర్ సప్లై కాంట్రాక్టు ఉద్యోగి షేక్. ఖాసీం శనివారం మృతిచెందారు. విషయం తెలుసుకున్న కారంపూడి సర్పంచ్ బాలునాయక్ సరస్వతిభాయి పంచాయతీ సెక్రటరీ కాసిన్య నాయక్, తోటి సిబ్బంది మృతుని నివాసానికి వెళ్లి ఖాసీం మృతి పట్ల సంతాపం ప్రకటించి శ్రద్ధాంజలి ఘటించారు. మృతుని కుటుంబానికి సర్పంచ్ బాలునాయక్ సరస్వతిభాయి మరియు సిబ్బంది 20 వేల రూపాయలు ఆర్థిక సహాయం మృతుని కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షులు బొమ్మిన. శేషగిరి, మాజీ పట్టణ అధ్యక్షులు కటికల బాలకృష్ణ , టీడీపీ నాయకులు తండా మస్తాన్ జానీ, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ వినియోగదారులు సహకరించాలని విజ్ఞప్తి

## నేడు విద్యుత్ సరఫరా లో అంతరాయం

**జనసముద్రంన్యూస్, మాచర్ల, జూలై 12:**
నేడు అనగా 12.07.2025 రెండవ శనివారం నిమిత్తము 33/11కెవి సబ్ స్టేషన్లు మరియు 11కెవి లైన్స్ మెయిన్ట్ నెన్స్ పనులు నిమిత్తము మాచర్ల పట్టణంలో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలదు. కావునఈవిషయాన్నిగమనించివిద్యుత్ వినియోగదారులు విద్యుత్ శాఖకు సహకరించవలసిందిగా అసిస్టెంట్ ఇంజనీర్‌విద్యుత్‌శాఖమాచర్లటౌన్‌వారుతెలియజేస్తున్నారు.



# ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉంటూ అలుపెరగకుండా ప్రజల మధ్యలోనే ప్రజా దర్బార్ కార్యక్రమం

## ప్రజల నుంచి క్యాంపు కార్యాలయంలో అర్జీలు స్వీకరించిన మంత్రి మండిపల్లి..



**రాయచోటి జనసముద్రం న్యూస్ ,జూలై,12:**
రాష్ట్ర రవాణా, యువజన మరియు క్రీడా శాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తన క్యాంపు కార్యాలయంలో ఉదయం నుంచి సాయంత్రం వరకు అలుపెరగకుండా ప్రజల మధ్యలోనే ప్రజాదర్బార్ నిర్వహించారు.
ఈ సందర్భంగా జిల్లా నలుమూలల నుండి వచ్చిన అధికారులు మరియు ప్రజల ఇచ్చిన అర్జీలు స్వీకరించి, వారిసమస్యలను తక్షణమే పరిష్కరించాలని అధికారులకు సూచించారు.

# సబ్సిడీపై రైతులకు డ్రోన్లు, హైబ్రిడ్ రకం కంది విత్తనాలు పంపిణీ :

## ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి





**జనసముద్రంన్యూస్, వెల్దుర్తి మండలం, జూలై 12**
పల్నాడు జిల్లా వెల్దుర్తి మండలం లోని బోదిలివీడు గ్రామంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతుల కోసం ఆధునిక సాంకేతికతను ప్రోత్సహించే దిశగా కీలక చర్యలు చేపట్టారు. 80 శాతం సబ్సిడీతో రైతులకు వ్యవసాయ డ్రోన్లు, హైబ్రిడ్ రకం కంది విత్తనాలను శుక్రవారం పంపిణీ చేశారు.
ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాచర్ల నియోజకవర్గ శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి హాజరై రైతులతో మమేకమయ్యారు.
ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# 281వ బూత్ లో జరిగిన "సుపరిపాలన లో తొలి అడుగు - ఇంటింటికి టీడిపి" కార్యక్రమం

## పాల్గొన్న కటికల బాలకృష్ణ ,టీడీపీ నాయకులు, కార్యకర్తలు





**జనసముద్రంన్యూస్, కారంపూడి , జూలై 12 :**
తెలుగుదేశం పార్టీ అధినేత, ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానంద రెడ్డి ఆదేశాల మేరకు పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం కారంపూడి పట్టణంలోని 281వ బూత్ లో శుక్రవారం "సుపరిపాలనలో తొలి అడుగు - ఇంటింటికి టిడిపి" కార్యక్రమం జరిగింది. కూటమిప్రభుత్వంలోఅందుతున్నసంక్షేమం, జరుగుతున్న అభివృద్ధిగురించి ప్రజలకు వివరించి, స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కారంపూడి మాజీ పట్టణ అధ్యక్షులు కటికల బాలకృష్ణ , బూత్ ఇంచార్జ్‌సాగినబోయిన నాగరాజు, తోకల శ్రీనివాసరావు, నాగేటిపుల్లయ్య, వాదుల మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

# బీసీలకు కట్టుబడి ఉన్నది కాంగ్రెస్ ప్రభుత్వం, ప్రతిపక్ష నాయకులు నోరు అదుపులో పెట్టుకోవాలి :ఘణపురపు అంజయ్య

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జన సముద్రం న్యూస్ జూలై 12

మహబూబాబాద్ అర్బన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహబూబాబాద్ పట్టణ కేంద్రంలో అమరవీరుల స్థూపం వద్ద పత్రిక సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.

ఈ సమావేశంలో మహబూబాబాద్ అర్బన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఘణపురపు అంజయ్య మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు పెద్దపీట వేసిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం ఏదైతే ఎన్నికల సమయంలో కామారెడ్డి డిక్లేషన్లో బీసీలకు 42% శాతం రిజర్వేషన్ అమలు చేస్తానని చెప్పిన మాట ప్రకారం నిన్న మంత్రి మండలి క్యాబినెట్లో ఆమోదం తెలిపి గవర్నర్కు పంపడం జరిగింది. ఎన్నికల ఇచ్చిన మాట తూచ తప్పకుండా ఎన్నికల్లో పెట్టిన మేనిఫెస్టో అన్ని కూడా అమలుపరుస్తూ, సంక్షేమ పథకాలు మహిళలకు ఉచిత బస్చార్జీలు, 200 యూనిట్లు కరెంటు అదే కాకుండా పేద ప్రజలకు తినే అన్నంలో రుచికరంగా ఉండాలని కూడా సన్నబియ్యం, విద్యార్థులకు పెద్దపీటా వేస్తూ కాస్మోడిక్ చార్జీలు మేస్చార్జి కూడా పెంచిన చరిత్ర కూడా ప్రజల కాంగ్రెస్ ప్రభుత్వానిదే ఈరోజు రాష్ట్ర పేద ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల కోసం



నిరంతరం పనిచేస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని ఇటువంటి ప్రభుత్వం పట్ల స్థానికంగా ఉన్నటువంటి బిఆర్ఎస్ మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ ప్రస్తుతం మంత్రివర్యులు సీతక్క ని పదేపదే విమర్శించడం మానుకోవాలని మాట్లాడడం జరిగింది. కిందిస్థాయి నుంచి వచ్చి ఒక రాష్ట్రానికి మంత్రిగా పనిచేస్తున్నారు అంటే ప్రజల ఆశీర్వదించబట్టే, నేడు సీతక్క మంత్రిగా సుపరిపాలన చేస్తున్నారని మాట్లాడడం జరిగింది గత బి ఆర్ యెస్ ప్రభుత్వంలో జరిగినటువంటి తప్పులు చెప్పుకుంటూ పోతే రాయడానికి పెన్ను సరిపోదు,చెప్పటానికినోరుసరిపోదుమహబూబాబాద్ జిల్లా అభివృద్ధి బాటలో ముందుకు దూసుకు పోకుంది చెప్పడంలో ఎటువంటి సందేహం లేదు ప్రభుత్వ ప్రధాన సలహాదారులు వెం నరేందర్ రెడ్డి మహబూబాద్జిల్లాలోఉన్నటువంటి నియోజకవర్గాల అభివృద్ధికి కొన్ని వందల కోట్ల తీసుకొచ్చారని మొన్న మొన్ననే చూసాం కేసముద్రం పట్టణ కేంద్రంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు వివిధ మంత్రులచేతశంకుస్థాపనకూడాచేయడంజరిగింది..

ఇలా మహబూబాబాద్ జిల్లా కేంద్రాన్ని అన్ని రకాల అభివృద్ధి బాటలో తీసుకుపోతున్నటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం పైనబిఆర్ఎస్ నాయకులు బురద జల్లడం మానుకోవాలని మాట్లాడడం జరిగింది...

ఈ సమావేశంలో పాల్గొన్నవారు

ఎస్టిసెల్ మాజీ అధ్యక్షులు బానోతు ప్రసాద్ నాయక్ ఐఎన్టియుసి పట్టణ అధ్యక్షులు మాందాటి శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి బండారు చిరంజీవి కాంగ్రెస్ పార్టీ టౌను ఉపాధ్యక్షులు బట్టు దేవ్ సింగ్, మాజీ వార్డ్ కౌన్సిలర్ రాజేశ్వర్ మరియు కాంగ్రెస్ పార్టీ మహిళా పట్టణ అధ్యక్షురాలు అనంతుల రాజమ్మ కాంగ్రెస్ పార్టీ మహిళా కార్యదర్శి సరస్వతి, కాంగ్రెస్ పార్టీ ఓ బి సి సెల్ ఉపాధ్యక్షులు శివ లారీ అసోసియేషన్ నాయకులు అశోక్ రెడ్డి కళ్యాణ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సలీమ్, మియా తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ పార్టీ సంస్థగత ఎన్నికల సన్నాహక సమావేశం ..

- కాంగ్రెస్ పార్టీ ప్రతి ఒక్క కార్యకర్తకు అవకాశం కల్పిస్తాం
- కాంగ్రెస్లో లో కష్టపడ్డ కార్యకర్తలకే పదవులు...
- ఎస్ ఎ సంపత్ కుమార్ బిర్లా ఐలయ్య.

జనసముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా :

యాదాద్రి భువనగిరి జిల్లా నందు జిల్లా పార్టీ కార్యాలయం జిల్లా అధ్యక్షుడు ఆడం సంజీవరెడ్డి ఆధ్వర్యంలో ఏఐసీసీ ఇంచార్జ్ ఉమ్మడి నల్గొండ ఇంచార్జ్ డాక్టర్, ఎస్ ఎ సంపత్ కుమార్ విచ్చేసిన సందర్భంగా జిల్లా కార్యకర్తలు సంస్థాగత సన్నాహక ఎన్నికల ప్రత్యేక సమావేశం జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేయడం జరిగింది జిల్లా లో ఉన్నటువంటి మండల అధ్యక్షులు బ్లాక్ అద్యక్షులు టౌన్ అధ్యక్షులు పోటీ చేసే వారి దగ్గర వారి యొక్క దరఖాస్తు ఫారాలని తీసుకోవడం జరిగింది చొప్పున ప్రతి ఎమ్మెల్యేకు రెండు చొప్పున నామినేట్ పదవులు ఉన్నాయి ప్రతి ఒక్కరు కూడా అవకాశం ఉన్నవారు దరఖాస్తు చేసుకోవాలని అన్నారు మరియు ఇట్టి కార్యక్రమంలో ఆలేరు ప్రభుత్వవిప్‌బిర్లాబీర్లఐలయ్య ఎమ్మెల్యే మాట్లాడుతూ రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ప్రతి ఒక్కరికి గుర్తింపు ఉంటుందని కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు ఏదో విధంగా పార్టీ అండగా ఉంటుందని రాబోయే స్థానిక సంస్థలు ఎన్నికలో



ప్రతి ఒక్కరూ గెలవడానికి కార్యకర్తలు అందరూ సమన్వయంతో పనిచేసి కాంగ్రెస్ గెలుపు కోసం ముందుండాలని అన్నారు .మదర్ డైరీ చైర్మన్ మధుసూదన్ రెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ లో మాజీ కౌన్సిలర్లు టౌన్ అధ్యక్షులు బ్లాక్అధ్యక్షులు మండల అధ్యక్షులు మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు మాజీ చైర్మన్లు తదితరులు పాల్గొన్నారు ఇట్టి కార్యక్రమంలో పీసీసీ డెలిగేట్స్ రవికుమార్ తంగళ్ళపల్లి మాజీ మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేష్ టౌన్ అధ్యక్షుడు కూర వెంకటేష్ రాష్ట్ర కార్యదర్శి సేవాదళ్ పిట్టల బాలరాజ్ గుండాల మాజీ జడ్పీటిసి కొక్కొండ యాదగిరి యాదాద్రి జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షుడు సామల రవీందర్ గోలి పింగళి రెడ్డి సత్తిరెడ్డి పాశం ఎంపీపీ నూతి రమేష్ మల్లేష్ యాదవ్ జిల్లా మహిళా అధ్యక్షురాలు నీల పద్మ



పావని రెడ్డి శివకుమార్ బత్తిన్ జితేందర్ గౌడ్ ప్రెసిడెంట్ సేవాదళ్ భువనగిరి గుమ్మడేల రమేష్ సిరికొండ శివకుమార్ బర్రె నరేష్ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మంగ ప్రవీణ్ ఎస్సీ సెల్ అధ్యక్షులు జిల్లా దర్గా హరి ప్రసాద్ మాజీ కౌన్సిలర్ ప్రదీప్ ఎంపీ యువసేన అధ్యక్షుడు శ్రీనివాస్ ఈరకారి ఎస్సీ సెల్ మిగిలిన బాలయ్య మండల అధ్యక్షులు కృష్ణారెడ్డి ఎలిమినేటి సురేష్p యాదాద్రి జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ తరఫున స్వాగతం పలికినారు నామినేట్ పదవుల్లో సేవాదళ్ కి సముచితమైన స్థానం కల్పించాలని తెలియజేశారు జిల్లా అధ్యక్షుడు సామల రవీందర్ తరఫున నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# క్షేత్రస్థాయిలో పార్టీకి వెన్నుదన్నుగా నిలిచిన వారికే పదవులు

- నిర్మల్ జిల్లా స్థాయి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశంలోలి
- టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క

ఖానాపూర్ నియోజకవర్గం జనసముద్రం జూలై 12

ఉట్నూర్:నిర్మల్‌జిల్లాకేంద్రంలోశుక్రవారంజిల్లాస్థాయి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశానికి టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క హాజరయ్యారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్,నల్గొండ పార్లమెంట్ సభ్యులు, ఆదిలాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్ కుందూరు రఘువీర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఈ సమావేశంలో పలువురు కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు,నాయకులు,కార్యకర్తలుతదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా సుగుణక్క మాట్లాడుతూ సంస్థాగత నిర్మాణంపైఅధిష్టానంప్రత్యేకదృష్టిసారించింది.స్థానిక



సంస్థల ఎన్నికల నేపథ్యంలో పార్టీ పటిష్టతకు పాత కొత్త అనే తేడా లేకుండా నాయకులు, కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేస్తూ.. స్థానికల సంస్థల ఎన్నికల్లో పార్టీ బలపరిచిన అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలనికోరారు.క్షేత్రస్థాయిలోపార్టీకివెన్నుదన్నుగా నిలిచే బ్లాక్, మండల, నియోజకవర్గ కమిటీలతో పాటు అధ్యక్షులను నియమించే దిశగా అధిష్టానం కసరత్తుచేస్తోందని,కష్టపడ్డ వారిని పార్టీ గుర్తిస్తుందని తెలిపారు.

# ఖానాపూర్ నియోజకవర్గ ప్రజలు జాన్సన్ నాయక్ నిర్వహించే జాబు మేలను విజయవంతం చేయగలరు



జనసముద్రం న్యూస్ రిపోర్టర్ జన్నారం మండలం

నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణంలో రేపు నిర్వహిస్తున్నమెగాజాబ్‌మేళానుసద్వినియోగపరుచు కోవాలి జన్నారం మండల నిరుద్యోగ యువతకు విజ్ఞప్తి చేసిన సాయిని ప్రసాద్ నేత ఎస్ సి టీ ఛైర్మన్ రాష్ట్ర అధ్యక్షులు టి ఎన్ ఎమ్ వి ఎస్ రేపు తేదీ 12/07/2025 శనివారంన ఖానాపూర్ పట్టణంలో మనందరి అభిమాన నాయకులు, ఖానాపూర్ నియోజక వర్గ టిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి భూక్య జాన్సన్ నాయక్ అన్న స్థానికయువత ఉన్నతస్థాయి అభ్యున్నతిని కోరుకుని గొప్ప సంకల్పంతో ఏర్పాటు చేసిన మహా మెగా జాబ్ మేళాను జన్నారం మండల నిరుద్యోగ యువత సద్వినియోగ పరుచుకోవాలని సాయిని ప్రసాద్ నేత పిలుపునిచ్చారు. నిరుద్యోగ యువతగా ఉద్యోగాల్లో స్థిరపడాలని అప్పుడే మన సమాజ, మన ప్రాంతా అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. వ్యక్తిగత ప్రావీణ్యత నైపుణ్యత ద్వారా మాత్రమే ఉద్యోగ జీవితం సాధ్యపడుతుందని గుర్తుచేశారు. స్థానిక యువత ఇలాంటి జాబ్ మేళాలో పాల్గొని ఉద్యోగాల్లో స్థిరపడినప్పుడే తమ తల్లిదండ్రులుఎంతోగొప్పగాఆనందిస్తారనిగుర్తుచేశారు. నిత్యం ప్రజల్లోఉంటూ ప్రజా సంక్షేమం కోసం పనిచేస్తున్న జాన్సన్ నాయక్ అన్న చేస్తున్న ప్రయత్నంఎంతోఅభినందనీయమని,స్ఫూర్తిదాయక మని వారి ప్రయత్నాన్ని కొనియాడారు. వేలాదిగా జన్నారం యువత ఖానాపూర్ నియోజక వర్గానికి చెందిన నిరుద్యోగ సమాజం ఈ సువర్ణ అవకాశాన్ని సద్వినియోగపరచుకోవాలని పిలుపునిచ్చారు. ఈ మహా సంపూర్ణ కృషి చేయాలని సాయిని ప్రసాద్ నేత ఒక ప్రకటనలో తెలిపారు

# పోక్సో కేసులో ముద్దాయికి మూడేళ్ల జైలు శిక్ష

జనసముద్రం న్యూస్, మదనపల్లి, జులై 12:

పోక్సో కేసులో ముద్దాయికి మూడేళ్ల జైలు శిక్ష విధిస్తూ మదనపల్లి ఏడిజే కోర్టు నాయమూర్తి తీర్పు చెప్పారు. ఏపీపీ మోహన్ కుమారి, వన్ టౌన్ సిఐ ఎరిసా వల్లి తెలిపిన వివరాల మేరకు మదనపల్లె బాలికల హైస్కూల్ దగ్గర 2019లో సుభాష్ రోడ్డు కు చెందిన చంద్రశేఖర్ బాలికలను చూసి మూత్ర విసర్జన చేయడం అసభ్యకరంగా ప్రవర్తించడం సైదులు చేయడంతో అప్పటి ఎస్సై కేసు నమోదు చేసి అరెస్టు చేసిందన్నారు.

ఈ కేసులో కోర్టు పూర్వాపరాలను విచారించిన పిదప నిందితుడిపై నేరం రుజువు కావడంతో మూడేళ్ల జైలు శిక్ష 5000 జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారు.



# రైసింగ్ హై స్కూల్లో వన మహోత్సవ కార్యక్రమం.







( జనసముద్రం న్యూస్ ప్రతినిధి హుస్సేన్ )

జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలోని రైసింగ్ హై స్కూల్ ఆధ్వర్యంలో ఘనంగా వన మహోత్సవ కార్యక్రమంను నిర్వహించారు రైసింగ్ స్కూల్ విద్యార్థినీ విద్యార్థులు వన మహోత్సవం పై భారీ ర్యాలీ నిర్వహించారు ర్యాలీలో విద్యార్థులు ఇంటి-ఇంటికి వెళ్లి వన మహోత్సవంపై అవగాహన కల్పిస్తూ మొక్కలు నాటండి అని చెబుతూ మొక్కల ద్వారా కలిగే లాభాలను వివరించారు వన మహోత్సవం సందర్భంగా స్కూల్ కరెస్పాండంట్ కుడేల రాజేంద్రప్రసాద్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ మొక్కలను మనమందరం విరివిగా నాటాలని మొక్కలు పెరిగి చెట్లుగా మారి అవి మనకు ఆక్సిజన్ తో సహా ఫలాలనుఅందిస్తాయనిమొక్కలు లేకపోతే వాతావరణంలో కాలుష్యం ఏర్పడి గ్లోబల్ వార్మింగ్ జరుగుతుందని అన్నారు ఇట్టి కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ కుడేల లిఖిత, డైరెక్టర్లు షహనాజ్ బేగం, మోహన్, అధ్యాపకులు సంబన,వెన్నెల, సుమయ్య,రమ్య,జ్యోతి, హారిక,మౌనిక, కార్తిక్,విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# దొంతినేని భగవంతురావు మృతి బాధాకరం:- సుఖేందర్ రెడ్డి,బాలు నాయక్

జనసముద్రం న్యూస్,జూలై 12: డిండి :

నల్లగొండ జిల్లా గుండ్లపల్లి డిండి మండల పరిధిలోని రుద్రాయిగూడెం గ్రామానికి చెందిన దొంతినేని భగవంతురావుఇటీవలమరణించడం జరిగింది.భగవంతు రావు స్వగృహంలో రాష్ట్ర శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డితో కలిసి దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలునాయక్ శుక్రవారం భగవంతురావు చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు.

అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి,ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని వేడుకున్నారు.

ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు,వివిధ అనుబంధ సంఘాలనాయకులు,యువజనకాంగ్రెస్‌నాయకులు,



మాజీ జడ్పీటీసీలు,మాజీ ఎంపీపీలు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటీసీలు,ఎన్ ఎస్ యు ఐ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓబీసీలకు 42% రిజర్వేషన్లు కాంగ్రెస్ హస్తం బిసిల నేస్తం



జనసముద్రం న్యూస్ జులై 12,ఎల్కతుర్తి మండలం

- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పొన్నం ప్రభాకర్ చిత్రపటాలకు క్షీరాభిషేకం
- ఓబిసి మండల అధ్యక్షులు గొడిశాల నరేష్
- కాంగ్రెస్ పార్టీ ఎస్సి విభాగం అధ్యక్షులు గొర్రె మహేందర్

ఎల్కతుర్తి మండల కేంద్రంలోని అంబేద్కర్ కూడలి వద్ద కాంగ్రెస్ పార్టీ ఓబిసి మండల అధ్యక్షులు గొడిశాల నరేష్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం,ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నేతృత్వంలోని క్యాబినెట్ స్థానిక సంస్థల ఎన్నికల్లో 42% రిజర్వేషన్ నిర్ణయించడంతో పాటు,చట్టసవరణచేసినసందర్భంగారాష్ట్రముఖ్యమంత్రివర్యులు శ్రీ రేవంత్ రెడ్డి స్థానిక హుస్నాబాద్ నియోజకవర్గ శాసనసభ సభ్యులు బీసీ రవాణా శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సి విభాగం అధ్యక్షులు గొర్రె మహేందర్ మండల కాంగ్రెస్ నాయకులు

ఈ కార్యక్రమంలో గొర్రె మహేందర్ మాట్లాడుతూ ఎస్సీ బీసీలకు సమన్యాయం చేసే ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని బలహీన వర్గాల కొండంత అండగా ఎనుముల రేవంత్ రెడ్డి పొన్నం ప్రభాకర్ చేస్తున్నటువంటి అభివృద్ధి సంక్షేమ పథకాలు రిజర్వేషన్ల ప్రక్రియ తరతరాలకు చెరుగనిముద్రగనిలిచిపోతుందనిఈసందర్భంగాతెలిపారు.

ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# డి.వి.జి ట్రస్ట్ ద్వారా అంత్యక్రియలకు ఆర్థికసాయం దొడ్ల రామకృష్ణ గౌడ్

జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి జులై 12



124 ఆల్విన్ కాలనీ డివిజన్ శంషిగుడా పరిధిలోని సాయి చరణ్ కాలనీ లో నివసించే చాకలి నరసమ్మ (52) కల్తీ కల్లు తాగి అనారోగ్యంతో మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ తనయుడు యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్ బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి డివిజి ట్రస్ట్ ద్వారా 10,000/- రూపాయలు ఆర్థిక సహాయం అందించి, కుటుంబ సభ్యులకు ధైర్యం నింపి, ఏ కష్టం వచ్చిన నేనున్నానంటూ భరోసా ఇచ్చారు. అనంతరం అంతిమయాత్రలో పాల్గొని నివాళులు అర్పించారు. భాస్కర్, వెంకట్ నాయక్, లక్ష్మమ్మ, లింగం, సుధాకర్, శివ, బాబు, దర్శన్, సత్తయ్య, వీరప్ప, వెంకటయ్య కాలనీ వాసులు తదితరులు ఉన్నారు.

# జిల్లా కార్యవర్గ సభ్యులను ఘనంగా సన్మానించిన డాక్టర్ బెజ్జరపు శ్రీనివాస్



కోరుట్ల నియోజకవర్గం,(జూలై.12)(జనసముద్రం న్యూస్ ):

మెట్‌పల్లి పట్టణంలోని జగిత్యాల జిల్లా ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గంలో మెట్పల్లి నుండి ఈసీ మెంబర్లుగా ఏకగ్రీవంగా ఎన్నికైన భాశెట్టి హరీష్ సాజిద్ పాషా ల ను రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సాయి శ్రీనివాస హాస్పిటల్ అధినేత డాక్టర్ బెజ్జారపు శ్రీనివాస్ ఘనంగా సన్మానించినారు ఈ కార్యక్రమంలో మెట్పల్లి ప్రెస్ క్లబ్ ప్రింట్ మీడియా అధ్యక్షుడు బూరం సంజీవ్ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ అజీమ్. కోరుట్ల నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఇంచార్జ్ పెంట ప్రణయ్ తేజ జిల్లా ఫిషరీస్ చైర్మన్ పల్లికొండ ప్రవీణ్ మెట్పల్లి బీసీ సెల్ ప్రెసిడెంట్ చిదుగు కృష్ణ గౌడ్ హాస్పిటల్ డైరెక్టర్ ఆవుట్ల లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram

# పంట పొలాలకు దారి ఇవ్వండి




**జనసముద్రం న్యూస్ చిన్న శంకరంపేట మండలం**
**జులై 12 మెదక్ జిల్లా**

చిన్న శంకరంపేట మండలం మదూరు గ్రామంలో పంట పొలాలకుదారిలేకుండాఅడ్డుపెట్టినగోడలనుతొలగించాలని తహసిల్దార్ మాలతికి గ్రామ రైతులు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు శుక్రవారం చిన్న శంకరంపేటలో తాసిల్దార్ కు రైతులలింగంగౌడ్ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. విచారించి న్యాయం చేస్తామని తాసిల్దార్ హామీ ఇచ్చారు

# సాయి చరణ్ కాలనీ పరిసర ప్రాంతాలలో పర్యటించిన కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్



**జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి జులై 12**

124 డివిజన్ శంషిగుడా, హైదర్ నగర్ పరిసం ప్రాంతాలలో గత కొన్ని రోజుల నుండి స్థానికంగా ఉన్న కల్లు దుకాణాలలో కల్లు తాగిన కొంత మంది అస్వస్థతకు గురై హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న నేపథ్యంలో ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ మేడ్చల్ జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి . డి ఎం హెచ్ ఓ డాక్టర్ సి. ఉమా గౌరీ తో కలిసి సాయి చరణ్ కాలనీ పరిసర ప్రాంతాలలో పర్యటించి, స్థానికులతో మాట్లాడి గత రెండు మూడు రోజులనుండి కల్లు తాగి వాంతులు, విరేచనాలు వంటి లక్షణాలు ఉన్న బాధితులను గుర్తించి వారికి వైద్య పరీక్షలు నిర్వహించి, వారి ఆరోగ్య పరిస్థితులు తెలుసుకోవడం జరిగింది.

ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ

స్థానికంగా ఉన్న కల్లు దుకాణాలలో కల్లు తాగిన కొంతమందికి అదే రోజు ఎలాంటి అనారోగ్య లక్షణాలు లేకపోయినా, మరుసటి రోజు ఉదయం నుంచి వారిలో ఒక్కొక్కరికి అనారోగ్య సమస్యలు బయటపడ్డాయి అని అన్నారు. వారికి బీపీ పడిపోవడం, వాంతులు, విరేచనాలు, వంటి లక్షణాలతో అస్వస్థతకు గురవ్వడంతో హాస్పిటల్ కు తరలించడం జరిగిందని అన్నారు.

అస్వస్థతకు గురైన రోగులకు తెలంగాణ ప్రభుత్వం నిమ్స్ లో ఉచితంగా వైద్య సౌకర్యాలు కల్పించింది కాబట్టి మీకు వాంతులు విరేచనాలు వంటి లక్షణాలు ఉంటే వెంటనే నిమ్స్ హాస్పిటల్ కు వెళ్లి వైద్యం చేయించుకోవాలని తెలియచేసారు. కార్యక్రమంలో యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్, సమ్మారెడ్డి, వెంకట్ నాయక్, శివరాజ్ గౌడ్, లక్ష్మమ్మ, శివ, బాబు. వైద్య సిబ్బంది డిప్యూటీ డీఎంహెచ్ ఓ డాక్టర్ శోభరాజ్, కూకట్పల్లి ఏ ఎం హెచ్ ఓ డాక్టర్ కార్తీక్, జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ వినోద్ కుమార్, యూపీహెచ్ సి మెడికల్ ఆఫీసర్ Dr మౌనిక తదితరులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన గోలి పింగల్ రెడ్డి

**యాదాద్రి భువనగిరి జిల్లా (జులై.12)జనసముద్రం న్యూస్ :**

బీబీనగర్ మండలం గుర్రాల దండి పరిధిలో గల చౌక్ల తండా నివాసి కీర్తిశేషులు బానోత్ మంగ్లీ అనారోగ్య కారణంగా మరణించినందున,వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ తమ వంతు ఆర్థిక సాయం అందజేసిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి.ఈ కార్యక్రమంలో బానోత్ కవినాయక్ గ్రామ శాఖ అధ్యక్షులు రమేష్ నాయక్,పాండు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# పీసీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు బ్యాగులు పంపిణీ

**జనసముద్రం న్యూస్ రిపోర్టర్ జన్నారం**
**జులై 12 మంచిర్యాల జిల్లా**




జన్నారం మండలంలోని అక్కపెల్లి గూడ,పొనకల్ లోని ప్రైమరీస్కూల్లలోనివిద్యార్థులకు పీసీఆర్ (పూర్ణచంద్రావు) ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం విద్యార్థులకు బ్యాగులు పంపిణీ చేశారు. ఫౌండేషన్ వ్యవస్థాపకులు ముడుగు ప్రవీణ్ మాట్లాడుతూ అక్కపెల్లిగూడ ప్రాథమిక పాఠశాలలో 25 మంది విద్యార్థులకు, పొనకల్ ప్రైమరి స్కూల్ లో 12 మంది విద్యార్థుల కు ఫౌండేషన్ ద్వారా బ్యాగులు పంపిణీ చేశామన్నారు.

ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు రాగుల శంకర్, ప్రశాంత్,మూల భాస్కర్ గౌడ్,గంగన్న యాదవ్, దుర్గంతిరుపతి,స్కూల్హెడ్మాస్టర్లుజాజల శ్రీనివాస్, రాజేశం,ఉపాధ్యాయులుశ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల సమస్యలు పరిష్కరించాలి ఎస్ఎఫ్ఐ.

- **ప్రభుత్వ నిధులతో నూతన బిల్డింగ్ నిర్మించాలి**
- **ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షుడు బొచ్చు కళ్యాణ్.**

**జనసముద్రం న్యూస్ జులై 11ఎల్కతుర్తి మండలం**




ఎస్ఎఫ్ఐ ఎల్కతుర్తి మండల కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం ఎల్కతుర్తి లో ఉన్న ప్రభుత్వ పాఠశాలను సందర్శించడం జరిగింది. ఎస్ఎఫ్ఐ హన్మకొండ జిల్లా ఉపాధ్యక్షుడు బొచ్చు కళ్యాణ్ మాట్లాడుతూ.స్కూల్ బిల్డింగ్ లో నాలుగు రూములు కూలిపోయే పరిస్థితిలో ఉన్నాయి విద్యార్థులకురూములు లేక ఇబ్బందులకు గురవుతున్నారు స్థానిక ప్రజా ప్రతినిధులు వెంటనే స్పందించి నూతన బిల్డింగ్ నిర్మించాలి అన్నారు అదేవిధంగా

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి అన్నారు, విద్యార్థులు మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు హన్మకొండ జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాల సమస్యలు పరిష్కరించాలన్నారు

లేదంటే రాబోయే రోజుల్లో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో హన్మకొండ జిల్లా వ్యాప్తంగా ఉద్యమాలు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ ఎల్కతుర్తి మండల అధ్యక్షుడు బొక్కల పాటి సాల్మన్ రాజ్, మండల కార్యదర్శి అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన ఎమ్మెల్యే బాలు నాయక్



**జనసముద్రం న్యూస్ జూలై 12 నల్గొండ జిల్లా.దేవరకొండ**

దేవరకొండ పట్టణంలో ఉన్న వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న రోగులను పరామర్శించిన స్థానిక ఎమ్మెల్యే బాలు నాయక్ అలాగే ఆసుపత్రిలో ఉన్న సౌకర్యాల గురించి అక్కడ ఉన్న సదుపాయాల గురించి ప్రభుత్వ వైద్యులను అడిగి తెలుసుకున్నారు.. వైద్యం కోసం వచ్చిన రోగులకు బెడ్లు మరిన్ని అందుబాటులోకి తీసుకువస్తామని వారికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాలని వైద్యులను ఆదేశించారు..

# అటవీ శాఖ అధికారులు వేధింపులను ఆపాలి : కారం పుల్లయ్య.

**జనసముద్రం న్యూస్, బూర్గంపాడు, జూలై 12.**



పోడు రైతులకి పట్టాలు ఇవ్వాలని సాగులో ఉన్న రైతులకి రైతు బంధు ఇవ్వాలని బూర్గంపాడు మండలం, సోంపల్లి పంచాయతీ పరిధిలో బుడ్డ గూడెం గ్రామంలో పోడు రైతుల మీటింగు జరిగింది.ఈ కార్యక్రమానికి ఆదివాసి గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కారం పుల్లయ్య పాల్గొని మాట్లాడుతూ గిరిజనులకు పట్టాలు ఇవ్వాలని, ఫారెస్ట్ అధికారులు జోక్యం ఉండకూడదని గత 35 సంవత్సరాల నుండి సాగు చేస్తున్న బుడ్డ గూడెం ఆదివాసి గిరిజనులకు ఫారెస్ట్ అధికారులు వేదింపులు ఆపాలని లేని ఎడల పెద్ద ఎత్తున గిరిజనంతో ఐటీడీఏ పీవో ఆఫీసు ముందు ధర్నా చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు,

కుర్సు వెంకటేశ్వర్లు, మీడియం పుల్లయ్య, కుర్సు సైదమ్మ, శాంతమ్మ, మడకం నాగమణి,

సోడే సీత, తాటి శాంతమ్మ, తాటి వీరభద్రమ్మ, మడకం సుశీల, కారం సుజాత ,తాటి విజయ్, తదితరులు పాల్గొన్నారు.

# భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ )నల్లగొండ జిల్లా 23వ మహాసభలను జయప్రదం చేయండి

**జనసముద్రంన్యూస్ జూలై 12 నల్గొండ జిల్లా. దేవరకొండ**







పల్లా నర్సింహా రెడ్డి సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ )నల్లగొండ జిల్లా 23వ మహాసభ కామ్రేడ్ మందాడి నర్సింహ్మారెడ్డి ప్రాంగణం సాయిరమ్య ఫంక్షన్ హాల్ ముదిగొండ రోడ్డు దేవరకొండ లో ఈనెల 15న జరిగే మహాసభ ను జయప్రదం చేయండి అని శుక్రవారం నాడు జరిగిన దేవరకొండ, చందంపేట, కొండమల్లేపల్లి, పి. ఏ పల్లి, నేరేడుగొమ్ము, గుడిపల్లి మండలాల మండల కౌన్సిల్ సమావేశం లో సిపిఐ రాష్ట్ర కార్యవర్గసభ్యులుపల్లా నర్సింహా రెడ్డి పిలుపునిచ్చారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) 1925 డిసెంబర్ 26వ తేదీన భారతదేశంలో ఆవిర్భవించి,

ఈ సంవత్సరం 100 సంవత్సరంలో ప్రవేశించి శత జయంతి ఉత్సవాలను జరుపుకుంటుంది. దేశ స్వాతంత్రపోరాటంలోనూ,బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా సాగించిన పోరాటంలో అనేక నిర్బంధాలు, పార్టీ నిషేధాన్ని ఎదుర్కొంది. నాటి నుండి నేటి వరకు ప్రజా సమస్యల పరిష్కారము కోసం దేశ ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం నిరంతరం రాజీలేని సమరశీల పోరాటాలు నిర్వహిస్తుంది. ఆనాడు దేశ స్వాతంత్రం కోసం బ్రిటిష్ పాలన నుండి దేశానికి విముక్తి కోసం సమరశీల పోరాటాలు నిర్వహించి దేశానికి స్వాతంత్రం సాధించడంలో అగ్రభాగాన నిలిచింది సిపిఐ. స్వాతంత్ర్య అనంతరం భూసంస్కరణ అమలు కోసం దేశవ్యాపితంగాపెద్దఎత్తునఉద్యమాలునిర్వహించింది .నిజాంనిరంకుశపాలనకు వ్యతిరేకంగా రజాకార్లకు, జాగీర్దార్లకు, దొరల, భూస్వామ్య దోపిడీ, ఫ్యూడల్ వ్యవస్థకు వ్యతిరేకంగా సాయుధ రైతాంగ పోరాటం ద్వారా దున్నే వానికే భూమి కావాలని ఉద్యమించి లక్షలాది ఎకరాల భూమిని నిరుపేదలకు పంచిన చరిత్ర సిపిఐది. ఈ పోరాటంలో 4500 మందికి పైగా కమ్యూనిస్టు కార్యకర్తలు, నాయకులు రక్త తర్పణతోఆత్మబలిదానమయ్యారని.స్వాతంత్ర్యానంతరంసామ్రాజ్యవాద,పెట్టబడిదారీ,భూస్వామ్యవ్యవస్థకు వ్యతిరేకంగా కార్మిక కర్షకుల ప్రయోజనాల కోసం అలుపెరగని పోరాటాలు నిర్వహిస్తుందని .నేడు కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం గత 11 సంవత్సరాలుగా రాజ్యాంగం కల్పించిన రాష్ట్ర, కేంద్ర సంబంధాలకు నెలవుగావున్న సమాఖ్య వ్యవస్థ విచ్ఛిన్నానికి మోడీ ప్రభుత్వం పూనుకున్నది. రాష్ట్ర జాబితాలోని అధికారాలైన విద్య, విద్యుత్తు, వ్యవసాయంలాంటి అన్ని అంశాలను కేంద్రం లాగేసుకోవడంతోపాటు జీఎస్టి లాంటి కేంద్రీకృత పన్ను విధానం ద్వారా రాష్ట్రాలను ఆర్థికంగా కూడా బలహీనపరుస్తుంది. ఎన్నికల కమిషను, సిబిఐను, ఈడీలను, జ్యూడిషియరీ, ఐటి, జాతీయ దర్యాప్తు సంస్థలను యదేచ్ఛగా విచ్చలవిడిగా ఉపయోగిస్తూ ఏనాడు లేనివిధంగా సమాఖ్య వ్యవస్థను ధ్వంసం చేస్తున్నది.ప్రభుత్వరంగసంస్థలనుపూర్తిగాప్రవేటుపరం చేస్తూ ప్రభుత్వ ఆస్తులను అదానీ, అంబానీ ఇలాంటి కార్పొరేట్ కంపెనీలకు ధారాధత్తం చేస్తున్నారు.రాజ్యాంగంలోపొందుపరిచినసార్వభౌమత్వ విధ్వంసానికి మోడీ ప్రభుత్వం పాల్పడుతున్నది. దేశంలో లాభాలతో నడిచే బ్యాంకులు, ఇన్సూరెన్స్ కంపెనీలు, ఉక్కు, బొగ్గు, రైల్వే, విమానయానం, ఆయిల్ కంపెనీలు, ఆఖరికు రక్షణ రంగంతో సహా ఒకటి ఏమిటి అన్ని రంగాలను ప్రైవేటీకరణ చేసేలా చట్టాలు చేయబడ్డాయి. ఆత్మనిర్భర్ పేరు వల్లెవేస్తూ కార్పొరేట్సంస్థలకు దేశాన్ని అమ్మివేస్తూ కార్పొరేట్లపై ఆధారపడి సార్వభౌమత్వాన్ని కోల్పోయేవిధంగా మోడీ ప్రభుత్వం పూనుకున్నది. రాజకీయ అధికారాన్నిసుస్థిరం చేసుకోవడం కోసం మతోన్మాద రాజకీయాలు రెచ్చగొడుతూ దేశంలో ప్రజల మధ్యన విభజనతీసుకొస్తూ ఎన్నికలలో లబ్ధిపొందుతున్నారు. నిత్యవసర సరుకులు ధరలను అదుపు చేయకుండా పెట్రోల్, డీజిల్, వంట గ్యాస్ ధరలు పెంచి సామాన్య ప్రజలపై మోయలేని భారం వేస్తున్నారు. పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దుచేసి 4 లేబర్ కోట్లుగా తీసుకురావడం జరిగింది. మూడు వ్యవసాయ చట్టాలను, విద్యుత్తు చట్టాన్ని వెనుకకు తీసుకుంటున్నట్టు ప్రకటించి యాదేచ్ఛగా అమలు చేస్తున్నారు.రాజ్యాంగ పరిరక్షణ కోసం ప్రజాస్వామ్య వ్యవస్థను కాపాడం కోసం బిజెపి ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా, కార్మిక, రైతంగ వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టాల్సిన అవసరం ఉన్నది. ఆదివాసులహక్కులకోసంపోరాడుతున్నఉద్యమకారులపై ఆపరేషన్ కగార్ పేరుతో మావోయిస్టని ముద్రవేస్తూ ఆదివాసీలను ఎన్ కౌంటర్ చేసి కాల్చిచంపుతూ జీవించే హక్కును హరించి వేస్తున్నారు.బిజెపియేతర ప్రభుత్వాలున్న రాష్ట్రాలకు అందించాలసిన అభివృద్ధి నిధులు ప్రాజెక్టు,

పరిశ్రమలకు అనుమతులు ఇవ్వడంలో తీవ్ర అసమానతలు చూపెడుతున్నారు. కేంద్రంలోని ప్రజా వ్యతిరేక పాలన చేస్తున్న బిజెపిని, మోడీ పాలనను తొలగించి దేశాన్ని రక్షించుకోవడానికి దేశ ప్రజాస్వామ్య లౌకిక శక్తులు ఐక్యము కావలసిన అవసరం ఉన్నది.రాష్ట్రంలో అధికారంలోనికి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో అనేక వాగ్దానాలు చేసింది. నల్లగొండ జిల్లాకు శాశ్వత కరువు నివారణలో భాగంగా చేపట్టిన ఎస్ఎల్బిసి సొరంగ నిర్మాణం,డిండిఎత్తిపోతలపథకం,బివెల్లంలఎత్తిపోతలు, పిల్లాయిపల్లి - ధర్మారెడ్డి ఫీడర్ ఛానల్స్, మైనర్ ఇరిగేషన్ పథకాలకు గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో నిధులు కేటాయించకుండా పూర్తిగా నిర్లక్ష్యం చేసింది. వీటిని ప్రస్తుత ప్రభుత్వం త్వరగా పూర్తి చేయుటకు అధిక నిధులు కేటాయించి పనులు వెంటనేపూర్తిచేయాలి.జిల్లాలోనిప్రజలుఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి భవిష్యత్తు పోరాట కార్యక్రమాన్నిఈ మహాసభలో రూపొందించుకోవడం జరుగుతుందని అయన అన్నారు

ఈ సమావేశంలో మండల కార్యదర్శులు దేప సుదర్శన్ రెడ్డి ,ఉప్పునుంతల వెంకటయ్య, గుమ్మకొండ వెంకటేశ్వర్ రెడ్డి, బొమ్మ అచ్చయ్య, కుంభంజయరాములు,మండల దేవరకొండ సహాయ కార్యదర్శి నూనె రామస్వామి, పట్టణ కార్యదర్శి వలమల్ల ఆంజనేయులు, మండల కార్యవర్గ సభ్యులు కౌన్సిల్సభ్యులుపల్లారంగారెడ్డి,జూలూరివెంకట్రాములు, గంగిడి రాంరెడ్డి,యసాని పాండురంగారెడ్డి, లింగంపల్లి అనిత,మొగిల్లా వెంగలయ్య, కిన్నెర యాదయ్య,కాటం గోవర్ధన్, ఎండి మైనొద్దీన్, జూలూరిజ్యోతిబస్,కూరాకుల రమేష్,వి శివకుమార్ తదితరులు పాల్గొన్నారు

# అవినీతి రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

- **ఎన్ హెచ్ ఆర్ సి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య పిలుపు**
- **హుజురాబాద్, జమ్మికుంట, సైదాపూర్ మండల కమిటీల నియామకం**

**జనసముద్రం న్యూస్ జులై 12**
**హుజురాబాద్ (కరీంనగర్)జిల్లా**



దేశంలో ప్రతి పౌరుడు తమ హక్కులను బాధ్యతలు తెలుసుకొని అవినీతి రహిత సమాజం కోసం కృషి చేయాలని జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య పిలుపునిచ్చారు. కరీంనగర్ జిల్లా అధ్యక్షులుఇమ్మడి ప్రణయ్ అధ్యక్షతన హుజురాబాద్ పట్టణంలో హుజురాబాద్, జమ్మికుంట, సైదాపూర్ మండల కమిటీల నియామక కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సమావేశానికి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ల భద్రయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు న్యాయవాది సుంకనపల్లి రాము, రాష్ట్ర కమిటీ సభ్యులు గుర్రాల సదన్న, రావుల రాజేశం, పాక శ్రీనివాస్ యాదవ్, పరకాల సమ్మయ్య గౌడ్, జిల్లా ఉపాధ్యక్షురాలు పులుగు లతారెడ్డి తదితరులు హాజరైన ఈ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య మాట్లాడుతూ రోజురోజుకు అవినీతి రాజ్యమేలుతుందని, దేశ సంపద, ప్రజాధనం అవినీతి అక్రమార్కుల చేతిలో దుర్వినియోగం అవుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

బలమైన ప్రజా పోరాటాల ద్వారానే దేశాన్ని అవినీతిపరుల నుండి కాపాడుకోగలమని ఆయన అన్నారు. అవినీతి అక్రమార్కులను సమాజంలో దోషులుగా చూపించే కార్యచరణను జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) రూపొందించిందని ఆయన పేర్కొన్నారు. అవినీతి రహిత సమాజం కోసం తమ సంస్థ చేస్తున్న కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని కోరారు. రాష్ట్ర కమిటీ సభ్యులు రావుల రాజేశం, పాక శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ మానవ హక్కుల ఉల్లంఘనపై స్పందించడమే కాకుండా మంచిని పెంచడం మానవత్వాన్ని పంచడం వంటి కార్యక్రమాలతో పాటు భారత రాజ్యాంగ చట్టాలను అనుసరించి పెన్ను పేపర్ ను ఉపయోగించి దేశంలో మార్పు, చైతన్యం కోసం కృషి చేస్తున్నామని అన్నారు. ఈ ప్రయత్నంలో 14 రాష్ట్ర కమిటీలు మన రాష్ట్రంలో 33 జిల్లా కమిటీల నిర్మాణం పూర్తి చేశామని వారు తెలిపారు. అనంతరం జిల్లాలోని పలు మండల కమిటీల ప్రతినిధులకు నియమక పత్రాలు అందించారు.

హుజురాబాద్ మండల కమిటీ
అధ్యక్షురాలుగా: తాళ్లపెల్లి దేవేంద్ర
ప్రధాన కార్యదర్శిగా: సబ్బని మాధవి
ఉపాధ్యక్షులుగా: జంపాల సువర్ణ, ఆకునూరి గణేష్
అధికార ప్రతినిధిగా: కొడిమ్యాల పవన్ కుమార్
హుజురాబాద్ పట్టణ అధ్యక్షురాలుగా: మల్లెల సరిత
జమ్మికుంట మండల కమిటీ
అధ్యక్షురాలుగా: ఇటికాల స్వరూప
ప్రధాన కార్యదర్శిగా: ఆరె వసంత
జమ్మికుంట పట్టణ కమిటీ
అధ్యక్షురాలుగా: మధిరే హేమలత
ప్రధాన కార్యదర్శిగా: గూడెపు లలిత
ఉపాధ్యక్షురాలుగా: మౌనిక
సైదాపూర్ మండల కమిటీ
అధ్యక్షురాలుగా: మూల భూలక్ష్మి
ఉపాధ్యక్షులుగా: తలారి రాము
ప్రధాన కార్యదర్శిగా: జంగ కవిత

తదితరులకు నియామక పత్రాలు అందించి సంస్థ విధివిధానాలకు అనుగుణంగా కృషి చేయాలని పేద ప్రజల పక్షాన నిలబడాలని సూచించారు.

# తురుబాక బ్రిడ్జి నిర్మాణ పనులను పరిశీలించిన భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు

**జనసముద్రం న్యూస్ 11**
**బ్యూరో చీఫ్ టెంపుల్ టౌన్ భద్రాచలం .**





భద్రాచలం డివిజన్ దుమ్ముగూడెం మండలం, తూరుబాక గ్రామంలో జరుగుతున్న బ్రిడ్జి నిర్మాణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం. భద్రాచలం నుండి దుమ్ముగూడెం, చర్ల, వెంకటాపురం మొదలగు ప్రాంతాలకు ప్రజలు ప్రయాణించడానికి వాహన రవాణాకుప్రధాన రహదారి అయిన తూరుబాక బ్రిడ్జి నిర్మాణం పరిశీలించి త్వరితగతిన వంతెన నిర్మాణం నాణ్యతగాపూర్తి చేయాలని కాంట్రాక్టర్కు,సంబంధిత అధికారులకు ఎమ్మెల్యే వెంకట్రావు ఆదేశాలు ఇవ్వడం పట్ల భద్రాచలం, దుమ్ముగూడెం, ప్రాంత ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే డాక్టర్ వెంకట్రావు గారికి ధన్యవాదాలు తెలియజేశారు. ఎమ్మెల్యే పర్యటనలో కాంగ్రెస్ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

H.O. Mobile : 9494184136
JANASAMUDRAM NEWS
Telugu Daily
RNI APTEL : 16151
జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
Published by Rajeshwari Publications
www.janasamudram.com fb/janasamudram 9494184136

## పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత. హుజురాబాద్ మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య




**జనసముద్రం న్యూస్ హుజురాబాద్ జూలై12:**
స్థానిక విజ్ఞాన్ నెక్స్ట్ జెన్ స్కూల్ లో విద్యార్థిని విద్యార్థులకు'పర్యావరణంపరిరక్షణ - మన బాధ్యత" అనేఅంశంపైఅవగాహనకార్యక్రమాన్నిఏర్పాటుచేసినట్లు పాఠశాల కరస్పాండెంట్ దాసరి కోటేశ్వర్ యాదవ్ తెలిపారు.
ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హుజురాబాద్ మున్సిపల్ కమిషనర్ కేంసారపు సమ్మయ్య హాజరై మాట్లాడుతూ ప్రతి విద్యార్థి బాధ్యతగా పరిసరాలతో పాటు ఇంటిదగ్గర పరిశుభ్రతను పాటించాలని తద్వారాఅంటూ వ్యాధులు ప్రబలకుండా ఆరోగ్యంగా జీవించాలని తెలిపారు. అలాగే తడి, పొడి చెత్తను వేరుచేసి విధిగా మీ గ్రామాలలో గాని లేదా మున్సిపల్ పరిధిలోని చెత్త సేకరణ కార్మికులకు అప్పగించాలని తెలియజేశారు. తర్వాత పాఠశాల కరస్పాండెంట్ దాసరి కోటేశ్వర్ మాట్లాడుతూ పరిసరాలతో పాటు పర్యావరణానికి హానిచేసే ఈ ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించడానికి తమ వంతుగా విద్యార్థులతో పాటు తల్లిదండ్రులకు అవగాహన కల్పించడం జరిగిందని తెలిపారు. అలాగే విద్యార్థుల విద్యా ప్రమాణాలు పెంపొందించడంతో పాటుగా సామాజిక బాధ్యతను పెంపొందించుకునే విధంగా కృషి చేస్తున్నామని తెలిపారు.
అనంతరం గతంలో జరిగిన స్వచ్ఛ హుజురాబాద్ కార్యక్రమంలో పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచి విజేతలుగా నిలిచిన విజ్ఞాన్ నెక్స్ట్ జెన్ పాఠశాల విద్యార్థిని విద్యార్థులను మున్సిపల్ కమిషనర్ అభినందించడంతోపాటుగాసర్టిఫికెట్స్అందజేసినారు .ఈ కార్యక్రమంలో కమిషనర్ కే సమ్మయ్య తో పాటు పాఠశాల కరస్పాండెంట్ దాసరి కోటేశ్వర్, డైరెక్టర్తిరుపతియాదవ్, ప్రిన్సిపాల్ సౌమ్య మరియు మున్సిపల్ మేనేజర్ భూపతి రెడ్డి, ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## మేం పేదోళ్ళం ఇల్లు ఇచ్చి న్యాయం చేయాలే

- లేదంటే నా ఇద్దరు ఆడపిల్లలతో చావే దిక్కు
- ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, ఝాన్సీ రెడ్డి ఆదుకోవాలే
- సిఎం రేవంత్ రెడ్డిని కలిసి గోడును చెప్పుకుంటా
-కలెక్టర్ మా ఇంటికి వచ్చి చెప్పిండు. ఎంపిడిఓ పేరు తొలగించిండు
- మా కుటుంబ చావుకు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, ఎంపీడీవో రాములే బాధ్యులు.
- పాలకుర్తి ఎంపిడిఓ కార్యాలయం ఎదుట ఇద్దరు ఆడపిల్లలతో ధర్నా
- బమ్మెర గ్రామానికి చెందిన బాధితులు బరిగెల రేణుక - పోతన దంపతుల ఆవేదన




**( జనసముద్రం న్యూస్ ప్రతినిధి హుస్సేన్ )**
మేం నిరుపేద కుటుంబానికి చెందిన వాళ్ళమని నాకు కలెక్టర్ చెప్పినట్లుగా ఇల్లు మంజూరు చేసి న్యాయంచేయాలనిజనగామజిల్లాపాలకుర్తిమండలం లోని లిబొమ్మెర గ్రామానికి చెందిన బరిగెల రేణుక. పోతన దంపతులు ప్రభుత్వానికి తమ గోడును వెల్లబుచ్చుకున్నారు.
శుక్రవారం పాలకుర్తి ఎంపిడిఓ కార్యాలయం ఎదుట ఇద్దరు ఆడపిల్లలతో ఇళ్లు మంజూరు కోసం ధర్నా నిర్వహించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజా పాలనలో ఇళ్లు లేదని దరఖాస్తు పెట్టుకున్నామని అర్హుల జాబితాలో తమ పేరు.వచ్చిందన్నారు. పర్యవేక్షణ కోసం కలెక్టర్ వస్తున్నారని కార్యదర్శి చెప్పడంతో తాము ఇంటి దగ్గరే ఉన్నామని కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ మా ఇంటికి వచ్చి నీకు ఇల్లు మంజూరు అయింది ఇల్లు నిర్మించుకోవాలని సూచనలు చేశాడని తెలిపారు. ఎంపీడీవో రాములుకు వెంటనే వీరికి ఇళ్లు మంజూరు పత్రం ఇవ్వాలని ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. దీంతో మాకు ఉన్న మా తాత కాలం నాటి పాత మట్టిఇల్లును కూలగొట్టుకొని ఆశతో ఎదురుచూస్తున్నామని తెలిపారు. కానీ రాజకీయ కుట్రతో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మా గ్రామ కార్యదర్శి యుగెంధర్ లు కలిసి తమ పేరును తొలగించి మాకు అన్యాయం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు.
ఇల్లు కూలగొట్టుకొని గూడు లేని పక్షులుగా ఇద్దరు ఆడపిల్లలతో దిక్కుతోచని స్థితిలో బయట ఉంటున్నామని కన్నీళ్లు పెట్టుకున్నారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మా ప్రభుత్వం మా ఇష్టం తమను దిక్కున్న చోట చెప్పుకోండి ఏం చేస్తారో చూస్తా అంటూ బెదిరింపులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ఎమ్మెల్యే యశస్విని రెడ్డి. స్పందించి తమకు వచ్చిన ఇళ్లను ఇచ్చి న్యాయం చేయాలని కోరారు. తమ పేరును తొలగించిన ఎంపిడిఓ రాములు పై సీఎం రేవంత్ రెడ్డిని కలిసి పిర్యాదు చేస్తామని తమ గోడును చెప్పుకొని మా ఇద్దరి ఆడపిల్లలతో కుటుంబ సమేతంగా నాకు చావే దిక్కు.అని కన్నీటి పర్యంతం అయ్యారు. తమ చావుకు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, ఎంపీడీవో రాములు బాధ్యులని తెలిపారు.




## బి.సి ల రిజర్వేషన్ పై హర్షం వ్యక్తం చేసిన మండల కాంగ్రెస్.



**జనసముద్రం న్యూస్, పినపాక, జులై 12.**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పినపాక మండలం, బయ్యారం క్రాస్ రోడ్ లో బీసీలకు 42% రిజర్వేషన్ కల్పిస్తూ ఆర్డినెన్స్ జారీ చేసిన మంత్రివర్గానికి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి బీసీల పట్ల ప్రేమతో చారిత్రాత్మక నిర్ణయాన్ని తీసుకున్నందుకు పినపాక మండల కాంగ్రెస్ మరియు బీసీ సంఘాలు పెద్ద ఎత్తున బాణ సంచాలు కాల్చి , రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసి సంబురాలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు గొడిశాల రామనాథం, కాంగ్రెస్ నాయకులు ,కార్యకర్తలు యువజన కాంగ్రెస్ నాయకులు, బీసీ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## జాతీయ హాకీ టోర్నమెంట్ లో పాల్గొని ట్రోఫీ గెలుచుకున్న శివ సంతోషిని అభినందించిన కాకతీయ కళాశాల యజమాన్యం




**జనసముద్రం న్యూస్ జూలై 12 హుజురాబాద్**
శుక్రవారం రోజు కాకతీయ కళాశాల హుజురాబాద్ విద్యార్థిని జంపాలా శివ సంతోషిని జాతీయ హాకీ టోర్నమెంట్ (జార?ండ్) లో పాల్గొని ట్రోఫీ సాధించిన సందర్భంగా, కళాశాల ప్రిన్సిపాల్ వేణుమాధవ్, డైరెక్టర్స్ రాజేశ్వర్ రెడ్డి,తిరుపతి రెడ్డి, ప్రవీణ్ రెడ్డి,జె ప్రకాష్ రెడ్డి, మరియు అధ్యాపకులు,అభినందించారు.అలాగే ప్రిన్సిపాల్ వేణుమాధవ్ మాట్లాడుతూ, భవిష్యత్తు లో మరిన్ని విజయాలు సాధించి తల్లితండ్రులకు,హుజురాబాద్ కి మంచి పేరు తేవాలని, మిగతా విద్యార్థులకు, ఆదర్శంగా నిలవాలని కోరారు

## ఏసీబీకి పట్టుబడ్డ ఎస్సై వేణుగోపాల్




**(జనసముద్రం న్యూస్ ప్రతినిధి హుస్సేన్ )**
గచ్చిబౌలి మహిళా పోలీస్ స్టేషన్లో ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహించారు. ఎస్ పి లో పనిచేస్తున్న ఎస్ఐ వేణుగోపాల్ ఓ వ్యక్తి నుంచి కుటుంబ కలహాల నేపథ్యంలో లంచం డిమాండ్ చేశాడు. ఈ నేపథ్యంలో రూ.25వేలు లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు ఆయనను రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. ఈ మధ్య కాలంలో ప్రమోషన్లో భాగంగా ఎస్సై ఆయన బాధ్యతలు స్వీకరించారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



**జనసముద్రం న్యూస్ జూలై 12: డిండి :-**
తెలంగాణ కాంగ్రెస్ పార్టీ 2023 ఎన్నికల్లో బీసీలకు ఇచ్చిన హామీ ప్రకారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీలకు 42% రిజర్వేషన్ల ఆర్డినెన్సు తెచ్చినందుకు గాను నల్లగొండ జిల్లా గుండ్లపల్లి డిండి మండల కేంద్రంలో యువజన కాంగ్రెస్ మండలాధ్యక్షుడు గడ్డమీది సాయి ఆధ్వర్యంలో జాతీయ రహదారిలో గల రాజీవ్ గాంధీ చౌరస్తాలో శుక్రవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా గడ్డమీది సాయి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వెనుకబడిన తరగతుల వారికి పార్టీ పరంగా,ప్రభుత్వ పరంగా ప్రాధాన్యత ఇస్తుందన్నారు.కెసిఆర్ ప్రభుత్వం బీసీల అభ్యున్నతి కోసం పాటుపడలేదన్నారు. రేవంత్ రెడ్డి బీసీలకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారని హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు గుర్రం రాములు, మేకల కాశన్న,బాధమోని శ్రీనివాస్ గౌడ్,నూకం వెంకటేష్, ఎంఏ ఖలీం,ఉమర్ ఖయ్యూమ్,సలీం,పొలం శ్రీను, కటికర్ల సాయిబాబు కటికర్ల పర్వతాలు,కొంపల్లి వేణు, షబ్బీర్,గొడుగు తిరుపతయ్య, హబీబ్,ఆసిఫ్,శివ తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో స్థానిక సంస్థల ఎన్నికల లో బిసి లకు 42% కల్పించి నందుకు మంత్రులకు పాలాభిషేకం



**జనసముద్రం న్యూస్ జూలై 12 హుజురాబాద్**
తెలంగాణలో బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజాపాలన ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం తీసుకుందని 15వ వార్డు కాంగ్రెస్ నాయకుడు ఉప్పు శ్రీనివాస్ పటేల్ అన్నారు. స్థానిక హుజురాబాద్ అంబేద్కర్ చౌరస్తాలో ముఖ్యమంత్రి మరియు మంత్రులు హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ప్రణవ్ బాబు ఉన్న ఫ్లెక్సీ కి పాలాభిషేకం చేశారు.. ఈ కార్యక్రమంలో హనుమాన్ దేవస్థాన చైర్మన్ కోలిపాక శంకర్ నరేశ్,రాఘవేంద్ర,ఎర్ర శ్రీనివాస్,కో రమేష్ ఆలేటి సుశీల పాల్గొన్నారు

## షేక్‌పేటలో రూ.315.90 లక్షల అభివృద్ధి పనులకు శంకుస్థాపన





**(జనసముద్రం న్యూస్ ప్రతినిధి హుస్సేన్)**
**హైదరాబాద్, జూలై 11:**
జూబ్లీహిల్స్నియోజకవర్గంలోనిషేక్‌పేటలో రూ.315.90 లక్షల వ్యయంతో చేపట్టనున్న పలు అభివృద్ధి కార్యక్రమాలకు నేడు శంకుస్థాపన నిర్వహించారు.
ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు గడ్డం వివేక్ వెంకటస్వామి, పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు.
ఈ సందర్భంగా షేక్‌పేట ఫ్లైఓవర్ కింద నిర్మించనున్న స్పోర్ట్స్ పార్క్, హరిజన బస్తీలో సీసీ రోడ్ల నిర్మాణం, కమ్యూనిటీహాల్ అభివృద్ధి, ఫుట్‌పాత్‌ల నిర్మాణ పనులకు మంత్రులు పునాది వేసారు.
ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ, "ప్రజల జీవనప్రమాణాలుమెరుగుపడాలంటేమౌలికసదుపాయాలుచాలాఅవసరం. షేక్‌పేటలో ప్రారంభించిన ప్రాజెక్టులు యువతకు క్రీడా వనరులు, వృద్ధులకు వాకింగ్ సదుపాయం, సమావేశాల కోసం వేదికలు, అలాగే బస్తీ ప్రాంత ప్రజలకు మెరుగైన రహదారి వసతులు కల్పిస్తాయి" అని అన్నారు.
కార్యక్రమంలోహైదరాబాద్మేయర్ గద్వాల విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత, జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన, మాజీ క్రికెటర్ అజారుద్దీన్, కార్పొరేటర్లు, జీహెచ్ఎంసీ అధికారులు, ఇతర ప్రముఖ నాయకులు పాల్గొన్నారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram